

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 5-8-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 216 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

పరువునష్టం కేసులో
రాహుల్‌కు ఊరట
హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే

- నన్ను ఎవరూ ఆపలేరు : కాంగ్రెస్ నేత

న్యూఢిల్లీ : పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. ఆయనను దోషిగా పేర్కొని, రెండేండ్ల జైలు శిక్ష విధిస్తూ గుజరాత్ కోర్టు ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం నిలిపేసింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ జరిగే అవకాశం ఉంది. 'దొంగలందరికీ మోడీ ఇంటిపేరు' వ్యాఖ్యలకు గాను క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి గుజరాత్ కోర్టు విధించిన రెండేండ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూ ర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ పీవి సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. 'పరువు నష్టం కేసు తీవ్రమైనది కాదు.. బెయిల్ ఇచ్చే కేసు. ఈ అతి శిక్ష వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఇది రాహుల్ గాంధీ హక్కునే కాకుండా, ఆయన లోక్‌సభ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడ్ నియోజకవర్గ ఓటర్ల హక్కులపై కూడా ప్రభావం చూపుతుంది. అలాగే ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి బహిరంగ ప్రసంగాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అందరూ ఆశిస్తారు. ఈ తరహా వ్యాఖ్యలు మంచివి కావన్న విషయంలో సందేహమే లేదు' అని సుప్రీంకోర్టు పేర్కొంది. 'ఈ అంశాలన్నీ మేం పరిగణనలోకి తీసుకుంటున్నాం. దోషిగా నిర్ధారించే ట్రయల్ కోర్టు తీర్పును నిలిపివేస్తున్నాం' అని సుప్రీంకోర్టు పేర్కొంది.రాహుల్ తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. పరువు నష్టం దావా వేసిన, గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ అసలు ఇంటిపేరు 'మోడీ' కాదని, ఆయన ఆ ఇంటిపేరును

...13లో

ప్రియాంకా గాంధీ హర్షం



న్యాయస్థానం స్టే ఇవ్వడంపై ప్రియాంకా గాంధీ వాద్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు చెప్పిన ఓ సూక్తిని ట్వీట్ చేశారు. 'సూర్యుడు.. చంద్రుడు.. సత్యం.. ఈ మూడు ఎంతో కాలం దాగి ఉండవు. న్యాయమైన తీర్పు ఇచ్చినందుకు గౌరవ సర్వోన్నత న్యాయస్థానానికి ధన్యవాదాలు. సత్యమేవ జయతే' అని పేర్కొన్నారు.

న్యాయమే గెలిచింది : స్టాలిన్



'సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం. న్యాయమే గెలిచింది. ఈ తీర్పు న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని మరింతగా పెంచింది' అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ట్వీట్ చేశారు.

సోమవారం నుంచి పార్లమెంటుకు?

రాహుల్ గాంధీ సోమవారం నుంచి పార్లమెంటుకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సుప్రీంకోర్టు తాత్కాలిక ఆదేశాల నేపథ్యంలో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తున్నట్టు, ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను తొలగిస్తున్నట్టు లోక్‌సభ సచివాలయం ఓ ప్రకటనను జారీ చేయవలసి ఉంటుంది.

వరద రాజకీయం

హస్తం విమర్శలు... గులాబీ ఎదురు దాడి

- మాపై బలప్రయోగం చేస్తారా? : శ్రీధర్‌బాబు
- మాట్లాడుతుంటే అడ్డుకోవడమేంటి? : భట్టి
- రుణమాఫీ ప్రకటించగానే కాంగ్రెస్‌కు ఫ్యూజులెగిరిపోయాయి : శాసనసభలో మంత్రి కేటీఆర్


శాసనసభకు ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఇప్పటిదాకా బయట పేలిన మాటల తూటాలు శుక్రవారం అసెంబ్లీలోనూ ప్రతిధ్వనించాయి. వరదలను నివారించటంలో, బాధితులను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలమైందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శలు గుప్పించగా... వరదల పేరిట బురద రాజకీయం చేయొద్దంటూ అధికార బీఆర్ఎస్ హితవు పలికింది. అకాల వర్షాలు, వరదలపై లఘు చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ సభ్యుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌పై పై చేయి సాధించేందుకు ఎదురుదాడే వ్యూహంగా వారు వ్యవహరించారు. మరోవైపు జీరో అవర్‌లో మంత్రి కేటీఆర్.. కాంగ్రెస్ సభ్యుడు జగ్గారెడ్డి తదితరులనుద్దేశించి సెటైర్లు విసిరారు. ప్రశ్నోత్తరాలు, సంతాప ప్రతిపాదనలు, జీరో అవర్, లఘు చర్చలు... వెరసి ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభా కార్యక్రమాలు రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా (12 గంటలపాటు) కొనసాగటం గమనార్హం. శాసనమండలిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలంటూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆయనతోపాటు కాంగ్రెస్ సభ్యుడు టి.జీవన్‌రెడ్డి... విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రావటం లేదనే విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. అయితే విమర్శలు చేయటం కాకుండా ఎక్కడెక్కడ ఏయే కాలేజీల్లో అవి రాలేదో చెప్పాలంటూ బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వరరెడ్డి వారిని ఎదురు ప్రశ్నిచటం గమనార్హం.



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'రాష్ట్రంలో ఏర్పడిన అతివృష్టి వల్ల సంభవించిన పరిణామాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యలు' అంశంపై చర్చ సందర్భంగా శాసనసభ శుక్రవారం హాట్‌హాట్‌గా నడిచింది. మంత్రులు, కాంగ్రెస్ సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీధర్‌బాబుపై మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ప్రశాంత్‌రెడ్డి ఎదురుదాడికి దిగారు. దీంతో ఆ పార్టీ పక్షనేత భట్టివిక్రమార్క వారిపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదలపై బీఆర్ఎస్ సభ్యులు గండ్రవెంకటరమణరెడ్డి చర్చను ప్రారంభించారు. భారీ వర్షాలు, వరదలతో ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద ప్రాంతాలను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఉట్టిచేతులతో వచ్చారని విమర్శించారు. పైసా కూడా కేటాయిస్తామని ప్రకటించకుండా వెళ్లిపోయిండని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500కోట్లను గ్రీన్ ఛానెల్ పెట్టి కలెక్టర్ల ద్వారా నిధులను ఖర్చుచేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ సభ్యులు దుద్దిళ్ల

...13లో



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి
24 గంటలూ సేవలందేలా చర్యలు తీసుకోవాలి



- ప్రతి పీహెచ్‌సీలో ముగ్గురు దాక్టర్లు ఉండాలి : మండలిలో అలుగుబెల్లి నర్సిరెడ్డి

వివరాలు 13లో





ఆర్టీసీ విలీనానికి బ్రేక్!
అసెంబ్లీలో బిల్లు డౌటే

- గవర్నర్ ఆమోదించలేదంటున్న ప్రభుత్వం
- ఒక్కరోజు ముందు పంపారంటున్న రాజ్‌భవన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు బ్రేక్ పడింది. దీనికి సంబంధించిన బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెడతామని మంత్రి కే తారకరామారావు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ బిల్లుకు గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఆమోదం తెలుపలేదంటూ శుక్రవారం మధ్యాహ్నం నుంచి ప్రభుత్వ అనుకూల మీడియాలో ప్రచారం మొదలైంది. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ వ్యతిరేకిస్తున్నారనేది ఆ కథనాల సారాంశం. ఆర్థికాంశాలతో ముడిపడిన బిల్లు కావడంతో సాంకేతికంగా దీనికి గవర్నర్ ఆమోదం తప్పనిసరి అయ్యిందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. అయితే దీనిపై గవర్నర్ కార్యాలయం కూడా ధీటుగా స్పందించింది. ఆ మేరకు గవర్నర్ కార్యాయలం ప్రెస్ సెక్రటరీ శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 2వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు పంపిందనీ, అప్పటికే పుదుచ్చేరి ఇంచార్జి గవర్నర్‌గా కూడా వ్యవహరిస్తున్న తమిళసై ఆ రాష్ట్రంలో ఉన్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు 3వ తేదీనే ప్రారంభమయ్యాయనీ, సదరు బిల్లుపై గవర్నర్ న్యాయ సలహా తీసుకోవాల్సి ఉంటుందనీ, దీనికి కొంత సమయం పడుతుందని వివరణ ఇచ్చారు. మొత్తానికి ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియ రాజకీయరంగు పులుముకొని వివాదాస్పదంగా మారింది. అయితే అధికారికంగా ప్రభుత్వం మాత్రం దీనిపై స్పందించలేదు.

ఫార్మాసిటీ భూ సేకరణ
నోటిఫికేషన్లు రద్దు

- అధికారుల తీరుపై హైకోర్టు అసహనం
- అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోవాలని సర్కార్‌కు ఆదేశం

వివరాలు 5లో..

బాంబే హైకోర్టు
జడ్జి రాజీనామా

- ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా పనిచేయడం ఇష్టంలేకే

వివరాలు 13లో..

కౌంటర్ దాఖలు చేయకుంటే జరిమానా..

- ఏపీ, తెలంగాణ ఆస్తుల విభజనపై కేంద్రానికి సుప్రీంకోర్టు హెచ్చరిక
- మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయండి



- రెండు వారాల్లో రిజాయిండర్లు దాఖలు చేయండి

వివరాలు 13లో..

విదేశీ పర్యాటకుల కోసం డిజిటల్ ప్లాట్ ఫామ్

- ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమాలు :

మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రమోషన్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సింగపూర్ టూరిజం ప్రమోషనల్ డిజిటల్ మార్కెటింగ్‌కు చెందిన ప్రముఖ సంస్థ యూనిక్యూ ప్రతినిధుల బృందంతో శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు పర్యాటకులను విశేషంగా ఆకర్షించటానికి మలేసియా, సింగపూర్, ఫిలిప్పైన్స్, హాంకాంగ్, థాయిలాండ్ లాంటి దేశాల్లో తెలంగాణ టూరిజం డిజిటల్ ఫెయిర్, ఫిజికల్, రోడ్‌షోలు, ట్రావెల్స్ ట్రాడెక్స్, ఈవెంట్స్, ఎగ్జిబిషన్స్, టూరిజం ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, అద్భుతమైన జలపాతాలు, సుందరమైన నదీ ప్రాంతాలు, అర్బన్ ఎకోపార్కులు, అటవీ ప్రాంతాలు, ప్రాచీన కట్టడాలు, కోటలు, చారిత్రక సంపద, పురావస్తు, వారసత్వ సంపద, ఆధునిక జీవనశైలికి రాష్ట్రం పెట్టింది పేరన్నారు. సింగపూర్‌కు చెందిన డిజిటల్ మార్కెటింగ్ సంస్థ యూనిక్యూ తెలంగాణ టూరిజం ప్రమోషన్ కార్యక్రమాలను నిర్వహించడానికి రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డైరెక్టర్ నిఖిల, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్, సింగపూర్ దేశానికి చెందిన యూనిక్యూ సంస్థ ప్రతినిధులు కెప్టెన్ కేపీ.తాన్, సేభాష్టియన్, లారెన్స్, తెలంగాణ పర్యాటక శాఖ అధికారులు సత్యనారాయణ, ఓం ప్రకాష్‌లతో పాటు సింగపూర్ సంస్థకు చెందిన కెప్టెన్ ప్రసన్నకుమార్, హర్ష, అజయ్, మహేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కొనసాగుతాయి

మంత్రి సబితకు పీఆర్టీయూటీఎస్ కృతజ్ఞతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులు చట్టబద్ధత లేదనే కారణంతో హైకోర్టు స్టే విధించిన కారణంగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత పొందే విధంగా జీవో నెంబర్ ఐదు అమలయ్యే విధంగా అసెంబ్లీ ఆమోదం పొందేలా విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ప్రతిపాదనలు సమర్పించారని పీఆర్టీయూటీఎస్ తెలిపింది. ఈ మేరకు ఆమెను అసెంబ్లీలో పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో సోమవారం హైకోర్టులో స్టే వెకేట్ అయి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు ప్రక్రియ యథాతథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు.

జేపీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- కోలేటి దామోదర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ శివారు మెట్రో విస్తరణపై లోక్‌సత్తా నాయకుడు జయప్రకాష్ నారాయణ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకునీ, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మెన్ కోలేటి దామోదర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇకనైనా పిచ్చిమాటలు మానుకోవాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జయప్రకాష్ నారాయణ మెట్రో విస్తరణపై అవాకులు, చెవాకులు మాట్లాడారని ఆయన ఆక్షేపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందడాన్ని జీర్ణించుకోలేకే అసూయతో అసత్యాలు, విషపు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మెట్రో విస్తరణపై పక్క రాష్ట్రాల నాయకులకు మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు.

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్
- రెండో ఏఎన్ఎంల చలో అసెంబ్లీ.. అరెస్ట్
- అరెస్టులకు నిరసనగా గోషామహల్ స్టేడియంలో ధర్నా



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర రెండో ఏఎన్ఎం (ఏఐటీయూసీ) సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. విడతల వారీగా పెద్దఎత్తున తరలివచ్చిన ఏఎన్ఎంలను పోలీసులు అరెస్టు చేసి గోషామహల్ స్టేడియానికి తరలించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 4000 మంది రెండో ఏఎన్ఎంలు, ఇతర ఎన్‌హెచ్ఎం స్కీమ్ సిబ్బందిని అక్రమంగా పోలీసులు అరెస్టు చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన వారిని ఇక్కడ పోలీసులు అరెస్టు చేసి గోషామహల్ స్టేడియంలో బంధించడం అన్యాయమన్నారు. ఏఎన్ఎంలది న్యాయమైన సమస్య అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం, హెల్త్ ఇన్సూరెన్స్ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఏఎన్ఎంల పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడుతూ.. 15 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న రెండో ఏఎన్ఎంలను ఎందుకు క్రమబద్ధీకరించడం లేదో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విషయాన్ని అడగడానికి వచ్చిన ఏఎన్ఎంలకు సమాధానం చెప్పే ధైర్యం లేక అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్బంధాలకు కార్మికవర్గం భయపడదని, మరింత చైతన్యవంతమై భవిష్యత్ ఉద్యమాలను ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. అరెస్టులకు నిరసనగా స్టేడియంలో ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వనజ, ప్రధాన కార్యదర్శి మధురిమ, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ, నాయకులు పర్వీన్ పద్మ, రజిని, నీరజ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 125 దరఖాస్తులు

- ఈనెల 21న లాటరీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24, 2024-25 రెండేండ్లకుగాను మద్యం దుకాణాల లైసెన్స్‌ల కోసం ఆబ్కారీ శాఖ శుక్రవారం నోటిఫికేషన్ జారీచేసింది. మొదటి రోజు 125 దరఖాస్తులు వచ్చాయి. ఈనెల 18వ తేది సాయంత్రం 6గంటలకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. 21న లాటరీ ద్వారా దుకాణాలను కేటాయించనున్నారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిలో ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు 786 షాపులను ప్రత్యేకంగా కేటాయించారు. వీటిలో గౌడ కులస్తులకు 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 కేటాయించారు. ఎస్టీలకు కేటాయించిన వాటిలో 95 దుకాణాలు షెడ్యూల్ ఏరియాలో ఉన్నాయి. నాన్ షెడ్యూల్ ఏరియా గిరిజనులకు 36 దుకాణాలను కేటాయించారు. మిగిలిన 1834 మద్యం షాపుల లైసెన్స్‌ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న విషయం తెలిసిందే.

ప్రభుత్వాస్పత్రుల్లో ఆర్డీవోలను నియమించే ఆలోచనను విరమించుకోవాలి


- టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆర్డీవోలను నియమించే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ఫసియోద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. శాసనమండలిలో వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, ప్రభుత్వాస్పత్రుల్లో ఆర్డీవోలను నియమిస్తామని చెప్పడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య రంగం అనేది సేవా రంగమనీ, దీన్ని ఇతర ప్రభుత్వ శాఖల మాదిరిగా చూడకూడదని సూచించారు. ఇందులో అనేక సాధక బాధకాలు ఉంటాయనీ, అందుకోసం ఈ రంగంలోఉద్యోగంలో చేరిన వారికి అపార అనుభవం ఉంటాయనీ, వారే రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతారని తెలిపారు. అందుకోసం ప్రస్తుతం ఉన్న వ్యవస్థనే కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఈ ఆలోచనను విరమించుకోకపోతే వైద్య ఆరోగ్యశాఖలోని అన్ని డాక్టర్ల సంఘాలు, ట్రేడ్ యూనియన్లను, పారామెడికల్ సంఘాలను, వివిధ ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.


461 గ్రాముల బంగారం చీర పట్టివేత

- కంగుతిన్న ఎయిర్‌పోర్టు కస్టమ్స్ అధికారులు



నవతెలంగాణ-శంషాబాద్

విదేశాల నుంచి అక్రమంగా బంగారాన్ని దేశంలోకి తీసుకొని రావడానికి నిందితులు రకరకాలుగా ప్రయత్నాలు చేసుకున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే శంషాబాద్ ఎయిర్‌పోర్టులో చోటుచేసుకుంది. ఈ నెల 3న దుబాయ్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ వ్యక్తి 461 గ్రాముల బంగారంతో కస్టమ్స్ అధికారులకు దొరికిపోయాడు. అనుమానంతో అతని లగేజీని అధికారులు తనిఖీ చేయగా.. బంగారం చీర దొరికింది. బంగారాన్ని లిక్విడ్‌గా మార్చి దాన్ని చీరపై స్ప్రే చేసి సదరు వ్యక్తి తెచ్చినట్టు అధికారులు తెలిపారు. దాని విలువ రూ.28,01,036 ఉంటుందని అంచనా వేశారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కస్టమ్స్ అధికారులు తెలిపారు.



మీకు వేరే ముఖ్యమంత్రి లేరు..

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు మంత్రి కేటీఆర్ కౌంటర్

- జర్నలిస్టులకు ఇండ్లస్థలాలివ్వండి.. : సర్కారుకు ఎమ్మెల్యే జగ్గారెడ్డి విజ్ఞప్తి
- సరదాగా సాగిన జీరో అవర్





నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

శాసనసభలో శుక్రవారం చేపట్టిన జీరో అవర్ అధికార, ప్రతిపక్షాల మధ్య సరదా పంచులతో సాగింది. మీ పార్టీలో పది మంది ఉండొచ్చు.. కానీ బయట రాష్ట్రానికి ఒక్క ముఖ్యమంత్రే ఉంటారు.. మీకు వేరే ముఖ్యమంత్రి లేరు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు మంత్రి కేటీఆర్ సరదాగా పంచ్ వేశారు. జీరో అవర్‌లో సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల్లో క్యాన్సర్ ట్రీట్‌మెంట్, జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హెల్త్‌కార్డుల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. జగ్గారెడ్డికి కేటీఆర్ సమాధానం ఇస్తూ సంగారెడ్డి వరకు జగ్గారెడ్డి మెట్రో అడిగితే మేం ఇస్నాపూర్ దాకా మెట్రో మంజూరు చేశాం. ఆయన విజ్ఞప్తి మేరకు సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ కూడా ఇచ్చాం.ఈ రెండింటికి జగ్గారెడ్డి అభినందనలు చెప్తారని అనుకున్నాం. కానీ ఆయన అది చెప్పలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మెడికల్ కాలేజీలో అంకాలజీ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఈ మెడికల్ కాలేజీలన్నీ పేదల కోసమే. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండే. నాడు సీజేఐగా ఉన్న ఎన్వీ రమణతో సీఎం కేసీఆర్ దాదాపు 10 సార్లు స్వయంగా మాట్లాడారు. మా జర్నలిస్టుల సమస్యను పరిష్కరించండి అని మా ముఖ్యమంత్రే స్వయంగా, మన ముఖ్యమంత్రే స్వయంగా మాట్లాడారు. మీకు వేరే ముఖ్యమంత్రి లేరు ఆయనే. మీ పార్టీలో పది మంది ఉండొచ్చు.. కానీ బయట రాష్ట్రానికి ఒక్కరే ఉంటారు. మన అంటే నవ్వుతున్నందుకే మన ముఖ్యమంత్రి అని అంటున్నా శ్రీధరన్నా అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. దీంతో సభలో సభ్యులంతా నవ్వారు.

ములుగులో సీతక్కకు కూడా మెడికల్ కాలేజీ వచ్చింది. అక్క కూడా ఏం చెప్పదు. పెద్దపల్లిలో మెడికల్ కాలేజీ వచ్చింది.. శ్రీధరన్న కూడా చెప్పడు అని కేటీఆర్ అన్నారు. వీళ్లు దాస్తే కూడా దాగని సత్యాలు ఇవి. ములుగు బాగా అభివద్ధి చెందిందని మొన్న తాను పోయినప్పుడు స్థానికులు చెప్పారు. కలెక్టరేట్ వచ్చింది.. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడ వెలుగు వచ్చిందని చెప్పారు. సీతక్క వాళ్ల అమ్మానాన్నలకు కూడా పోడు భూముల పట్టాలు వచ్చాయి. ఇన్ని పనులు అవుతున్నాయి.. కానీ వారు థ్యాంక్స్ చెప్పరు. మాది సంస్కారం ఉన్న ప్రభుత్వం కాబట్టి ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జీరో అవర్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి సుధీర్‌రెడ్డి, ఆత్రం సక్కు, గంప గోవర్ధన్, పొదెం వీరయ్య, అక్బరుద్దీన్ ఓవైసీ, రమేశ్, రాజాసింగ్, ఆనంద్, దివాకర్‌రావు తదితరులు తమ తమ నియోజకవర్గాల్లో స్థానికంగా నెలకొన్ని సమస్యలను ప్రస్తావించారు.

కేటీఆర్ వద్దకు 'రామగుండం' పంచాయితీ..

- ఇన్‌చార్జిగా కొప్పుల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రామగుండం బీఆర్ఎస్ పంచాయితీ మంత్రి కేటీఆర్ వద్దకు చేరింది. అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి సాయిచందర్‌కు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వొద్దంటూ స్థానిక నేతలు కొందరు కేటీఆర్‌కు విన్నవించారు. శుక్రవారం అసెంబ్లీ వద్ద వారు మంత్రిని కలిశారు. 'నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని పరిణామాలను కేటీఆర్‌కు వివరించాం. వాటిపై ఎమ్మెల్యేతో మాట్లాడుతానంటూ ఆయన మాకు హామీనిచ్చారు. రామగుండానికి చెందిన ఐదుగురు నాయకులపై ఎమ్మెల్యే కేసులు నమోదు చేయించారు.

ఈ విషయం తనకు తెలియదంటూ ఆయన మాకు చెప్పారు...' అని వారు వివరించారు. సర్వేల ఆధారంగానే టిక్కెట్ ఇస్తామంటూ మంత్రి వారికి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇదే సమయంలో ఎమ్మెల్యే మీద కోపంతో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం, ప్రెస్‌మీట్లు పెట్టటం చేయొద్దంటూ సూచించారు. ఈ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జిగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆ పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ...రామగుండంలో నెలకొన్న సమస్య 90 శాతం సమసిపోయినట్టేనని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్న వారందరూ గతంలో తన నాయకత్వంలో పని చేసిన ఉద్యమకారులేనని తెలిపారు.

వ్యక్తులు ముఖ్యం కాదు.. పార్టీ ముఖ్యం...దానికోసమే అందరూ పని చేయాలని కోరారు. ఒక మంచి నియోజకవర్గాన్ని చందర్ చేతిలో పెడితే కాపాడుకోలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

కనీస వేతనాల జీవోలను సవరించరేమీ..

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి : ప్రొఫెసర్ హరగోపాల్



- ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మిక గర్జన

నవతెలంగాణ- అడిక్‌మెట్

కనీస వేతనాల జీవోలను ఎందుకు సవరించలేదో సమాధానం చెప్పాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవోలు విడుదల, కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులరైజ్, అసంఘటిత కార్మికులకు కనీస పెన్షన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణ ఆధ్వర్యంలో కార్మిక గర్జన మహాధర్నా జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు ఉన్నారని తెలిపారు. అందరినీ పర్మినెంట్ చేస్తానన్న సీఎం కేసీఆర్ 9 ఏండ్లు గడుస్తున్నా ఉలుకూ, పలుకూ లేకుండా ఉన్నారని విమర్శించారు. 2016లో సమాన పనికి సమాన వేతనాన్ని ఇవ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. కనీస వేతనాల జీవోలను ఎందుకు సవరించలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల కిందట ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చి ఐదు జీవోలను నేటికీ గెజిట్ ముద్రించలేదన్నారు. లక్ష మంది బీడీ కార్మికులు, నెలసరి ఉద్యోగులు, ప్యాకర్స్, కమీషన్ ఏజెంట్లు జీవన భృతికి నోచుకోవడం లేదని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం రూ.16,500 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ఆటో మోటార్, హమాలీ కార్మికులకు సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. అసంఘటితరంగ కార్మిక సామాజిక భద్రతా చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, కార్మికులరందరికీ కనీస పెన్షన్ నిర్ణయించాలని కోరారు.మహాధర్నాలో సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పి.రంగారావు, అస్సాం కార్మిక సంఘం నాయకులు దేవ్ బ్రదర్ శర్మ, ఢిల్లీ కార్మిక నేత సంజయ్ సింగ్, ఐఎఫ్‌ఏయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, కేజీబీవీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎల్. పద్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.హన్మేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.నరేందర్, ఐఎఫ్‌ఏయు రాష్ట్ర కార్యదర్శి జి.రామయ్య, తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సి.వెంకటేష్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీల అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి

- కొన్ని అంశాలపై వారం రోజుల్లో సమావేశం
- రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక
- విద్యాసంస్థల్లో ఎన్నికలుండాలి : రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్



నవతెలంగాణ-ఓయూ

విశ్వవిద్యాలయాల అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ చెప్పారు. దీర్ఘకా లికంగా పెండింగ్‌లో ఉన్న విశ్వవిద్యాలయాల, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ఓయూ ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం జరిగిన రాష్ట్ర విశ్వవిద్యాలయాల సమావేశంలో ఆయన పాల్గొ న్నారు. "సమకాలీన ఉన్నత విద్యాస వాళ్లు-పరిష్కారాలు" అనే అంశంపై వివిధ విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన ప్రతినిధులు మాట్లాడారు. అధ్యాపకుల సమస్యలను సానుకూలంగా విన్న వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. త్వరలోనే సాధ్యమైనంత వరకు సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొన్ని అంశాలపై వారం రోజుల్లోనే సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అధ్యాపకుల నియామకాల విషయం రాష్ట్రపతి పరిధిలో ఉందని, తిరిగి శాసనసభలో బిల్లు పెట్టే విషయమై రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని చెప్పారు. విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సు పెంచే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులు ఉద్యోగ విరమణ పొందడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అభిప్రాయపడ్డారు. సీపీఎస్ విషయంలో అతిత్వరలో పరిష్కారం ఉంటుందన్నారు. పీఆర్సీ బకాయిలు చెల్లింపు.. ఆరోగ్య కార్డుల కోసం కూడా ప్రభుత్వంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న 15 రాష్ట్ర విశ్వవిద్యాలయాల తరఫున సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తానని స్పష్టం చేశారు. భావజాలంతో సంబంధం లేకుండా.. విద్యార్థులకు రాజకీయ భాగస్వామ్యం లేకుండా చేసే కుట్ర జరుగుతోందని, దీని పర్యవసానాలు భవిష్యత్తు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఔటా ఉపాధ్యక్షుడు ప్రొ. జి.మల్లేశం మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. అధ్యాపకుల నియామకాలు, సీపీఎస్, ఉద్యోగ విరమణ వయోపరిమితి పెంపు, యూజీసీ బకాయిల విడుదల, ఆరోగ్యకార్డుల జారీ తదితర అంశాలపై విపులంగా మాట్లాడారు. ఉన్నత విద్యాసవాళ్లు, సమస్యలు, పరిష్కారాలు సహా సామాజిక, ఆర్థిక, సమకాలీన అంశాలపై రాష్ట్ర విశ్వవిద్యాలయాలన్నీ ఒకే గొంతుక వినిపించేందుకు నూతన వేదికను ఈ సమావేశం ప్రకటించింది. రాష్ట్ర ఆల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్‌ఏయూటీఏ) ఏర్పాటు చేస్తున్నట్టు సమావేశంలో చెప్పారు. వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులు ప్రొ.విద్యాసాగర్, అప్పారావు, చెన్నప్ప, కాశీం, మాధవిలత, రబింద్రనాథ్ సోలొమన్, జమీల్, సబీనాహెరాల్డ్, వై.ప్రశాంతి, అలియా బేగం, మహేందర్ రెడ్డి, సైదానాయక్, మద్దిలేటి హాజరయ్యారు.ఔటా నుంచి ప్రొ. సరస్వతమ్మ, సూర్యాధనుంజయ్, సీహెచ్.శ్రీనివాస్, చలమల్ల వెంకటేశ్వర్లు, జెవి వెంకటేశ్వర్‌రావు, మంగు, లావణ్య, నర్సింహులు హాజరయ్యారు.



వారికి కనీస వేతనం చెల్లించాలి

- మండలిలో నర్సిరెడ్డి పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), సమగ్ర శిక్ష, ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పార్ట్‌టైం అధ్యాపకులు, గంటల పద్ధతిలో పని చేసే ఉపాధ్యాయులు, గెస్ట్ లెక్చరర్లకు కనీస వేతనాలు చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం శాసనమండలిలో పిటిషన్ సమర్పించారు.

బీసీ రెసిడెన్షియల్ స్కూల్ వేళల్ని మార్చాలి

రాష్ట్రంలో వెనకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్ల కాల నిర్ణయ పట్టిక (టైం టేబుల్) ఇబ్బందికరంగా ఉందని నర్సిరెడ్డి తెలిపారు. ఈ పట్టికను సాంఘీక, గిరిజన, మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్ల మాదిరిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటలకు మార్చాలని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఉపాధ్యాయుల కొరతపై చర్చించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య, సర్వీసు పనులకు సంబంధించి గ్రామ పంచాయతీ, మున్సిపాల్టీ, కార్పొరేషన్ల నిర్వహణ తీరు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతపై చర్చించాలని అలుగుబెల్లి వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

వైట్‌కోట్ విప్లవం సాధించాం
వైద్యుల ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్: మండలిలో హరీశ్ రావు



వైద్యులను తయారు చేయడంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. తొమ్మిదేండ్లలో వైట్‌కోట్ (తెల్లకోటు) విప్లవం సాధించినట్టు చెప్పారు. శుక్రవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా హరీశ్ రావు సమాధానమిస్తూ, రాష్ట్రం రాకముందు తెలంగాణలో ఐదు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవనీ, తొమ్మిదేండ్లలో 23 ప్రభుత్వ కళాశాలలు రాగా, మరో ఎనిమిదింటిని మంజూరు చేశామని గుర్తుచేశారు. అవి వచ్చే విద్యాసంవత్సరానికి ప్రారంభమవుతాయన్నారు. కోర్టు స్టే ఎత్తేసిన తర్వాత ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనాన్ని నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆస్పత్రుల పాలనకు జిల్లాకు ఒక డీఆర్ఓ స్థాయి అధికారిని నియమించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు.

ఫసల్ బీమా యోజన ఎందుకు కొనసాగిస్తున్నారు? : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఫసల్ బీమా యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాలు ఇంకా ఎందుకు కొనసాగిస్తున్నయో అర్థం కావడం లేదని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ తెలిపారు. ఆ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు చెల్లిస్తున్న ప్రీమియం కన్నా పొందుతున్న బీమా తక్కువగా ఉందని చెప్పారు. ఆ పథకం బీమా కంపెనీలకే ప్రయోజనకరంగా ఉందనీ, బీజేపీ పాలిత రాష్ట్రం గుజరాత్ కూడా దాన్నుంచి వైదొలిగిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం కూడా అందుకే ఆ పథకాన్ని అమలు చేయడం లేదని చెప్పారు. బీమా కంపెనీలకు లాభం లేకుంటే అవి ముందుకు రావన్నారు. అందువల్ల రైతులు నష్టపోకుండా, బీమా కంపెనీలకు నష్టం వాటిల్లినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని పరిస్థితి గట్టెక్కించేలా విధానాన్ని రూపొందించాలని కేంద్రానికి సూచించినట్టు తెలిపారు.

బీజేపీ, కాంగ్రెస్, లెఫ్ట్ పాలిత రాష్ట్రాల కన్నా:మంత్రి ఎర్రబెల్లి

దేశంలోనే అత్యధికంగా పించన్లు ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మరీ తక్కువగా ఇస్తున్నారనీ, వామపక్ష ప్రభుత్వం ఉన్న కేరళలో కొంచెం ఫర్వాలేదని చెప్పారు. అదే తెలంగాణలో వికలాంగులకు రూ.4 వేలు, ఇతరులకు ఎక్కువ మొత్తంలో పెన్షన్లు అందుతున్నాయి. తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ.4 వేలు పెన్షన్ ఇస్తామంటున్న పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదంటూ కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. అక్కడ ఇచ్చి ఇక్కడ కూడా ఇస్తామంటే బాగుండేదని ఎద్దేవా చేశారు.



గురుకులాలకు రెట్టింపు పోటీ : మంత్రి సత్యవతి రాథోడ్

గురుకులాల్లో ఉన్న సీట్లకు రెట్టింపు సంఖ్యలో ప్రవేశాల కోసం విద్యార్థులు పోటీ పడుతున్నారని గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం గురుకులాలు, సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని గుర్తుచేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ, గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ సభ్యులు, గురుకులాల్లో సీట్ల కోసం సిఫారసు లేఖ ఇవ్వాలంటూ ప్రతి రోజూ ప్రజా ప్రతినిధుల వద్దకు డిమాండ్లు వస్తుంటాయని గుర్తుచేశారు.



సమాన పనికి సమాన వేతనమివ్వాలి
జీపీ కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోరా : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులు, కారోబార్‌లు నిరవధిక సమ్మె చేస్తున్నారని తెలిపారు. మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చి పారిశుధ్య కార్మికులతోనే ట్రాక్టర్లు నడిపిస్తున్నారన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్మికులకు రూ.8500 వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని, పట్టణాల్లో రూ.15900 వేతనం ఇస్తున్నారని చెప్పారు. పారిశుధ్య కార్మికులు నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయిందన్నారు. పారిశుధ్య కార్మికుల్లో 90శాతం మంది దళితులే ఉన్నారని, వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని అన్నారు. సమ్మెల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పీఎఫ్ అమలు చేయాలన్నారు.



పంచాయతీ కార్మికుల అరెస్టులను ఖండిస్తున్నాం : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో తమ డిమాండ్ల పరిష్కారం కోసం 29 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని అక్రమ అరెస్టులు చేయడాన్ని సీఐటీయూ ఖండించింది. శుక్రవారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పాలకుర్తిలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి యర్రబెల్లి దయాకర్ రావు ఇంటికి వెళ్ళి తన గోడు వెళ్లబోసుకుని వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన మహిళా కార్మికులతో పాటు వందలాది మంది అరెస్టు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాత్రి అయినా విడిచిపెట్టకుండా పోలీస్‌స్టేషన్లలోనే బంధించడాన్ని తప్పుబట్టారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సంపాదకీయం

మరో చిచ్చు!

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అంటుకున్న మత విద్వేషపు మంటలు ఓ వైపు రగులుతుండగానే అందులో నుంచి వచ్చినట్టుగానే ఓ నిప్పురవ్వ ఢిల్లీ పొరుగు రాష్ట్రం హర్యానాలో మరోచిచ్చును రాజేసింది. ఫలితంగా ఐదుగురి ప్రాణాలు గాల్లో కలిశాయి. వందకు పైగా వాహనాలు ధ్వంసమయ్యాయి. ఇందులో పోలీసు వాహనాలు కూడా ఉన్నాయి.

> దేశంలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం అనాథిగా వస్తున్న ఆచారమే. కానీ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పండగల పేరుతో పెద్ద హంగామా చేయడం చూస్తూనే ఉన్నాం. హనుమాన్ జయంతి, శ్రీరామనవి, శోభాయాత్రల పేరుతో చేసే హడావిడి అంతా ఇంతా కాదు. శాంతి కోసం, సందేశం కోసం అయితే పర్వాలేదు. కానీ ఇందులో దాగున్న హిందూత్వవాదమే సమస్యలకు మూల కారణం. ఎందుకీ పగ, ప్రతీకారం, మీరు చెప్పే భిన్నత్వంలో ఏకత్వం ఇదేనా? నిన్న మణిపూర్‌లో కుకీల అణచివేత, నేడు హర్యానాలో మతల మధ్య ఘర్షణ రాబోయే ఎన్నికల్లో లబ్దిపొందడానికి కాదా!

ఆందోళనకారులు యాభైకి పైగా వాహనాలకు నిప్పుపెట్టారు. ప్రజలు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఇందులో ఎంతోమంది గాయపడ్డారు. రెండు వేలకు పైగా మంది భయంతో గుడిలో దాక్కున్నారు. సమస్య ఏదైనా కావచ్చు...అది ఎలాగైనా ఉండొచ్చు. కానీ దానికి ఈ ఘర్షణలకు ఆజ్యం పోస్తున్నది మాత్రం సంఘ్ పరివారేననేది ఈ ఘటనతో మరోసారి తేటతెల్లమైంది. తెగల మధ్య ఘర్షణ తలెత్తేలా చేసి చోద్యం చూస్తున్న కాషాయ పార్టీ ప్రజల్ని ఏమార్చేందుకు మొసలి కన్నీరు కారుస్తోంది. మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన గురించి పార్లమెంట్‌లో చర్చకు పట్టుబడుతున్న సమయంలోనే హర్యానాలో మత ఘర్షణ తలెత్తడం ఆందోళనాకరం.అయితే హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ మాత్రం ఇది పథకం ప్రకారం చేసిన కుట్రగా అభివర్ణించడం గమనార్హం. కుట్ర చేసిందెవరు? ఘర్షణలు సృష్టించిందెవరు? అనేది ప్రజలదంరికీ తెలిసిన బహిరంగ రహస్యం!




హర్యానాలో అసలు ఏం జరిగిందన్న విషయం ముందు తెలుసుకోవాలి. విశ్వ హిందూ పరిషత్(వీహెచ్‌పీ) నూహ్ జిల్లాలో బ్రిజ్ మండల జలాభిషేక యాత్ర చేపట్టింది. ఇది నల్హర్ మహదేశ్ ఆలయానికి వెళ్లాల్సి ఉంది. సోమవారం నంద్ అనే గ్రామానికి ఈ యాత్ర చేరుకోగానే ఓ గ్రూపునకు చెందినవారు రాళ్లు రువ్వడంతో అక్కడ ద్రిక్త వాతావరణం ఏర్పడింది! ఇద్దరు హోంగార్డులు మృతి చెందారు. ఇందులో ఇంటిలిజెన్స్ వైఫల్యం కూడా ఉంది. వరుసగా రెండు రోజులుగా సాగుతున్న అల్లర్లను అక్కడి ప్రభుత్వం అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదు. ఎందుకంటే అక్కడున్నది కూడా బీజేపీ డబులింజన్ సర్కార్‌యే. గ్రామం నుంచి మొదలైన ఘర్షణ ఢిల్లీ శివారు గురు గ్రామ్‌లోకి పాకింది. అదేరోజు రాత్రి సెక్టార్57లోని అంజుమాన్ మసీదుపై కొంతమంది మూకలు కాల్పులు జరపడంతో బీహార్‌కు చెందిన ముస్లిం యువకుడు చనిపోయాడు. అంతటితో వారగలేదు. సెక్టార్70లో ఉన్న రెస్టారెంట్‌కు నిప్పుపెట్టి దుకాణాలను ధ్వంసం చేశారు. అంతేకాదు పదిహేడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సోహ్నా ప్రాంతంలోని ముస్లింల వాహనాలకు నిప్పు పెట్టారు. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ముస్లింలపై పగతో రగిలినవారే ఈ ఘాతుకానికి ఒడి గట్టారని. బాద్‌షాపూర్‌లో సుమారు రెండు వందల మంది కర్రలు,రాళ్లతో కలియ తిరిగారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. బతుకుదెరువు కోసం ముస్లింలు నడుపుకునే మాం సపు దుకాణాలపై దాడులు చేశారు.

ఈ అల్లర్లకు ముఖ్యంగా భజరంగ్‌దళ్ నేత, గోరక్షక్ నాయకుడు మనేసర్ అలియాస్ మోనూ యాదవ్ అనే వ్యక్తి కారణంగా తెలుస్తోంది. ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో ఆవుల వ్యాపారం చేసుకునే ఇద్దరు ముస్లిం వ్యక్తులు కారులో శవాలై తేలారు. వీరి అనుమానాస్పద మృతిలో నిందితుడు ఇతను. నూహ్‌లో జరిగే జలాభిషేక యాత్రలో పాల్గొంటున్నానని, మద్దతుదారులరా రండి అంటూ ఉద్దేశపూర్వకంగానే ఓ వీడియో రిలీజ్ చేసి అందులో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. ఇతనే వచ్చాడని ఓ గ్రూపువారు దాడులు చేసినట్టు సమాచారం. అయితే ఈ దాడుల్లో ఎక్కువ మంది ముస్లింలే గాయపడ్డారు. చనిపోయారు కూడా. అల్లర్ల నేపథ్యంలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల్ని పక్కనబెట్టి సోషల్ మీడియాలో ఈ వార్తలు ప్రచారం కాకుండా మణిపూర్‌లో వలే ఇంటర్నెట్‌ను నిలిపేసింది. దీన్నిబట్టి చూస్తే అక్కడ కూడా ఓ విధ్వంస రచనకు పూనుకున్నట్టేనని అర్థమవుతోంది. వారు అనుకున్న పద్ధతిలో ర్యాలీలు జరగాలి. పండగల్లో జనాలు పాల్గొనాలి. చిన్న ఆటంకాలు ఎదురైనా ముస్లింలే కారణంగా వెతికి మరీ కొట్టడం, వాహనాలు, ఇండ్లు దహనం చేయడాన్ని ఏమనాలి?

దేశంలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవించడం అనాథిగా వస్తున్న ఆచారమే. కానీ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పండగల పేరుతో పెద్ద హంగామా చేయడం చూస్తూనే ఉన్నాం. హనుమాన్ జయంతి, శ్రీరామనవి, శోభాయాత్రల పేరుతో చేసే హడావిడి అంతా ఇంతా కాదు. శాంతి కోసం, సందేశం కోసం అయితే పర్వాలేదు. కానీ ఇందులో దాగున్న హిందూత్వవాదమే సమస్యలకు మూల కారణం. ఎందుకీ పగ, ప్రతీకారం, మీరు చెప్పే భిన్నత్వంలో ఏకత్వం ఇదేనా? నిన్న మణిపూర్‌లో కుకీల అణచివేత, నేడు హర్యానాలో మతల మధ్య ఘర్షణ రాబోయే ఎన్నికల్లో లబ్దిపొందడానికి కాదా!

'ఇండియా' వర్సెస్ భారత్



రామ్ పునియానీ

భారతీయ జనతాపార్టీ గత తొమ్మిదేండ్లుగా అధికారంలో ఉంటుంది. ఈ పార్టీ రాజ్యాంగబద్ధంగా లేదా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం ఆధారంగా ఏర్పడే సమ్మిళిత భారతదేశం కోసం పాలన చేయడం లేదని ప్రతిపక్ష పార్టీలకు క్రమంగా అర్థమైంది. ప్రతిపక్ష పార్టీలను బలహీన పర్చేందుకు, అధికార పార్టీ ఈడీ (ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్), సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) లాంటి ఏజెన్సీలను ప్రధానమైన సాధనాలుగా ఉపయోగించుకుంటుంది. బీజేపీ నాయకత్వంలోని ప్రభుత్వ విధానాలు, ఒకవైపు (క్రోనీ క్యాపిటలిస్ట్) ఆశ్రిత పెట్టుబడి దారులను ప్రోత్సహిస్తూ, మరోవైపు ప్రజాస్వామిక స్వేచ్ఛను బలహీనపరుస్తున్నాయి. అస్తిత్వం, రామమందిరం, లవ్ జీహాద్, ఇతర జీహాద్‌లు ఆవు మాంసం, పొరుగు వారికి వ్యతిరేకంగా తీవ్ర జాతీయవాద విన్యాసాలకు సంబంధించిన సమస్యలే కేంద్రంగా, అధికార పార్టీ రాజకీయాలు పని చేస్తున్నాయి. పెద్దనోట్ల రద్దు, కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి సందర్భంగా కేవలం కొద్ది సమయానికి ముందు ప్రకటించి దేశవ్యాప్తంగా విధించిన లాక్‌డౌన్, పెరుగుతున్న నిరుద్యోగం, రైతుల సమస్యలు, దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనారిటీ మతస్థులకు వ్యతిరేకంగా పెరుగుతున్న దారుణమైన అకృత్యాల లాంటి అనేక సమస్యల విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానాలు సమాజంలోని సగటు,పేద ప్రజల బాధలను మరింతగా పెంచాయి.


ఎన్నికల బాండ్ల ద్వారా లెక్కలేనంత డబ్బును కూడబెట్టడం ద్వారా బీజేపీ చాలా ధనికమైన జాతీయ పార్టీ అని గ్రహించడంతో పాటు సెంట్రల్ ఏజెన్సీలను ఉపయోగించుకోవడానికి ఎంపిక చేయడం అనేది చాలా ముఖ్యమైన విషయం. మన వ్యవస్థను అస్థిరపరచి, సమస్యలకు కారణమైన మరొక యంత్రాంగం 'పీ.ఎం కేర్ ఫండ్'. అన్నిటికంటే అత్యంత

> దీంతో కంగుతిన్న ఆయన తన ట్విట్టర్ ఖాతాలో 'ఇండియా కోసం బీజేపీ'ని, 'భారత్ కోసం బీజేపీ' గా మార్చాడు. ఆయన పేర్కొంటున్న నాగరికతకు సంబంధించిన వైరుధ్యం, విలువలను హిందూత్వ అనుకూల రచయితలు వ్యక్తీ కరిస్తున్నారు. "రాజ్యాంగానికి లోబడి భారతదేశాన్ని ఒక పౌర దేశం స్థాయికి తగ్గించడం అంటే భారతదేశ చరిత్ర ,పురాతన వారసత్వం, సంస్కృతి, నాగరికతలను నిర్లక్ష్యం చేసినట్లేనని" జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శాంతిశ్రీ ధూళిపుడి పండిట్ అభిప్రాయపడ్డారు.

దారుణమైన విషయం ఏమంటే, బీజేపీ కి ఎన్నికల సమయంలో ఎలాంటి వైఫల్యాలు లేకుండా గట్టిగా పనిచేసే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అనుబంధ సంస్థలకు చెందిన కార్యకర్తలు బీజేపీకి వెన్నుదన్నుగా ఉంటున్నారు. ఇలాంటి అంశాలే, బీజేపీయేతర పార్టీలను ఐక్యం చేసి, ఇండి యన్ నేషనల్ డెవలప్మెంట్ ఇంక్లూజివ్ ఎలెయెన్స్ (ఇండియా) ను ఏర్పరచే పరిస్థితులు కల్పించాయి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడానికి, బూత్‌స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బ్రహ్మాండంగా పనిచేసే యంత్రాంగం కలిగి ఉన్న బీజేపీకి వ్యతిరేకంగా పోరాడటానికి 26 ప్రతిపక్ష పార్టీలతో బెంగళూర్‌లో జరుపుకున్న రెండవ సమావేశంలో ఈ'ఇండియా'ను రూపొందించడం జరిగింది. ప్రతిపక్ష పార్టీలన్నీ ఒక్క తాటిపైకి రావడం నిజం కావడంతో బీజేపీ మేల్కొని చేసిన మొదటి పని ఏమంటే, ముప్పై ఎనిమిది (అందరికీ తెలిసిన, అందరికీ తెలియని) చిన్నాచితకా పార్టీలను బయటకు తీసుకొచ్చి ఒక్కచోటకి చేర్చారు.అనేక పార్టీలకు చెందిన నాయకులు, బ్యానర్ పైన ఉన్న ఒకే ఒక్కఫొటో ఉన్న నాయకుడు చెప్పిన విధంగా చేస్తామని (తమకు ఇష్టం లేకపోయినా) తలవంచారు. 'ఇండియా' అనే (పదముల సముదాయముల మొదటి అక్షరములతో ఏర్పడిన పదం) అద్భుతమైన పదం వలన బీజేపీ వారు తీవ్రంగా బాధ పడ్డారు. ప్రతిపక్ష పార్టీలను అప్రతిష్టపాలు చేయడంతోపాటు కొంత మంది నాయకులు అలాంటి పదాన్ని ఉపయోగించడం సరైంది కాదన్నారు. వారు చెప్పేదాని ప్రకారం, 'ఇండియా' పేరును ఉపయోగించడం వల్ల అన వసరమైన ప్రభావాన్ని చూపుతుంది, ఎన్నికల సమయంలో ఆ పేరు ఒక వ్యక్తిగా ఉంటుందని, ఏఎన్ఐ వార్తా సంస్థ పేర్కొంది. బీజేపీ వారు ఢిల్లీలోని బరఖంబా పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.

అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వశర్మ వివిధ స్థాయిల్లో వ్యాఖ్యానించే ప్రయత్నం చేశాడు."మన నాగరికతకు సంబంధించిన వైరుధ్యాలు ఇండియా, భారత్ ల పై ఆధారపడి ఉన్నాయి.బ్రిటీష్ వారు మన దేశానికి 'ఇండియా' అని పేరు పెట్టారు,వలసవాద వారసత్వం నుండి మనని మనం విముక్తం చేసుకునే ప్రయత్నం చేయాలి. మన పూర్వీకులు భారత్ కోసం పోరాటం చేశారు కాబట్టి మనం కూడా భారత్ కోసం కృషిని కొనసాగించాలని"అన్నాడు. హేమంత్ శర్మ వ్యాఖ్యలకు స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జైరాం రమేష్ ఇలా ట్వీట్ చేశాడు: "ఆయన(శర్మ) కొత్త సలహాదారు మోడీ,మనకు స్కిల్ ఇండియా (నైపుణ్యమైన ఇండియా), స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా లాంటివి-మనకు అన్ని కొత్తపేర్లను కొనసాగుతున్న పథకాలకు ఇచ్చారు.ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను 'టీం ఇండియా ' వలె కలిసి పని చేయాలని కోరాడు. ఆఖరికి ఆయన ఇండియాకు ఓటు వేయాలని కూడా విజ్ఞప్తి చేశాడు. కానీ 26 ప్రతిపక్ష పార్టీల వారు రూపొందించిన కూటమికి 'ఇండియా' అని పిలుచుకునే సందర్భంలో, ఆయనకు కోపం వచ్చి, ఇండియా పదాన్ని వాడిన తీరు "వలసవాద మనస్తత్వాన్ని" ప్రతిబింబిస్తుందని" అన్నాడు.

దీంతో కంగుతిన్న ఆయన తన ట్విట్టర్ ఖాతాలో 'ఇండియా కోసం బీజేపీ'ని, 'భారత్ కోసం బీజేపీ' గా మార్చాడు. ఆయన పేర్కొంటున్న నాగరికతకు సంబంధించిన వైరుధ్యం, విలువలను హిందూత్వ అనుకూల రచయితలు వ్యక్తీకరిస్తున్నారు. "రాజ్యాంగానికి లోబడి భారతదేశాన్ని ఒక పౌర దేశం స్థాయికి తగ్గించడం అంటే భారతదేశ చరిత్ర ,పురాతన వారసత్వం, సంస్కృతి, నాగరికతలను నిర్లక్ష్యం చేసినట్లేనని" జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శాంతిశ్రీ ధూళిపుడి పండిట్ అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగ విలువల కంటే కూడా నాగరికత విలువలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని హిందూత్వ అనుకూలమైన ఇతర రచయితలు అంటున్నారు. భారతీయ నాగరికత గురించి బీజేపీకి ఉన్న అవగాహన చాలా సంకుచితంగా ఉంది.బీజేపీ ఎప్పుడూ ప్రధానంగా హిందూ మతం బ్రాహ్మణవాద సాంప్రదాయాల గురించి విసుగు పుట్టించే విధంగా మాట్లాడుతుంది. గ్రీకులు,



హన్ లతో జరిగిన సంపర్కంను విస్మరించి,ఇస్లాం,క్రైస్తవం రాకను,మన నాగరికత పై 'విదేశీయులు' చేసిన దురాక్రమణగా ప్రచారం చేస్తున్నారు.ఈ కథనం,భారతీయ నాగరికత గురించి జవహర్ లాల్ నెహ్రూకున్న అవగాహనకు చాలా భిన్నంగా ఉంది.అది ఈ విధంగా ఉంది: "ఆమె(నాగరికత),రాత చెరిపి దాని మీద రాసే ఒక పురాతన రాత ప్రతి లాంటిది. అయినా కానీ, ఆ తరువాత వచ్చే ఏ రాతలు కూడా, అంతకు ముందు రాసిన రాతలను కనిపించకుండా చేయలేవు, లేదా చెరిపివేయలేవు."

బ్రాహ్మణవాద విలువలాధారంగా పాలించబడిన వైభవోపేతమైన గతంపై చాలా అసాధారణమైన రీతిలో హేమంత్ శర్మ, అయన సంస్థల ప్రాపంచిక దృష్టికోణం ఉంటుంది. ఆఖరికి చార్వాకుడు, బుద్ధుడు, మహవీరుడు, అశోక చక్రవర్తి లాంటి వారు అందించిన గొప్ప భారతీయ సాంప్రదాయాలకు భక్తి, సూఫీలకు వారి దృష్టిలో అసలు స్థానమే లేదు. రొమిల్లా థాపర్,ఇర్ఫాన్ హబీబ్, రాంశరణ్ శర్మ,హర్బన్స్ ముఖియా లాంటి వామపక్ష చరిత్రకారుల పట్ల వారికి అమితమైన ద్వేషభావం ఉంది.లింగ శ్రేణీగత వ్యవస్థ (జెండర్ హైరార్కీ),పుట్టుక ఆధారంగా ఏర్పడే కులం చుట్టూ తిరిగే వారి భారతీయ నాగరికత గురించి ఉండే దృష్టి కోణంలో చరిత్ర

> భారత రాజ్యాంగం ప్రధానమైన అడ్డంకిగా వారు భావిస్తున్నారు. భారత జాతీయవాదం పెరగడం ప్రారంభ మవడంతో వారు మనుస్మృతిని,దానిలోని చట్టాలను స్తుతించడం మొదలు పెట్టారు. వారి జాతీయవాదానికి, ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు అంతర్గత ప్రమాద కారులని ముద్ర వేశారు. ఇలాంటి రాజకీయాల ద్వారా, మరీ ముఖ్యంగా ఈ దేశానికి ఈ రాజ్యాంగం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని చెప్పిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్వ సర్సంగ్ చాలక్ అయిన కె.సుదర్శన్ ద్వారా భారత రాజ్యాంగం పట్ల ఉన్న తమ వ్యతిరేకతను చాలా స్పష్టంగా వ్యక్తీకరించారు.

కారుల పట్ల వారి ద్వేషభావం దాగి ఉంది. ఈ వృత్తిపరమైన చరిత్ర కారులు సమాజం లోతైన గతిశీలతను చాలా అద్భుతంగా బయటికి తీసుకొని వచ్చారు. వారు కేవలం 'పాలకుని మతం' గురించి మాత్రమే పట్టించుకోవడమే కాదు, దళితులు, మహిళలు, ఆదివాసీల జీవితాలను కూడా వివరించడం ద్వారా నిజమైన భారతీయ నాగరికతలోని భిన్నత్వాన్ని తెలియజేశారు. వలసవాదుల విశ్వాసాల ద్వారా చరిత్రను చూస్తున్న మితవాద స్రవంతి ఇష్టానుసారంగానే నేడు వలసవాద వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు.సమాజాన్ని మత ప్రాతిపదికన విభజించడం వారి లక్ష్యం, కాబట్టే వారు 'మతపరమైన చరిత్ర రచనా శాస్త్రాన్ని' (కమ్యూనల్ హిస్టరియోగ్రఫీ)(అంటే రాజు మతం ద్వారా చరిత్రను చూడడం) ప్రవేశపెట్టారు. ఇది హేమంత్ శర్మ ఇష్టాల పూర్వ సిద్ధాంతం. మతపరమైన చరిత్ర రచనా శాస్త్రాన్ని కనిపించకుండా ఉంచుతూ, వారు తమ కథనాల్లో అగ్రకుల పితృస్వామిక భావాలను జోడిస్తూ,వారి (ఎక్స్ క్లూసివ్ పాలిటిక్స్) మినహాయింపు రాజకీయాలకు దీనిని ఆధారంగా చూపుతున్నారు.

భారత రాజ్యాంగం ప్రధానమైన అడ్డంకిగా వారు భావిస్తున్నారు. భారత జాతీయవాదం పెరగడం ప్రారంభ మవడంతో వారు మనుస్మృతిని,దానిలోని చట్టాలను స్తుతించడం మొదలు పెట్టారు. వారి జాతీయవాదానికి, ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు అంతర్గత ప్రమాద కారులని ముద్ర వేశారు. ఇలాంటి రాజకీయాల ద్వారా, మరీ ముఖ్యంగా ఈ దేశానికి ఈ రాజ్యాంగం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని చెప్పిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పూర్వ సర్సంగ్ చాలక్ అయిన కె.సుదర్శన్ ద్వారా భారత రాజ్యాంగం పట్ల ఉన్న తమ వ్యతిరేకతను చాలా స్పష్టంగా వ్యక్తీకరించారు.

ప్రతిపక్ష పార్టీలు ఏర్పరచుకున్న 'ఇండియా' పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేయడం అనేది నిస్సందేహంగా మన నాగరికత సమ్మిళిత విలువలను వ్యతిరేకించడమే.అయినప్పటికీ భారతీయ నాగరికత అభివృద్ధి ఫలితంగానే మన రాజ్యాంగం ఏర్పడింది. 'ఇండియా' కూటమికి వ్యతిరేకత కూడా శామ్యూల్ హంటింగ్టన్ రచించిన 'నాగరికతల ఘర్షణ'ను చూసిన సిద్ధాంతంలోనే పాతుకొని పోయింది. నెహ్రూ మన నాగరికత గురించి చేసిన వ్యాఖ్యానంలో వ్యక్తీకరించబడిన విధంగా, నాగరికతల కూటమి గురించి నొక్కి వక్కాణించిన ఐక్యరాజ్య సమితి నివేదికకు ఇది భిన్నంగా ఉంది. హేమంత్ శర్మ ఇష్టానికి అనుగుణమైన విభజన రాజకీయాలపై 'ఇండియా' విజయం సాధిస్తుందని ఆశిద్దాం. •

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

కార్యదక్షుడు 'బోడేపూడి'

చదివింది కేవలం నాలుగో తరగతే... అయితేనేం? లోకాన్ని చదివిన అనుభవం ఉపాధ్యాయుడ్ని చేసింది. బతుకుదెరువుకు పాలేరుగా పనిచేస్తూ... స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి, వామపక్ష నేతల సాహచర్యంతో గొప్ప పోరాట యోధుడయ్యాడు. సమాజంలోని అసమానతలకూ.. దోపిడీకీ మూలమేమిటో, దానికి ఊపిరి ఎక్కణ్నుంచి వస్తున్నదో క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. దోపిడీ పోవాలంటే పోరాటమే మార్గమని నమ్మారు. కనుకనే తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో నేను సైతం అంటూ పిడికిలి బిగించిన రైతునేత బోడేపూడి వెంకటేశ్వర రావు. 1924 ఏప్రిల్ 2న మధిర మండలం తొండల గోపవరంలో బోడే పూడి సీతయ్య, సుబ్బమ్మ దంపతులకు పుట్టిన బోడేపూడి వారికే కాదు, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికే పెద్దకొడుకయ్యాడు. నిర్బంధాలను లెక్కచేయకుండా అనేక రహస్య కార్యకలాపాలు నిర్వహించిన నేత. క్యాంపులు, రాజకీయ తరగతులు నడు పుతూ అకుంఠిత దీక్షతో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కార్యదక్షత ఆయనది. వట్టికొండ నాగేశ్వరరావు స్ఫూర్తితో నల్గొండ, వరంగల్ జిల్లాల్లో కొరియర్‌గా పని చేశాడు. నైజాంకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, బానిస విముక్తి కోసం సాగిన తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో ముఖ్య నాయకుడిగా ఎదగడానికి ఆయన మొక్కవోని దీక్షే కారణం.



(నేడు బోడేపూడి వర్ధంతి)

ఆ రోజుల్లోనే బోడేపూడి ప్రజానాట్యమండలి శిక్షణా శిబిరంలో పద్యాలు, పాటలు లయబద్ధంగా పాడగల శిక్షణ పొందాడు. ఆంధ్ర మహాసభ చీలిన తరువాత ఖమ్మంలో జరిగిన మహాసభను విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన స్వగ్రామమైన గండగల పాడులో తొలిసారి జాతీయజెండాను ఎగురవేసి తన దేశభక్తిని చాటు కున్నారు. తన 20 ఏండ్ల వయసులో గండగలపాడుకే చెందిన ధనమ్మను వివాహ మాడారు. కమ్యూనిస్టు ఉద్యమంపై అటు నైజాం పాలకులు, స్వాతంత్ర్యానంతరం దేశ పాలకుల నిర్బంధంలో పార్టీ నిర్ణయం మేరకు కొంతకాలం గడిపిన అజ్ఞాత జీవితం ఆయనను ఒక పండితుడిగా, సాహితీవేత్తగా తీర్చిదిద్దింది. అభ్యుదయ గీతాలు రాసి వాటిని లయబద్ధంగా పాడేవారు. ఆ కాలంలోనే ఆయన రామాయణ, భార తాలను అవపోసన పట్టారు. అనంతరం ఉద్యమ పాఠాలు బోధించే క్రమంలో వాటిని కథలుగా మార్చి ఉద్యమానికి అన్వయించి చెప్పేవారు. ఆదర్శ వివాహాలకు ఆచార్యులుగా వ్యవహరించేవారు. 1945-46లో గండగలపాడులో లెవీ ధాన్యం నిర్బంధ వసూలు, పట్వారీల జులుం, జమీందార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరుగుతున్నాయి. పట్వారీల దస్త్రాలను తగులబెట్టడం, పన్నుకు వ్యతిరేకంగా తాటిచెట్లు నరకడం, ప్రభుత్వ కార్యాలయాలపై జెండాలు కట్టడం, జాగీర్దార్ల దౌర్జన్యాలను ప్రతిఘటించడం, రజాకార్లను ఎదుర్కోవడం వంటివి జరుగుతున్నాయి. వాటిలో ఆయన పాల్గొనటమేగాక, వైరా చుట్టుపక్కల వందలాది గ్రామాల్లో నిజాం వ్యతిరేక పోరాటంలోనూ, వెట్టి చాకిరీ వ్యతిరేక పోరాటంలోనూ కీలకపాత్ర నిర్వహించారు. జమీం దార్లనూ, జాగీర్దార్లనూ ప్రతిఘటించారు.

తెలంగాణా సాయుధ పోరాట విరమణానంతరం కమ్యూనిస్టు పార్టీ పీడీఎఫ్ పక్షాన అభ్యర్థులను నిలబెట్టగా మధిర నుంచి కొండబోలు వెంకయ్యను గెలిపించడంలో బోడేపూడి ప్రధాన పాత్ర వహించారు. 1947లో కమ్యూనిస్టు పార్టీ మధిర తాలూకా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన బోడేపూడి, ఆ తర్వాత తాలూకా కార్యదర్శిగానూ పనిచేశారు. 1958లో పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా 1960లో కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. 1964లో పార్టీలో చీలిక అనంతరం ఆయన సీపీఐ(ఎం) వైపు నిలబడ్డారు. ఆయనపై చైనా ఏజెంటనే ముద్రవేసి అదే యేడు డిసెంబరు 29న జైల్లో పెట్టి 1966 మార్చిలోగానీ విడుదల చేయలేదు. ఈ నిర్బంధంలో ఉన్నప్పుడే ఆయన ఇద్దరు కుమార్తెల వివాహాలు చేయించారు. విడుదలానంతరం 1968లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా 1979లో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఎన్నికై 1989 వరకూ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కాలంలోనే (1985లో) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగానూ ఎన్నికైన బోడేపూడి.. 1985, 1989, 1994ల్లో మధిర శాసనసభ్యుడిగా వరుస విజయాలు సాధించారు. 1994లో ఆయన సీపీఐ (ఎం) శాసనసభాపక్ష నాయకుడిగానూ వ్యవహరించారు. పలు విషయాలపై పట్టున్న నేతగా అసెంబ్లీలో అనేక సమస్యలను లేవనెత్తి మధిర ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారు. ఆ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోడేపూడి పోరాడి సాధించిన మంచినీటి పథకానికి.. ఆయన మరణానంతరం "బోడేపూడి సుజల స్రవంతి"గా ప్రభుత్వం ఆయన పేరునే నిర్ణయించడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం.ఆశయం ఆచరణ కలగలిసిన అరుదైన విప్లవకారుడు బోడేపూడి. ఆయన ఆశయాల రూపమే 'బోడేపూడి విజ్ఞాన కేంద్రం' ఖమ్మం నగర నడిబొడ్డునుండి భావితరాలకు విజ్ఞాన వీచికలు విరజిమ్ముతూ.. చైతన్య కాంతులను ప్రసరింపచేస్తోంది. ప్రజారోగ్య బాధ్యత గుర్తెరిగి ప్రతినెలా మొదటి శనివారం నిరుపేదలకు వైద్యసేవలందించే విధంగా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తోంది. నేటినుంచి ఆ సేవలను మరింత విస్తతం చేయనుంది. •

- అనంతోజు మోహన్ కృష్ణ, సెల్ : 8897765417


ప్రపంచం గుర్తుపెట్టుకునే కృషిలో భాగస్వామి ఏంగెల్స్



గుడిపాటి నరసింహారావు

ఏ వ్యక్తికి అయినా ఎవరి ఇంట్లో పుట్టడం, ఏ వూరిలో పుట్టడం అనేది తమ చేతుల్లో ఉండదు. పుట్టిన తరువాత సమాజంలోని నాటి సంస్కృతి, సాంప్రదాయాలకు లోబడిపోయి బతకడమా? లేక నూతన సాంప్రదాయాలకు తెరతీయడమా అనేది మాత్రం వ్యక్తుల చేతుల్లోనే ఉంటుంది. ఆ రకమైన జీవితాన్ని సాగించిన వారిలో అమెరికా నుండి జపాన్ వరకూ, సైబీరియా నుండి ఆఫ్రికా వరకూ ప్రపంచమంతటా ఉన్న కోటాను కోట్ల మంది కష్టజీవులను ఆర్థిక, సామాజిక, సమస్త పీడనల నుంచి విముక్తి కోసం ఒక మహత్తర సిద్ధాంతాన్ని అందించడం కోసం భాగస్వామి అయిన ఫ్రెడరిక్ ఏంగెల్స్ జీవితం కలకాలం మార్గదర్శమే. ఏంగెల్స్ మరణించి ఆగష్టు 5వతేదీ నాటికి 128 సంవత్సరాలు. ఈ సందర్భంగా ఏంగెల్స్ జీవితాన్ని, ఆయన సాగించిన కృషిని గురించి చర్చలు, బోధనలు వివిధ వేదికలు, సంస్థలు ప్రపంచ మంతటా నిర్వహిం చడం జరుగుతోంది. పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద ఆర్థిక, సైద్ధాంతిక పెత్తనం ప్రపంచం మీద సాగుతున్న నేపథ్యంలో ప్రపంచ గమ నంలో మార్పు కోసం, కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికి పాటు పడేవారికి ఏంగెల్స్ జీవితం నిత్య ప్రేరణ సాగిస్తూనే ఉంటుంది.

యూరప్‌లో పరిశ్రమలు విస్తరిస్తూ, కార్మికవర్గ దోపిడీ విచ్చల విడిగా సాగుతున్న 18వ శతాబ్దంలో ఒక బట్టల మిల్లు యజ మాని కుటుంబంలో పెద్ద కొడుకుగా ఫ్రెడరిక్ ఏంగెల్స్ 1820 నవంబరు 28న ప్రష్యా (ఇప్పటి జర్మనీ)లోని బార్మెన్ నగరంలో జన్మించాడు. 75సంవత్సరాలు జీవించిన ఏంగెల్స్ ఒక సామాజిక శాస్త్రవేత్తగా, రచయితగా, తత్వవేత్తగా, బహుభాషా కోవిదుడిగా, విప్లవకారుడిగా జీవిం చాడు. ప్రపంచగతిని మార్చిన సిద్ధాంతం మార్క్సిజం రూపొందించడంలో మహా మహోపాధ్యాయుడు కారల్ మార్క్సుకు మిత్రుడిగా, చేదోడు వాదోడుగా ఉన్నాడు. ఒక పెట్టుబడి దారుని కుటుంబంలో పుట్టినా ఆ పెట్టుబడిదారీ వర్గ పెత్తనం సమాజానికి ఎంత కీడుచేస్తుందో అర్థం చేసుకుని ఆ వ్యవస్థ మార్పునకు జీవితాన్ని అంకితం చేసినవాడు ఏంగెల్స్. విద్యార్థిగా ఉన్న కాలంలోనే సాహిత్యం, చిత్రకళ, సంగీతం, నేర్చుకున్నాడు. గేయ రచనలు, కార్టూన్లు గీయడం చేసాడు. దృఢమైన శరీరంతో ఉల్లాసంగా ఉండేవాడు. గుర్రపు స్వారీ, కత్తిసాము, ఈతలో శక్తిమంతుడిగా ఎదిగాడు. తన 13వ ఏటనే 13వ శతాబ్దపు ఆఫ్రికన్ యోధుల గాధలు చదివి ఉత్తేజం పొందాడు. ఏంగెల్స్ చిన్నప్పటి నుండి పుస్తకాలు చదవడం వ్యాపకంగా కలిగి ఉండేవాడు. 17ఏండ్ల వయసులో ఏంగెల్స్ టేబుల్ సొరుగులో ఆఫ్రికాకు చెందిన 13వ శతాబ్దపు పోరాట వీరుని చరిత్ర పుస్తకాన్ని ఏంగెల్స్ తండ్రి చూసాడు. అందుకు కలతచెంది ఏంగెల్స్‌ను చదువు మాన్పించి మాంచెస్టర్‌లోని తన బట్టల మిల్లుకు అప్రెంటిస్ శిక్షణ పేరుతో పంపించాడు. పెద్దనౌకా కేంద్రమైన బ్రెమెన్ నగరంలోని వాణిజ్య సంస్థలో పని చేయడానికి ఏంగెల్స్ వెళ్లాడు. అక్కడ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయంలో ఇంగ్లీషు, డచ్చి, ఫ్రెంచి తదితర భాషల్లో పేపర్లు చదివేవాడు. జర్మనీలో ప్రభుత్వం చేత నిషేధించబడిన సాహిత్యాన్ని చదవడంతో ఏంగెల్స్ తన ప్రాపంచిక జ్ఞానాన్ని పెంచు కున్నాడు. ఎంతగా శక్తిని పెంచుకున్నాడంటే 19వ ఏటనే ఏంగెల్స్ తన మిత్రులకు 15 భాషల్లో లేఖలు రాసేవాడు. నిశిత పరిశీలన నేర్చుకున్నాడు. ఉప్పర్‌టాల్ అనే బట్టల మిలుల కేంద్ర నగరంలో బాలికలతో పనిచేయించుతున్న పరిస్థితులు, అక్కడ ప్రజలు ముఖ్యంగా కార్మికుల వెతలు పరిశీలిం చాడు. అక్కడి దీనగాధలు ఏంగెల్స్‌ను కదిలించి వేసాయి. 1835లో విడుదలైన డేవిడ్ స్ట్రాస్ రచించిన డాస్ లెబెన్ ఏసు (ఏసు జీవితం) గ్రంథం చదివాడు. ఆ గ్రంథం చదివాక ఏంగెల్స్ తన స్పందన తెలియ చేస్తూ "స్పాంజిలో ఎన్ని రంధ్రాలున్నాయో మతంలో అన్ని లోపాలున్నాయి" అని తనకర్థం అయిందని రాశాడు. ఏంగెల్స్ ఆ తర్వాత కాలంలో తండ్రి మూఢత్వంను వ్యతిరేకించాడు. ఒక కొత్త ప్రాపంచిక దృక్పథాన్ని రూపొందించుకున్నాడు.



(నేడు ఏంగెల్స్ వర్ధంతి)

ఏంగెల్స్ 25 భాషలలో మాట్లాడటం, 15 భాషలలో ఉత్తరాలు, వ్యాసాలు రాసేవాడు. 1839 నుండి 42 మధ్యకాలంలో 50వ్యాసాలను రాజకీయ, సాహిత్య తత్వశాస్త్ర అంశాలలో రాయడం కోసం ఎంతో అధ్యయనం చేసాడు. ఇంగ్లండులోని కార్మికుల స్థితిగతుల మీద పరిశీలన సాగించి "ఇంగ్లం డులో కార్మికుల పరిస్థితి" అనే గ్రంథాన్ని రచించాడు. (మార్క్స్‌తో పరిచయం కావడానికి ముందే రాసిన గ్రంథం). 'పవిత్ర కుటుంబం' పేరుతో కారల్ మార్క్స్‌తో కలసి రచించిన గ్రంథం 1846లో విడుదల అయ్యింది. వ్యక్తి ముందా? సమా జం ముందా? అనేదానికి సమాజమే ముందు అని రుజువులతో సహా ఆ గ్రంథంలో బోధించారు. మార్క్స్‌తో కలసి ఏంగెల్స్ సాగిస్తున్న కృషి, వారి తాత్విక దృష్టి, వారి పట్టుదల తెలిసిన కమ్యూనిస్టు లీగ్ 1847లో కమ్యూనిస్టు ప్రణాళికను రాసే పనిని మార్క్స్, ఏంగెల్స్‌లకు అప్పచెపితే అందుకోసం ఏంగెల్స్ విడిగా కమ్యూనిజం సూత్రాలు పేరుతో తన అభిప్రాయాలను మార్క్సుకు అందించాడు. 1848 ఫిబ్ర వరి 21న విడుదల అయిన 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో ఏంగెల్స్ ప్రతిపాదనలు చాలా భాగం ఉంటాయి. 'జర్మన్ సిద్ధాంత సంపుటి' గ్రంథాన్ని మార్క్స్‌తో కలసి రాశాడు. ఇందులో మానవుడి చైత న్యం- అస్తిత్వంలో అస్తిత్వం ప్రాధాన్యతను పొందు పరిచాడు. తత్వశాస్త్ర అభివృద్ధి శ్రామిక వర్గానికి ఉన్న సంబంధం అవినాభావం అని, అవి ఒకదానితో ఒకటి కలసి అభివృద్ధి చెందుతాయని నిర్ధారించాడు. అప్పటికే తత్వశాస్త్రంలో మార్గదర్శకత్వం వహిస్తున్న హెగెల్ గతితర్కంను బలపరిచినా హెగెల్‌లోని భావ వాదాన్ని ఖండిం చుతూ 'దేవుడు మనిషిని సృష్టించలేదు -మనిషే దేవుడ్ని సృష్టిం చాడు' అని చెప్పి భౌతికవాదాన్ని సమున్నతంగా నిలిపాడు. వానరుడు నరుడుగా మారిన క్రమంలో శ్రమపాత్ర రచనల ద్వారా శ్రమైక జీవన సౌందర్యం సాధించుకోవచ్చని, ఆ దిశగా మానవ ప్రయాణం తథ్యమనే విశ్వాసాన్ని ఈ రచన కల్పిస్తుంది. నాటి యూరప్ వ్యాపంగా, ఆసియా, అమెరికాలలో ప్రజల తిరుగుబాట్లు, పోరాటాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసిన ఏంగెల్స్ తన వ్యాసాలు, రచనలు ద్వారా ప్రపంచానికి తెలిపేవాడు. మార్క్స్‌తో పాటు పెట్టుబడి రచనలో భాగస్వామి. మార్క్స్ మరణం అనంతరం పెట్టుబడి 2,3 భాగాలు ముద్రణకు ఏంగెల్స్ కృషి చేసాడు. ఇంగ్లండు, బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, యూరప్‌లోని వివిధ దేశాలలో 1844 నుండి 1850 వరకూ తిరుగుబాట్లు జరిగాయి. వాటిని అధ్యయనం చేసి వ్యాసాలు, రచనలు ద్వారా సమా చారాన్ని ప్రపంచానికి అందించిన ఏంగెల్స్ అనేకసార్లు తాను స్వయంగా బారికేడ్ల వద్ద తుపాకీ పట్టుకుని పోరాటాలలో పాల్గొన్నాడు. అనేక పోలీసు కేసులు ఎదుర్కొన్నాడు. పోరా టాలలో ఏంగెల్స్ చొరవ, ప్లానింగ్ పరిశీలించిన వారందరూ ఏంగెల్స్‌ను సైనిక నిపుణుడుగా భావించేవారు. ఏంగెల్స్ 1895 ఆగష్టు 5వ తేదీన లండన్‌లో మరణించాడు.

ఏంగెల్స్ తాను మాంచెస్టర్ వెళ్తూ మార్గమధ్యలో పారిస్‌లో ఆగి కారల్ మార్క్సును కలుస్తాడు. అప్పటి నుండి ఇరువురు మిత్రులయ్యారు. ఆ మిత్రత్వం కాలక్షేపం కోసం కాదు. డిన్నర్‌లు, విందులు, వినోదాలు కోసం మాత్రమే సాగలేదు. కారల్ మార్క్సును ఏంగెల్స్ 1844 డిసెంబరు 2న పారిస్‌లో కలిశారు. ఆ సందర్భంగా వారి మధ్య ఏర్పడిన భావ సారుప్యత కారణంగా వారిద్దరూ మార్క్స్ బతికినంత కాలమే కాకుండా ఏంగెల్స్ బతికినంత కాలం కూడా మిత్రులుగానే జీవించారు. కార్మికవర్గ విముక్తి, మానవ కల్యాణం కోసం కలసి కృషిచేసారు. వారి స్నేహం పెట్టుబడిదారీ విధాన గమన సూత్రా లను పసిగట్టి ప్రపంచాన్ని ముఖ్యంగా కార్మికవర్గ కర్తవ్యాన్ని ప్రబోధించడానికి కృషికి తోడ్పడింది. మార్క్స్ పరిశోధనలు సాగించుతూ రచనలు చేయడానికి బాధ్యత తీసుకోగా ఏంగెల్స్ తాను ఉద్యోగిగా, బట్టల మిల్లు వాటాదారుగా పనిచేస్తూ వచ్చే ఆదాయాన్ని కార్మిక తిరుగుబాట్లు, ఉద్యమాలకు, మార్క్స్ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడటానికి బాధ్యత తీసుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు, ప్రగతిశీలవాదులు, సైన్సు, తత్వశాస్త్రం, అర్థశాస్త్రవేత్తలు, విప్లవకారులు ఎవరు కారల్ మార్క్స్ గురించి ప్రస్తావించు కున్నా ఏంగెల్స్ పేరును ప్రస్తావించుంటున్నారు. వారిద్దరినీ కలిపి ఉన్న చిత్రాలలో చూస్తున్నారు. అంతటి విడదీయరాని బంధం వారిమధ్య సాగింది. డీ క్లాస్ కావడానికి మాత్రమే కాదు. విశ్వ మానవ కల్యాణం కోసం పరితపించిన ఏంగెల్స్ జీవితం స్ఫూర్తిదాయకం. ఆయన పరిశీలనా పద్ధతి, నిబద్ధత, త్యాగనిరతి ముఖ్యంగా అవగాహనా తీరు ఆదర్శప్రాయం. సెల్: 94900 98559

నిర్బంధాన్ని ఎదిరించి..

కదం తొక్కిన జీపీ కార్మికులు

- పోలీసుల దిగ్బంధనంలో 'పాలకుర్తి'
- మంత్రి ఎర్రబెల్లి కార్యాలయం ముట్టడికి వేలాది మంది హాజరు
- రోడ్లకు అడ్డంగా భారీకేడ్లు
- ర్యాలీ చేయనీయకుండా అరెస్టులు
- ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య : జీపీ కార్మికులు



నవతెలంగాణ-పాలకుర్తి/విలేకరులు

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జేఏసీ శుక్రవారం తలపెట్టిన చలో పాలకుర్తికి గ్రామ పంచాయతీ కార్మికులు భారీగా తరలివచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు సుమారు 10 జిల్లాల నుంచి 10వేల మందికి పైగా కార్మికులు పాలకుర్తికి వచ్చారు. దాంతో పోలీసులు కార్మికులను ఎక్కడికక్కడే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పంచాయతీ కార్మికులను తమ ఆధీనంలో తీసుకునేందుకు పాలకుర్తికి నాలుగు వైపులా కిలోమీటర్ దూరంలో బారీకేడ్లు ఏర్పాటుచేసి నిర్బంధించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. పోలీసుల వలయాన్ని ఛేదించి పాలకుర్తి చౌరస్తాకు చేరుకున్న కార్మికులు.. జేఏసీ జనగామ జిల్లా చైర్మెన్ రాపర్తి రాజు నేతృత్వంలో పాలకుర్తి చౌరస్తా నుంచి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించేందుకు ప్రయత్నించారు. దాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో.. రాజీవ్ చౌరస్తాలో బైటాయించి రాస్తారోకో చేశారు. దాంతో కంగుతిన్న పోలీసులు.. రాస్తారోకో చేస్తున్న నాయకులను ఈడ్చుకుంటూ వాహనాల్లో ఎక్కించి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. సుమారు 500మంది కార్మికులను అరెస్టు చేశారు. జేఏసీ చైర్మెన్ రాపర్తి రాజు, నాయకులు గణపతి రెడ్డిని కొడకండ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా, పాలకుర్తికి వచ్చే కార్మికులను అడ్డుకునేందుకు జనగామ డీసీపీ సీతారాం, వర్ధన్నపేట ఏసీపీ సురేష్ ఆదేశాలతో పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరుగురు ఎస్ఐలతోపాటు సుమారు 150 నుంచి 200 మంది పోలీసులు పాలకుర్తిని దిగ్బంధం చేశారు. అంతేకాదు, ముట్టడిని అడ్డుకునేందుకు గురువారం రాత్రి నుంచే జీపీ కార్మికులను, సంఘం నాయకులను ముందస్తు అరెస్టులు చేసేందుకు పోలీసులు మఫ్టీలో గాలింపు చర్యలు చేపట్టారు. పలు జిల్లాల్లోనూ పాలకుర్తికి కార్మికులు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేశారు. మంత్రి క్యాంపు కార్యాలయం వద్దకు మీడియాను పోలీసులు అనుమతించలేదు.

సమ్మెకు వెళ్లేందుకు ప్రభుత్వమే ఉసిగొలిపింది : గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ జిల్లా చైర్మెన్ రాపర్తి రాజు

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో 30 రోజుల కిందటే సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని, కార్మికులు సమ్మెకు వెళ్లేందుకు ప్రభుత్వమే ఉసిగొలిపిందని గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ జిల్లా చైర్మెన్ రాపర్తి రాజు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,729 గ్రామపంచాయతీల్లోని సుమారు 50 వేల మంది కార్మికులు.. ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగా, శాంతియుతంగా సమ్మె చేస్తుంటే.. కార్మికులను నిర్బంధించి పోరాటాన్ని అణిచివేయాలనుకోవడం అవివేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో జీపీ కార్మికుల సమస్య చర్చకు రాకపోవడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ తక్షణమే స్పందించి జీపీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు చేసిన కార్మికులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పలుచోట్ల ఆందోళనలు

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వినతిపత్రం అందజేశారు. నల్లగొండ జిల్లా మునుగోడులో దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. చండూరులో ఉరితాళ్లు వేసుకుని నిరసన తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. అర్వపల్లి, ఆత్మకూర్‌ఎస్, చింతలపాలెం, మునగాల మండలాల్లో కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో పాలకుర్తికి బయలుదేరిన జీపీ కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఫార్మాసిటీ భూ సేకరణ నోటిఫికేషన్లు రద్దు

- అధికారుల తీరుపై హైకోర్టు అసహనం
- అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోవాలని సర్కార్‌కు ఆదేశం



నవతెలంగాణ -హైదరాబాద్ బ్యూరో

ఫార్మాసిటీ భూసేకరణపై హైకోర్టు శుక్రవారం కీలక తీర్పు ఇచ్చింది. యాచారం మండలం మేడిపల్లిలో భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లను రద్దు చేసింది. మేడిపల్లి, కుర్మిద్దలో భూసేకరణ పరిహారం ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. భూసేకరణ విషయంలో అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

"ఫార్మాసిటీ భూసేకరణలో అధికారుల తీరు ఆశ్చర్యంగా ఉంది. రెవెన్యూ శాఖ ప్రత్యేక సీఎస్ ఇచ్చిన మెమోను పక్కన పెట్టారు. కోర్టుల్లో కేసులు దాఖలయ్యాకైనా ఎందుకు తేరుకోవడం లేదు? తప్పులు కప్పిపుచ్చుకునే బదులు సవరించుకుంటే మంచిది. అధికారులు నిజంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారా? ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ విధానాలను కాలరాస్తున్నారా? అనిపిస్తోంది. పిటిషనర్లు లేవనెత్తిన లోపాలను సరిచేసి ఉంటే మూడేళ్లు వృథా అయ్యేది కాదు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని భూసేకరణ మళ్లీ ప్రారంభించాలి. నిర్వాసితులు రెండు వారాల్లో అభ్యంతరాలను తెలిపి భూసేకరణకు సహకరించాలి" అని హైకోర్టు తీర్పు వెలువరించింది.

SUPRA TRENDS LIMITED
CIN:L17121TG1987PLC007120
Registered Office: 112, A BLOCK, PARAGON VENKATADRI APTS, 3-4-812, BARKATPURA, HYDERABAD TG 500027 IN
30.06.2023తో ముగిసిన మొదటి త్రైమాసికానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	0.00	0.00	0.00	0.00
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(0.65)	(6.81)	(0.01)	(6.81)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(0.65)	(6.81)	(0.01)	(6.81)
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(0.65)	(6.81)	(0.01)	(6.81)
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైజింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(0.65)	(6.81)	(0.01)	(6.81)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం వాటా (ఈక్విటీ వాటాకు రూ. 10/-చొప్పున)	50.00	50.00	50.00	50.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	(100.17)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (వార్షికం కానివి)- ఎ) బేసిక్:	(0.13)	(1.36)	-	(1.36)
	బి) డైల్యూటెడ్:	(0.13)	(1.36)	-	(1.36)

గమనిక:
1) కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) (అమెండ్‌మెంట్) రూల్స్, 2016చే సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) క్రింద గుర్తించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి కంపెనీ యొక్క ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
2) 30.06.2023తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 4 ఆగస్టు, 2023న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. తదుపరిగా, ఈ స్టాండ్‌అలోన్ ఆర్థికఫలితాలు కంపెనీ చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నవి వారు దానిపై అన్‌క్వాలిఫైడ్ రిపోర్టును జారీచేశారు.
3) కంపెనీ సింగిల్ సెగ్మెంట్స్ నిర్వహిస్తున్నది మరియు ఫలితాలు సింగిల్ సెగ్మెంట్స్‌కు సంబంధించినవి. గత సంవత్సరం/ కాలవ్యవధిలోని అంకెలు పోల్చుట నిమిత్తం అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి.

సుప్రా ట్రెండ్స్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
సం/-
ఎంవిఆర్ సునీల్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:03597178
ప్రదేశం: హైదరాబాద్
తేది:04-08-2023

MOLD-TEK PACKAGING LIMITED
Registered Office: Plot No. 700, Door No. 8-2-293/82/A/700 Road No. 36, Jubilee Hills, Hyderabad, Telangana - 500033.
CIN No: L21022TG1997PLC026542
30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30/06/2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31/03/2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30/06/2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31/03/2023 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	18654.71	18552.75	20796.35	73130.11
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	2476.18	2691.72	2915.67	10272.34
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)	2476.18	2691.72	2915.67	10272.34
పన్ను తరువాత ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం)	1873.24	2299.51	2170.83	8043.08
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	2949.48	4201.98	2433.90	11080.68
ఈక్విటీ వాటా మూలధనం	1658.38	1658.38	1656.18	1658.38
వాటా ఒక్కింటికి రాబడి-బేసిక్ (ముఖ విలువ రూ.5/-) చొప్పున) (వార్షికంకానివి)	5.65	6.94	6.69	24.40
వాటా ఒక్కింటికి రాబడి-డైల్యూటెడ్ (ముఖ విలువ రూ.5/-) చొప్పున) (వార్షికం కానివి)	5.64	6.93	6.68	24.37

గమనికలు:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్: (www.bseindia.com మరియు www.nseindia.com)పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.moldtekgroup.com) పై అందుబాటులో ఉంటాయి.

For Mold-Tek Packaging Limited
సం/- జె. లక్ష్మణ రావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00649702
ప్రదేశం: హైదరాబాద్
తేది: 04-08-2023

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద
సిపి(సిఎఎ) నెం.32/230/హెచ్‌డిబి/2023
దీనితో పాటుగా కనెక్టెడ్
సిఎ(సిఎఎ) నెం.7/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230 మరియు 232 విషయంలో
మరియు
సంబంధిత యాక్ట్‌లో వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా
మరియు
స్కీమ్ ఆఫ్ డీమెర్జర్ అరేంజ్‌మెంట్ విషయంలో
ఇరువురి మధ్య
మెసర్స్ సిల్పా హెరామ్బ అండ్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ)
మరియు
మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ1)
మరియు
మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ2)
మరియు
మెసర్స్ సిల్పా-సి మరియు కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ3)
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు

మెసర్స్ సిల్పా హెరామ్బ అండ్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది.దీని యొక్క సిఐఎన్: యు45201టిజి2001పిటిసి036193, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 6-3-901/1, అహ్మద్ కాంప్లెక్స్, ఫ్లాట్ నెం.101, టివి ఆఫీస్ ఎదురుగా, ఆర్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ,ఇండియా. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి ప్రతాప రెడ్డి (డిఐఎన్: 01070287) ఇ-మెయిల్: spr1965@gmail.com, ఫోన్: 040-27561222 ....పిటిషనర్ / డీమెర్జ్‌డ్ కంపెనీ

మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది,దీని యొక్క సిఐఎన్: యు70109టిజి2022పిటిసి162395, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డోర్ నెం.5-86/46, ఫ్లాట్ నెం.46, బిఎస్ఆర్ హిల్స్ ఎదురుగా, రోడ్ నెం.45, జూబ్లీహిల్స్, నందిహిల్స్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500033, ఇండియా. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి ప్రతాప రెడ్డి (డిఐఎన్: 01070287) ఇ-మెయిల్: spr1965@gmail.com, ఫోన్: 040-27561222 ....పిటిషనర్ / రిజల్టింగ్ కంపెనీ1

మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది,దీని యొక్క సిఐఎన్: యు70109టిజి2022పిటిసి166436, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.57, సర్వే నెం.41, మూడో అంతస్తు, ఫేజ్-1, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి-500081, తెలంగాణ, ఇండియా. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి రవిచంద్ర కిషోర్ రెడ్డి (డిఐఎన్: 01722891) ఇ-మెయిల్: scmohanreddy@outlook.com, ఫోన్: 040-27561222 ....పిటిషనర్ / రిజల్టింగ్ కంపెనీ2

మెసర్స్ సిల్పా-సి అండ్ కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది,దీని యొక్క సిఐఎన్: యు70109టిజి2022పిటిసి162394, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డోర్ నెం.6-3-347/9/ఎస్, మూడో అంతస్తు, ఎస్‌వి ప్లాజా, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి కార్తిక్ రెడ్డి (డిఐఎన్: 06480699) ఇ-మెయిల్: karthiksvkr@gmail.com, ఫోన్: 040-66627033. ....పిటిషనర్ / రిజల్టింగ్ కంపెనీ3


కంపెనీలు (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్) రూల్స్, 2016లోని రూల్ 16 ప్రకారం పిటిషన్ విచారణకు సంబంధించిన నోటీసు

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 ప్రకారం మెసర్స్ సిల్పా హెరామ్బ అండ్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ), మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ1), మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ2) మరియు మెసర్స్ సిల్పా-సి అండ్ కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ3) వారు గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి స్కీమ్ ఆఫ్ డీమెర్జ్‌మెంట్ మంజూరు నిమిత్తం మరియు అరేంజ్‌మెంట్ కోసం మెసర్స్ సిల్పా హెరామ్బ అండ్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ) వారు మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ1), మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ2) మరియు మెసర్స్ సిల్పా-సి అండ్ కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ3) మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లతో కలిసి ఉమ్మడి పిటిషన్‌ను దాఖలు చేశారు. సదరు కంపెనీ పిటిషన్ గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్ వద్ద తేది:25-07-2023న రిజిస్టర్ చేయబడింది మరియు 26-07-2023 తేదీన గౌరవ ట్రిబ్యునల్ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు సంబంధిత జాయింట్ పిటిషన్‌పై గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు 20-09-2023 తేదీన విచారణ చేపట్టనున్నారు. పైన పేర్కొన్న కంపెనీ పిటిషన్‌ను ఎవరైనా వ్యక్తులు సమర్థించినట్టయితే/ వ్యతిరేకిస్తున్నట్లయితే వారంతా పిటిషనర్ తరఫు న్యాయవాదికి, వారి యొక్క అసక్తిని వ్యక్తపరుస్తూ, అతను/ఆమె/ వారి యొక్క న్యాయవాది ద్వారా సంతకం చేసిన కాపీని, పేరు మరియు పూర్తి చిరునామాతో పాటుగా పిటిషన్ విచారణ తేదీ కంటే కనీసం రెండు రోజులు ముందుగా (అనగా 18-09-2023 తేదీన లేదా అంతకంటే ముందుగా) దిగువ పేర్కొన్న పిటిషనర్ తరఫు న్యాయవాదికి చేరేలా పంపించాలి. ఒకవేళ పిటిషన్‌ను అతను/ఆమె వ్యతిరేకిస్తున్నట్లయితే, ఏ కారణాల చేత వ్యతిరేకిస్తున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో నోటీసు కాపీతో పాటుగా జతచేయాలి. పిటిషన్ కాపీని పొందాలనుకునే వారు దిగువ సంతకందారు కార్యాలయంలో నిర్దిష్ట రుసుమును చెల్లించి పొందవచ్చును.

ఎం.రమణారెడ్డి
ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీ
పిటిషనర్ కంపెనీల తరఫు కౌన్సిల్
నిర్మల్ టవర్స్ 200, ఫ్లాట్ నెం.403, సాయిబాబా టెంపుల్ ఎదురుగా, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082.
తేది:04-08-2023
ప్రదేశం: హైదరాబాద్

పదేండ్లలో వైద్య రంగానికి రూ.73 వేల కోట్లు

- మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్లలో వైద్యరంగానికి రూ.73 వేల కోట్లు కేటాయించినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. ఈ ఒక్క ఏడాదే రూ.12 వేల కోట్లకుపైగా కేటాయించామని గుర్తుచేశారు. అసెంబ్లీలో వైద్యారోగ్య శాఖపై జరిగిన స్వల్పకాలిక చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వైద్యారోగ్య శాఖపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఐదేండ్లలో రెండుసార్లు కరోనా రావడంతో అనుకున్న ప్రణాళికలు అతలాకుతలమయ్యాయని తెలిపారు. విద్యా వైద్యంపై ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. 2013-14లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యారోగ్య శాఖకు రూ.2,706 కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయించిందని వెల్లడించారు. అయితే తాము ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.12,364 కోట్ల నిధులు కేటాయించామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అందించగలుగుతున్నామని వెల్లడించారు. గతంలో మాదిరిగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు తీవ్రంగా లేవని చెప్పారు. పల్లెప్రగతి, పట్టణప్రగతి వల్ల పారిశుద్ధ్యం మెరుగుపడిందన్నారు. పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానల పేరుతో ప్రాథమిక దశ నుంచి వైద్యం అందిస్తున్నామని చెప్పారు.

సెకెండ్ ఏఎన్ఎంలకు జీతాలు పెంచే ప్రయత్నం

రాష్ట్రంలో సెకెండ్ ఏఎన్ఎంలకు జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని మంత్రి హరీశ్ రావు తెలిపారు. రెండో ఏఎన్ఎంల జీతాలు 2014 ముందు రూ.8,800 ఉంటే ప్రస్తుతం వారికి రూ.27,300 వేతనం ఇస్తున్నట్టు చెప్పారు. రెండో ఏఎన్ఎంలకు గుజరాత్‌లో రూ.17 వేలు, మహారాష్ట్రలో రూ.16 వేలు, కర్నాటకలో రూ.12 వేలు ఇస్తున్న మంత్రి తెలిపారు.

TCI FINANCE LIMITED
TCI FINANCE LTD. money matters
Regd Office: Plot No 20, Survey No 12, 4th Floor, Kothaguda, Kondapur, Hyderabad - 500081. CIN: L65910TG1973PLC031293, www.tcifl.in
Phone No : 040-71204284 & Fax No : 040-23112318
30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికానికి కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు నివేదిక (రూ. లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30-06-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	0	-	0
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	(28)	(40)	(56)	(251)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(28)	(40)	(56)	(251)
పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కంప్రైజింగ్ లాభం/(నష్టం) మరియు కాలవ్యవధిలో ఇతర సమగ్ర ఆదాయం)	458	(958)	(718)	(1,611)
ఈక్విటీ వాటామూలధనం	1287	1287	1287	1287
రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)				(7,705)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) బేసిక్ :	(0.22)	0.31	(0.44)	(1.95)
డైల్యూటెడ్ :	(0.22)	0.31	(0.44)	(1.95)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) బేసిక్ :	(0.22)	0.31	(0.44)	(1.95)
డైల్యూటెడ్ :	(0.22)	0.31	(0.44)	(1.95)

గమనికలు:
1. పైన తెలిపిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 04 ఆగస్టు, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల చేత ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలుచేయబడిన 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికానికి వివరించిన ఫార్మాట్ యొక్క పై పేర్కొన్న వాటికి సారాంశం. 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి పూర్తి వివరాలు www.tcifl.in, www.bseindia.com & www.nseindia.com వద్ద పెట్టబడిదారుల కొరకు అందుబాటులో ఉంటాయి.
3. చట్టబద్ధమైన ఆడిటర్లు వారి సమీక్ష రిపోర్టులో క్వాలిఫైడ్ కన్‌క్లూజన్‌కు రిఫర్ చేశారు.

For and on behalf of the Board
సం/-
రాజేశ్ కుంద్రా
డైరెక్టర్
(DIN: 08959859)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 04 ఆగస్టు, 2023

దళితబంధు విధివిధానాలు ప్రకటించండి

- లబ్దిదారుల ఎంపిక బాధ్యత కలెక్టర్లకివ్వాలి : మండలిలో కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన దళితబంధు పథకం విధివిధానాలను ప్రకటించాలని కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా కలెక్టర్లకు బాధ్యత అప్పగించాలని సూచించారు. శుక్రవారం శాసనమండలిలో 'రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు సాధించిన ఫలితాలు'అనే అంశంపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు కోసం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.17,700 కోట్లు కేటాయించినా, ఒక్క రూపాయి విడుదల కాలేదని విమర్శించారు. ఆ నిధులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ కేటాయించారని గుర్తు చేశారు. లబ్దిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏ సంక్షేమ పథకానికి దరఖాస్తు చేయాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి కావాలని చెప్పారు. కళ్యాణలక్ష్మి లబ్దిదారులందరికీ కొత్త రేషన్ కార్డులివ్వాలని అన్నారు. గతంలో బీసీ ప్రజాప్రతినిధుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను బహిర్గతం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ఈ ఐదేండ్లలో బీసీ యాక్షన్‌ప్లాన్ ఏమీ లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న బీసీలకు రూ.లక్ష సాయం అందించాలని చెప్పారు. గిరిజన బంధు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నాలుగు లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.12 వేల కోట్లు కేటాయించినా ఒక్క రూపాయి విడుదల కాలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో కాలేజీలు విద్యార్థులకు ధ్రువపత్రాలను ఇవ్వడం లేదని అన్నారు. దీనిపై బీఆర్‌ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి కల్పించుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్ ప్రారంభించారని గుర్తు చేశారు. మొదటి ఏడాది సరిగ్గానే ఫీజు విడుదల చేశారనీ, ఆ తర్వాత సుప్రీంను ఆశ్రయించి ఫీజులు పొందామని వివరించారు. ఇప్పుడు విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్ ఆగడం లేదనీ, యాజమాన్యాలకు ఇచ్చే ఫీజు విడుదల ఆలస్యమవుతున్నదని చెప్పారు. జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఫీజు బకాయిలున్నాయనీ, వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పూజారుల తరహాలో ఇమామ్, మౌజమ్‌లకూ గౌరవ వేతనం రూ.ఐదు వేల నుంచి రూ.పది వేలకు పెంచాలని కోరారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్చాలన్నారు. బీఆర్‌ఎస్ సభ్యులు ఎంఎస్ ప్రభాకర్‌రావు, ఎల్ రమణ, బస్వరాజు సారయ్య, వాణీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. ఎంఐఎం సభ్యులు మీర్జా రియాజుల్ హసన్ ఎఫెండి, మీర్జా రహమత్ బేగ్ మాట్లాడుతూ షాదీముబారక్ లబ్దిదారుల దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని అన్నారు. అర్హులైన అందరికీ వర్తింపచేయాలని కోరారు.

ప్రీప్రైమరీ తరగతులను ప్రవేశపెడతాం : సత్యవతి రాథోడ్

ప్రీప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పారు. అయితే ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టాలా?, అంగన్‌వాడీల్లో ప్రవేశపెట్టాలా? అన్నది ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. అంగన్‌వాడీలో నమోదైన విద్యార్థులు ప్రాథమిక పాఠశాలల్లో చేరేంత వరకు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ప్రీప్రైమరీ కోసం బ్రిడ్జికోర్సును ప్రవేశపెడతామనీ, అంగన్‌వాడీ టీచర్ లేదంటే ప్రత్యేకంగా టీచర్‌ను నియమిస్తామని వివరించారు. అనాథ పిల్లల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత అన్నారు. వారికి ఇంకో కుటుంబం దొరికే వరకు అండగా ఉంటామని చెప్పారు.

రూ.లక్ష సాయం బీసీ బంధు కాదు : గంగుల

రూ.లక్ష సాయం బీసీ బంధు కాదని ఆ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. చేతివృత్తుల వారికి చేయూతనివ్వడం కోసమే రూ.లక్ష సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వచ్చే ప్రభుత్వం కూడా తమదేననీ, ఇది నిరంతరంగా కొనసాగుతుందని వివరించారు. 5.25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారనీ, వారిలో 4.11 లక్షల మంది అర్హులుగా ఉన్నారని చెప్పారు. రూ.400 కోట్లు విడుదల చేశామనీ, త్వరలోనే చెక్కులు పంపిణీ చేస్తామని అన్నారు. తర్వాత మళ్లీ దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. విద్యాప్రదాత కేసీఆర్ అని అన్నారు. కోకాపేటలో 41 బీసీ కులాలకు ఆత్మగౌరవ భవనాల కోసం 87 ఎకరాలను కేటాయించారని చెప్పారు.

7 ఏండ్లు ఓపిక పడితే అందరికీ దళితబంధు : కొప్పుల

రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలున్నాయని ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అందరికీ ఒకేసారి వర్తింపచేయడం సాధ్యం కాదన్నారు. 65 ఏండ్లు ఇలాంటి పథకం లేకుండా ఉన్నారనీ, ఇంకో ఏడేండ్లు అయితే అందరికీ దళితబంధు అందుతుందని స్పష్టం చేశారు. సమాజంలో గౌరవంగా బతుకుతారని చెప్పారు. మూడెకరాల భూమి కొనుగోలుకు ప్రయత్నించినా భూమి అందుబాటులో లేదని అన్నారు. ఉన్నా రూ.25 లక్షల నుంచి రూ.కోటి వరకు ధర ఉందన్నారు. ఇప్పటి వరకు రూ.7,600 కోట్లతో 6,998 కుటుంబాలకు 17,097 ఎకరాలను పంపిణీ చేశామని వివరించారు. మూడెకరాల భూమికి ప్రత్యామ్నాయంగానే దళితబంధును ప్రవేశపెట్టామని చెప్పారు.

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, ప్లాట్ నెం.12, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్,నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032.
రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, చాక్లి సర్కిల్, ఓల్డ్ పాద్రా రోడ్డు, వడోదర-390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబయి-400 051.

భౌతిక స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్-8(1) ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద (ఇప్పటి నుంచి సంబంధిత "యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో (ఇప్పటి నుంచి సంబంధిత "రూల్స్") ప్రకారం నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయిలను చెల్లించాలని కోరుతూ సెక్షన్ 13(2) ప్రకారం 16,ఆగస్టు,2021 తేదీన రుణగ్రహీతకు డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది. రుణగ్రహీత: (శ్రీ దుర్గా గోల్డ్ అండ్ సిల్వర్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్నవారు : శ్రీ కునాల్ గుప్తా, కార్యాలయం చిరునామా: ఇంటి నెం.7-2-697, షాపు నెం.4, గ్రౌండ్ అండ్ ఫస్ట్ ఫ్లోర్, పాట్ మార్కెట్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎదురుగా, ఆర్పి రోడ్డు, సికింద్రాబాద్-500 003. తనఖాపెట్టినవారు మరియు హామీదారుడు: శ్రీ నితిన్ కుమార్ అగర్వాల్, నివాసం చిరునామా: ఇంటి నెం.5-9-122/ఎ/1/31,ఫ్లాట్ నెం.31, మహేశ్వరి రెసిడెన్సీ, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029 మరియు హామీదారులు: దుర్గా అగర్వాల్, నివాసం చిరునామా: ఇంటి నెం.21-2-578& 579, ఉర్దూ షరీఫ్, పాట్ మార్కెట్, చార్మినార్, హైదరాబాద్-500002, శ్రీ కునాల్ గుప్తా, నివాసం: ఇంటి నెం.21-2-578& 579, ఉర్దూ షరీఫ్, పాట్ మార్కెట్, చార్మినార్, హైదరాబాద్-500062 మరియు మెసర్స్ శ్రీ భాగ్యలక్ష్మి జ్యుయలర్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్నవారు: దుర్గా అగర్వాల్, కార్యాలయం చిరునామా: ఇంటి నెం.4-1-158, మొదటి అంతస్తు, డీసెంట్ కాంప్లెక్స్, ట్రూప్ బజార్, హైదరాబాద్, తెలంగాణ-500 001 వారికి నోటీసులో పేర్కొన్న బకాయి ఉన్న మొత్తం రూ.6,02,92,259.33 (రూపాయలు ఆరు కోట్ల రెండు లక్షల తొంభై రెండు వేల రెండు వందల యాభై తొమ్మిది మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే) తేది:30,జులై,2021 నాటికి బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ మరియు చార్జీలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. డిమాండ్ నోటీసు ప్రకటనను నవతెలంగాణ, హైదరాబాద్ ఎడిషన్‌లో మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్‌లో 26,ఆగస్టు,2021 తేదీన ప్రచురించడం జరిగింది.

రుణగ్రహీత, తనఖాపెట్టినవారు, హామీదారులు పొందిన బకాయి మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతకు, తనఖాపెట్టినవారికి, హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న షెడ్యూల్-ఎ లో పేర్కొన్న ఆస్తిని సంబంధిత యాక్ట్‌లోని సెక్షన్ 13(4)తో పాటు చదవదగిన సెక్షన్ 14 మరియు సంబంధిత రూల్స్‌లోని రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని 31,జులై,2023 తేదీన తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

పైన పేర్కొన్న రుణగ్రహీత, తనఖాపెట్టినవారు, హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న షెడ్యూల్-ఎ లో పొందుపర్చిన ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించవద్దు, సదరు ఆస్తి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఛార్జీకు లోబడి ఉంటుందని మరియు 3,జులై,2023 తేదీ నాటికి బకాయి ఉన్న రూ.7,75,83,067. 33 (రూపాయలు ఏడు కోట్ల డెబ్బై ఐదు లక్షల ఎనభై మూడు వేల అరవై ఏడు మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే) వడ్డీ మరియు చార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఇంకనూ తమరికి తెలియజేయునది ఏమనగా తనఖా పెట్టినవారైనా మెసర్స్ శ్రీ భాగ్యలక్ష్మి జ్యుయలర్స్ సంస్థకు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నుంచి దిగువ పేర్కొన్న ఆస్తికి సంబంధించి తనఖా పెట్టిన ఆస్తికి సంబంధించి సెక్యూరిటీ సౌకర్యాలు కల్పించబడినవి.

రుణగ్రహీత/తనఖాపెట్టినవారు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును.

షెడ్యూల్-ఎ
తనఖాపెట్టినవారి యొక్క స్థిరాస్తి యొక్క వివరాలు:

ఆస్తికి సంబంధించి మున్సిపల్ నెంబర్లు 8-2-293/82/జెఐఐఐ/443/ఎ/14, 8-2-293/82/జెఐఐఐ/443/ఎ14/101, 293/82/జెఐఐఐ/443/ఎ14/102& 293/82/జెఐఐఐ/443/ఎ14/103, రోడ్ నెం.86, ప్లాట్ నెం.443/ఎ/14, స్టిల్ట్ (పార్కింగ్),గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండో అంతస్తు, ప్లాట్ నెం.403/1 (పాత) మరియు 120(న్యూ), షేక్‌పేట్ గ్రామం మరియు 102/1, హకీమ్‌పేట్, మొత్తం విస్తీర్ణం 1163 చ.గ. లేదా 975చ.మీ.కు తత్సమానం, జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు:
ఉత్తరం: ప్లాట్ నెం.443-ఎ15
దక్షిణం: 60'అడుగుల వెడల్పు రోడ్డు నెం.86
తూర్పు: 60'అడుగుల వెడల్పు రోడ్డు నెం.86
పడమర: ప్లాట్ నెం.443-ఎ31
భవనాలు మరియు నిర్మాణాలను కలుపుకొని, ఫిక్చర్స్ మరియు ప్లాంట్ అండ్ మెషినరీతో కలుపుకొని భూమికి అటాచ్ చేయబడింది మరియు భూమికి వర్తమానంలో మరియు భవిష్యత్‌లో పేర్కొనబడింది.
ది జులై 31, 2023 నాడు పైన ఉదహరించిన షెడ్యూలు ఆస్తిలో 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.201 మినహా మొత్తం ఆస్తిని తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది. సదరు ఫ్లాట్ నెం. 201 యొక్క సరిహద్దులు : తూర్పు: కారిడార్ మరియు మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం:ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై

తేది: 31 జులై, 2023
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద
సిపి(సిఎఎ) నెం.33/230/హెచ్‌డిబి/2023
దీనితో పాటుగా కనెక్టెడ్
సిఎ(సిఎఎ) నెం.25/230/హెచ్‌డిబి/2023
కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 230 మరియు 232 విషయంలో
మరియు
సంబంధిత యాక్ట్‌లో వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా
మరియు
స్కీమ్ ఆఫ్ డీమెర్జర్ అరేంజ్‌మెంట్ విషయంలో
ఇరువురి మధ్య
మెసర్స్ సిల్పా రియల్ ఎస్టేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ)
మరియు
మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ1)
మరియు
మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ2)
మరియు
మెసర్స్ సిల్పా-సి అండ్ కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ3)
మరియు
వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లు

మెసర్స్ సిల్పా రియల్ ఎస్టేట్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,1956లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది,దీని యొక్క సిఐఎన్: యు70100టిజి2001పిటిసి036162, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: 6-3-347/9/ఎస్, ఎస్‌వి ప్లాజా, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి ప్రతాప రెడ్డి (డిఐఎన్: 01070287) ఇ-మెయిల్: spr1965@gmail.com, ఫోన్: 040-27561222 ....పిటిషనర్ / డీమెర్జ్‌డ్ కంపెనీ

మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది,దీని యొక్క సిఐఎన్: యు70109టిజి2022పిటిసి162395, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డోర్ నెం.5-86/46, ఫ్లాట్ నెం.46, బిఎస్ఆర్ హిల్స్ ఎదురుగా, రోడ్ నెం.45, జూబ్లీహిల్స్, నందిహిల్స్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500033, ఇండియా. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి ప్రతాప రెడ్డి (డిఐఎన్: 01070287) ఇ-మెయిల్: spr1965@gmail.com, ఫోన్: 040-27561222 ...పిటిషనర్ / రిజల్టింగ్ కంపెనీ1

మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది,దీని యొక్క సిఐఎన్: యు70109టిజి2022పిటిసి166436, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.57, సర్వే నెం.41, మూడో అంతస్తు, ఫేజ్-1, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి-500081, తెలంగాణ, ఇండియా. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి రవిచంద్ర కిషోర్ రెడ్డి (డిఐఎన్: 01722891) ఇ-మెయిల్: scmohanreddy@outlook.com, ఫోన్: 040-27561222 ...పిటిషనర్ / రిజల్టింగ్ కంపెనీ2

మెసర్స్ సిల్పా-సి అండ్ కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్, కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క వ్యవస్థాపన జరిగింది,దీని యొక్క సిఐఎన్: యు70109టిజి2022పిటిసి162394, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డోర్ నెం.6-3-347/9/ఎస్, మూడో అంతస్తు, ఎస్‌వి ప్లాజా, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ. దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్: సింగారెడ్డి కార్తిక్ రెడ్డి (డిఐఎన్: 06480699) ఇ-మెయిల్: karthiksvkr@gmail.com, ఫోన్: 040-66627033. ...పిటిషనర్ / రిజల్టింగ్ కంపెనీ3

కంపెనీలు (కాంప్రమైజెస్, అరేంజ్‌మెంట్స్ అండ్ అమాల్గమేషన్) రూల్స్, 2016లోని రూల్ 16 ప్రకారం పిటిషన్ విచారణకు సంబంధించిన నోటీసు

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్స్ 230 నుంచి 232 ప్రకారం మెసర్స్ సిల్పా రియల్ ఎస్టేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ), మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ1), మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ2) మరియు మెసర్స్ సిల్పా-సి అండ్ కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ3) వారు గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి స్కీమ్ ఆఫ్ డీమెర్జ్‌మెంట్ మంజూరు నిమిత్తం మరియు అరేంజ్‌మెంట్ కోసం మెసర్స్ సిల్పా రియల్ ఎస్టేట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (డీమెర్జ్‌డ్ కంపెనీ) వారు మెసర్స్ సిల్పా కమర్షియల్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ1), మెసర్స్ సిల్పా ప్రైమ్ హైట్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ2) మరియు మెసర్స్ సిల్పా-సి అండ్ కె రియల్ హోల్డింగ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రిజల్టింగ్ కంపెనీ3) మరియు వారి యొక్క సంబంధిత వాటాదారులు మరియు క్రెడిటార్లతో కలిసి ఉమ్మడి పిటిషన్‌ను దాఖలు చేశారు. సదరు కంపెనీ పిటిషన్ గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్ వద్ద తేది:25-07-2023న రిజిస్టర్ చేయబడింది మరియు 26-07-2023 తేదీన గౌరవ ట్రిబ్యునల్ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు సంబంధిత జాయింట్ పిటిషన్‌పై గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు 20-09-2023 తేదీన విచారణ చేపట్టనున్నారు. పైన పేర్కొన్న కంపెనీ పిటిషన్‌ను ఎవరైనా వ్యక్తులు సమర్థించినట్టయితే/ వ్యతిరేకిస్తున్నట్లయితే వారంతా పిటిషనర్ తరఫు న్యాయవాదికి, వారి యొక్క అసక్తిని వ్యక్తపరుస్తూ, అతను/ఆమె/ వారి యొక్క న్యాయవాది ద్వారా సంతకం చేసిన కాపీని, పేరు మరియు పూర్తి చిరునామాతో పాటుగా పిటిషన్ విచారణ తేదీ కంటే కనీసం రెండు రోజులు ముందుగా (అనగా 18-09-2023 తేదీన లేదా అంతకంటే ముందుగా) దిగువ పేర్కొన్న పిటిషనర్ తరఫు న్యాయవాదికి చేరేలా పంపించాలి. ఒకవేళ పిటిషన్‌ను అతను/ఆమె వ్యతిరేకిస్తున్నట్లయితే, ఏ కారణాల చేత వ్యతిరేకిస్తున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ రూపంలో నోటీసు కాపీతో పాటుగా జతచేయాలి. పిటిషన్ కాపీని పొందాలనుకునే వారు దిగువ సంతకందారు కార్యాలయంలో నిర్దిష్ట రుసుమును చెల్లించి పొందవచ్చును.

ఎం.రమణారెడ్డి
ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రెటరీ
పిటిషనర్ కంపెనీల తరఫు కౌన్సిల్
నిర్మల్ టవర్స్ 200, ఫ్లాట్ నెం.403, సాయిబాబా టెంపుల్ ఎదురుగా, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082.
తేది:04-08-2023
ప్రదేశం: హైదరాబాద్





మణిపూర్ మంటలతో చలి కాచుకుంటున్నారు

• కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం • ఐటీ ఉద్యోగాల్లో తెలంగాణే మేటీ • అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సమాధానం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

మతం పేరిట మంటలు పెట్టి.. గురుగ్రామ్ లాంటి గొప్ప ఐటీ సెంటర్‌ను నాశనం చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో మతాల పంచాయితీ లేదు, కులాల మధ్య కొట్లాట లేదని స్పష్టం చేశారు. దక్షత కలిగిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ ఉండటం వల్లే అభివద్ధిలో దూసుకుపోతున్నాం. దేశంలో ఉన్న ఐటీ పురోగతితో పోలిస్తే.. మన ఐటీ నాలుగు రెట్లు అధికంగా ఉందని వ్యాఖ్యానించారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఐటీ పురోభివృద్ధిపై సభ్యులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, నోముల భగత్, బిగాల గణేష్, అక్బరుద్దీన్ ఒవైసీ అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. హైదరాబాద్‌లో ఐటీని తామే అభివద్ధి చేశామని కొంతమంది చెప్పుకుంటారు. కానీ మేం అలా కాదు. ఇక్కడ 1987లోనే తొలిసారిగా ఐటీ కంపెనీ ప్రారంభమైంది. బేగంపేటలోని ఇంటర్ గ్రాఫ్ సంస్థ. అది మొట్టమొదటి ఐటీ భవనం. 1987 నుంచి 2014 వరకు అంటే 27 ఏండ్లలో రాష్ట్ర ఐటీ ఎగుమతులు రూ. 56 వేల కోట్లు ఉంటే.. ఒక్క గతేడాదిలోనే రూ. 57 వేల కోట్లకు చేరుకున్నాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. నిన్న కోకాపేట భూములకు వేలం నిర్వహిస్తే ఎకరం భూమి ధర రూ. 100 కోట్లు పలికింది. కాంగ్రెస్ నాయకులు మాత్రం ఆ కుంభకోణం అని, ఈ లంబకోణం అని, ధరణిలో ఏమో జరిగిపోయిందని పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారు. కానీ ఇవాళ రికార్డులన్నింటిని బద్దలుకొడుతూ అనుమానాలను చెరిపేస్తూ ఒక్కో ఎకరం రూ. 100 కోట్లు పలికే పరిస్థితి వచ్చింది. ఊరికేనే డైలాగులు కొడితేనో, బయటపోయి ధర్నాలు చేస్తేనో ఇలాంటివి జరగవు. రాష్ట్రంలో అద్భుతమైన పురోగతి జరుగుతున్నది. దీనికి రెండు కీలకమైన అంశాలు అవసరం. అవి స్టేబుల్ గవర్నమెంట్, ఏబుల్ లీడర్‌షిప్. నిజంగా చెప్పాలంటే కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష. ఇవాళ హర్యానాలో ఏంజరుగుతున్నది.. గురుగ్రామ్ గొప్ప ఐటీ సెంటర్.. దాన్ని అక్కడున్న వారు నాశనం చేస్తున్నారు. అక్కడ కూడా పనికిమాలిన మతం పేరు మీద పంచాయితీలు పెట్టి.. గబ్బులేపి ఉన్నవారిని పారిపోయే విధంగా దరిద్రపు కార్యక్రమాలు చేస్తున్నారు. మణిపూర్‌లో ఏం జరుగుతోంది. మతాల పేరు మంటలు సష్టిస్తున్నారు. ఆ మంటలతో చలికాచుకుంటున్నారు. దేశంలోని ఐటీ పురోగతి కంటే.. మన రాష్ట్రంలోని ఐటీ పురోగతి నాలుగు రెట్లు ఎక్కువగా ఉందన్నారు.

కొత్త రాష్ట్రం వచ్చాక ఆరు లక్షలకు పైగా ఐటీ ఉద్యోగాలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమలు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే చాలా నగరాల్లో ఐటీ కంపెనీలు ప్రారంభమయ్యాయని తెలిపారు. పట్టణాలు, నగరాలు ఎదగాలంటే పరిశ్రమలను ఆకర్షించాలి. ప్రతిచోటా అంతర్జాతీయ ప్రమాణాలను తట్టుకొని నిలబడాలి. దేశంలో మొత్తం సష్టించిన సాంకేతిక ఉద్యోగాల్లో 44 శాతం తెలంగాణవే అన్నారు.

30 రోజులు కావాలన్నారు....

శాసనసభలో ప్రతిపక్షాల తీరుపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సెటైర్లు వేశారు. సభ 30 రోజులు నిర్వహించాలని డైలాగులు కొట్టారు..కానీ సభలో 30 నిమిషాలు కూర్చునే ఓపిక లేదు అని బీజేపీ, కాంగ్రెస్ సభ్యులపై కేటీఆర్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై గురువారం బీఏసీ సమావేశం జరిగిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాలు 30 రోజులు జరపాలని బీజేపీ నాయకుడు ఉత్తరం రాశాడు. కాంగ్రెసోళ్లేమో 20 రోజులు జరపాలని డిమాండ్ చేశారు. కానీ ప్రశ్నోత్తరాల సమయంలో మేమందరం ఉన్నాం. కానీ కాంగ్రెస్, బీజేపీల నుంచి ఒకరి చొప్పున మాత్రమే సభలో ఉన్నారు. దీన్ని బట్టి వీరికి ప్రజల మీద ఉన్న చిత్తశుద్ధి, ప్రేమాభిమానాలు తెలుస్తున్నాయి. వీళ్లను ప్రజలు కూడా గమనిస్తున్నారు. వీళ్ల సంగతేందో ప్రజలే చూసుకుంటారని ఆయన వ్యాఖ్యానించారు.

731 గురుకులాల నిర్వహణకు రూ. 13,528 కోట్లు ఖర్చు

తెలంగాణ రాష్ట్రంలో గత ఏనిమిది ఏండ్లలో 731 గురుకుల పాఠశాలలు, కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సీ అభివద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. గురుకులాల నిర్వహణకు రూ. 13,528 కోట్ల 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

ప్రశ్నోత్తరాల సందర్భంగా గురుకుల పాఠశాలల నిర్వహణపై సభ్యులు హరిప్రియనాయక్, రసమయి బాలకిషన్, షకీల్ అహ్మద్ అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈశ్వర్ సమాధానం ఇచ్చారు. గురుకుల విద్యాసంస్థలు సాధించిన విజయాలు దేశానికి గర్వకారణంగా నిలిచాయనడంలో సందేహం లేదన్నారు. ఏ ప్రాంతమైతే విద్యావ్యవస్థలో ఉన్నతంగా ముందుకెళ్తుందో.. ఆ ప్రాంతం అన్ని రంగాల్లో అభివద్ధి సాధిస్తుందని సీఎం కేసీఆర్ నమ్మారు. ఈ క్రమంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గురుకులాలు స్థాపించారు. విద్యకు దూరంగా ఉన్న వీరందరికి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. రాష్ట్రంలో గురుకులాలకు ప్రాధాన్యత పెరిగింది.

1971లో నల్లగొండ జిల్లాలోని సర్వేల్‌లో గురుకుల పాఠశాలను స్థాపించారు. ఆ గురుకులంలో చదువుకున్న వారు ఉన్నత స్థానాలకు ఎదిగారు. గత ప్రభుత్వాలు గురుకులాలు స్థాపించినప్పటికీ, వాటిని అభివద్ధి చేయలేదు. పట్టించుకోలేదు. అందుకే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గురుకులాలకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. 731 గురుకులాలను ప్రారంభించి, సకల సౌకర్యాలు కల్పించారు. పాతవి, కొత్తవి కలిపితే 1022 గురుకుల పాఠశాలలు అద్భుతంగా నిర్వహిస్తున్నాం. పేద విద్యార్థులను దష్టిలో ఉంచుకొని గురుకులాలను ప్రతి సంవత్సరం అప్‌గ్రేడ్ చేస్తున్నాం. డిగ్రీ స్థాయిలో గురుకులాలను స్థాపించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రత్యేక కోర్సులను డిగ్రీ కాలేజీల ద్వారా అందిస్తున్నాం. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వరద సాయం చేయరు...



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లో వరదలు వస్తే వరద సాయం చేయడు.. బురద రాజకీయం మాత్రం పక్కా చేస్తడు అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంలో ఎస్ఆర్‌డీపీ పనుల పురోగతిపై సభ్యులు అరికెపూడి గాంధీ, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, నాగేందర్ అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానమిచ్చారు. ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టు అనేది సీఎం కేసీఆర్ మానస పుత్రిక అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ మహానగరం ఒక విశ్వనగరం కావాలనే పటిష్టమైన ఆలోచనతో సీఎం ఈ ప్రోగ్రాం తీసుకున్నారు. ఎస్ఆర్‌డీపీ మొదటి దశ కింద ఫ్లైఓవర్లు, అండర్ పాస్ వంటి కార్యక్రమాలు 35 పూర్తి చేశాం. ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, మల్కాజ్‌గిరి, ఉప్పల్, రాజేంద్రనగర్‌లో ఎటు వైపు వెళ్లినా ఎస్ఆర్‌డీపీ పనులు జరుగుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం సమర్థతకు మేం పూర్తి చేసిన 35 ప్రాజెక్టులు నిదర్శనం. మోడీ ప్రభుత్వం అసమర్థతకు, చేతకానితనానికి నిదర్శనం ఉప్పల్, అంబర్‌పేట ఫ్లైఓవర్లు. నేను ఉట్టిగనే అభాండాలు వేస్తలేను. ఉప్పల్ ఫ్లైఓవరు మేం నిర్మిస్తామని చెప్పాం. కానీ మేమే కట్టాలి.. ఇది నేషనల్ హైవే అని వాళ్లే తీసుకున్నారు. రూ. 190 కోట్ల ఖర్చుతో పూర్తి చేసి వారి చేతుల్లో పెట్టాం. మంచినీళ్లు, కరెంట్ వంటి సౌకర్యాల కోసం జీహెచ్ఎంసీ రూ.37.86 కోట్లు ఖర్చు పెట్టింది. కానీ ఇక్కడి నుంచి ఎంపీగా కొనసాగుతున్న వ్యక్తి మాత్రం వరదలు వస్తే వరద సాయం చేయడు.. బురద రాజకీయం మాత్రం పక్కా చేస్తడు. ఆయన సొంత నియోజకవర్గంలోని అంబర్‌పేట ఫ్లైఓవర్‌ను పట్టించుకోవడం లేదు. దీని కోసం 262 ప్రాపర్టీలను 149 కోట్ల 90 లక్షల తో పూర్తి చేసి అప్పజెప్పం. కానీ అది కూడా నిర్మించే చేతకాదు. బయట డైలాగులు కొట్టడం కాదు.. ఇక్కడ ఉండి ప్రభుత్వం చెప్పే సమాధానాలు వినే ఓపిక ఉండాలి. చర్చల్లో పాల్గొనే ఓపిక ఉండాలి. మీడియా వద్ద స్టేట్‌మెంట్లు ఇచ్చుడు కాదు.. దీన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారు.

ఎస్ఆర్‌డీపీ రెండో దశ కూడా విజయవంతంగా పూర్తి చేస్తాం. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే..పూర్తి చేసేది మన ప్రభుత్వమే. ఈ విషయంలో ఎవరికి ఆందోళన అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మొత్తం పది ప్రశ్నలకుగాను కేవలం ఐదు ప్రశ్నలపై మాత్రమే చర్చ చోటుచేసుకుంది. మిగతా వాటిని సమాధానం చెప్పినట్టుగా భావించాలని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం తరపు నుంచి ఆయా బిల్లులను మంత్రులు ప్రవేశపెట్టారు. అలాగే స్పీకర్ పలువురు మాజీ ఎమ్మెల్యేలకు సంతాపం ప్రకటించారు. ఖైరతాబాద్‌కు చెంది కె.విజయరామారావు, మెట్‌పల్లి కొమిరెడ్డి రాములు, మక్తల్ కొత్తకోట దయాకర్‌రెడ్డి, దొమ్మాట సోలిపేట రామచంద్రారెడ్డి, ఆదిలాబాద్ చిల్కూరి రామచంద్రారెడ్డికి సభలో సంతాపం తెలియజేశారు.

ఆరోగ్యలక్ష్మిలో కోటి 93 లక్షల మందికి లబ్ది: మంత్రి కొప్పుల



రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ఆరోగ్యలక్ష్మి పథకం అద్భుతంగా అమలవుతున్నదని రాష్ట్ర ఎస్సీ అభివద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రశ్నోత్తరాల సంద ర్భంగా ఆరోగ్యలక్ష్మీ పథకం అమలుపై సభ్యులు పద్మా దేవేం దర్‌రెడ్డి, హరిప్రియనాయక్, రాజేందర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధామిచ్చారు. ఈపథకంతో కోటి 93 లక్షల 60 వేల 944 మంది లబ్ధి పొందుతున్నారన్నారు. మాతా శిశు మరణాలను తగ్గించడమేగాక మందులు అందించి రక్తహీనతను నివారిస్తున్నాం. అంగన్‌వాడీల ద్వారా ఈ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు.

మద్యం కోసం దారుణం

• కొడవలితో తల్లిని కొట్టి చంపిన కొడుకు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మద్యం డబ్బుల కోసం కుమారుడు క్రూరంగా మారాడు. డబ్బులు ఇవ్వడం లేదంటూ కోపంతో తల్లిని కొడవలితో నరికి చంపిన సంఘటన మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం తొగిటలో శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొగిట గ్రామానికి చెందిన పుష్టి నర్సమ్మ(45) వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఆమెకు ఇద్దరు పిల్లలు.. భాను ప్రసాద్, బాలు ఉన్నారు. కాగా, భాను ప్రసాద్ గురువారం రాత్రి మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వాలని తల్లిని కోరాడు. ప్రతిసారి డబ్బుల కోసం వేధిస్తుండటంతో ఇవ్వడానికి నిరాకరించింది. తల్లీ కొడుకుల మధ్య గొడవ జరిగింది. దాంతో కోపోద్రిక్తుడైన భానుప్రసాద్ తల్లిపై కొడవలితో దాడి చేశాడు. తీవ్ర గాయాలైన ఆమె రక్తపు మడుగులో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న హవేలిఘనపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, ఐదేండ్ల కిందట భానుప్రసాద్‌తో కలిసి నర్సమ్మ తన తల్లి బాలమణిని ఆస్తికోసం దాబా పైనుంచి తోసేసి హత్య చేసిన కేసులో జైలుకెళ్లి బయటకు వచ్చారు. ఇప్పుడు కుమారుడు మద్యం కోసం తల్లిని చంపడంపై స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

విద్యార్థిని మానస మృతిపై విచారణ జరపాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రీచైతన్య కాలేజీలో కూకట్‌పల్లి బ్రాంచ్‌లో చదువుతున్న విద్యార్థిని మానస అనుమానాస్పద మరణం పట్ల విచారణ జరపాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మామిడికాయల పరశురాం, ప్రధాన కార్యదర్శి ఇడంపాక విజయ్‌కన్నా డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మహత్యలకు నిలయాలుగా మారిన కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున ఆందోళనా కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

క్రెడాయ్ తెలంగాణ నూతన కార్యవర్గం ఎన్నిక



హైదరాబాద్ : కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తెలంగాణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అదే విధంగా యూత్ వింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు 2023 నుంచి 2025 వరకు ప్రాతినిధ్యం వహించనున్నాయి. క్రెడాయ్ తెలంగాణ ఛైర్మన్‌గా డి మురళీ కృష్ణా రెడ్డి, అధ్యక్షుడిగా ఇ ప్రేంసాగర్ రెడ్డి, ప్రెసిడెంట్-ఎలక్ట్‌గా కె ఇంద్రసేనారెడ్డి, సెక్రటరీగా జి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బి పాండురంగారెడ్డి, పురుషోత్తం రెడ్డి, గుర్రం నర్సింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా జగన్ మోహన్ చిన్నాల, జాయింట్ సెక్రటరీలుగా వై వెంకటేశ్వర్ రావు, బండారి ప్రసాద్, చేతి రామారావు, ఎం ఆనంద్ రెడ్డి ఎన్నికయ్యారు. క్రెడాయ్ యూత్ వింగ్ తెలంగాణ కో ఆర్డినేటర్‌గా సి సంకీర్త్ ఆదిత్య రెడ్డి, కార్యదర్శిగా రోహిత్ అశ్రిత్ బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి తమ బృందం తోడ్పాటునందించనుందని ఆ వర్గాలు తెలిపాయి.

ముస్లిం మైనారిటీ సంఘం మండలాధ్యక్షుడిగా ఎండీ రషీద్..



నవతెలంగాణ-హైదరాబాద్

వెల్దండ మండల ముస్లిం మైనారిటీ సంఘం మండలాధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన ఎండీ రషీద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెల్దండ మండల కేంద్రంలోని మసీదులో శుక్రవారం మండల ముస్లిం సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులుగా నిజామోద్దీన్ , వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాజోద్దీన్ , ప్రధాన కార్యదర్శి అల్లాజి , కార్యదర్శి అలీలోద్దీన్ , సలదారులుగా , సాధిక్ , అలీతో పాటు కార్యవర్గ సభ్యులగా సద్దాం , గఫూర్ సబ్ , సర్దార్, వాజీర్ , జిలానీ , యూసఫ్ , అజ్జును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధగా మండల యువజన కమిటీని కమిటీ అధ్యక్షునిగా లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జహంగీర్ , మన్సూర్ , అస్లాం, షకీల్ , అఫ్రోజ్, దస్తగిరి , ఇమ్రాన్, అష్రఫ్ , ఉమర్ , రషీద్, సద్దాం లను కార్య వర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష , ఉపాధ్యక్షుల తోపాటు సభ్యులను కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతూ..ముస్లిం మైనారిటీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ విద్యారంగంలోనే అంతరాలు

సర్కారు బడుల్లోనూ గురుకులాల తరహాలో నాణ్యమైన విద్యనందించాలి : మండలిలో నర్సిరెడ్డి డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ప్రభుత్వ విద్యారంగంలోనే అంతరాలు కొనసాగుతున్నాయనీ, ఇది సరైంది కాదని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదనీ, ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాసిరకమైన విద్య అందుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాల తరహాలో సర్కారు బడుల్లోనూ నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పుడే పేద విద్యార్థులు సమానమైన విద్యను పొందుతారని చెప్పారు. శుక్రవారం శాసనమండలిలో 'రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు సాధించిన ఫలితాలు'అనే అంశంపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకటి నుంచి పదో తరగతి వరకు 60 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఇందులో ఎస్సీ విద్యార్థులు 10.75 లక్షల మంది ఉన్నారని వివరించారు. 1.28 లక్షల మంది ఎస్సీ గురుకులాల్లో, 3.50 లక్షల మంది ప్రయివేటు బడుల్లో, ఏడు లక్షల మంది ప్రభుత్వ మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. 60 లక్షల మందిలో 30 లక్షల మంది బీసీ విద్యార్థులున్నారని వివరించారు. గురుకులాల్లో కేవలం రూ.1.41 లక్షల మంది చదువుతున్నారని చెప్పారు. ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన, సమానమైన విద్య అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యాసంస్థలను అభివృద్ధి చేయకుండా వారికి నాణ్యమైన విద్య అందే అవకాశం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు.

స్వచ్ఛ కార్మికులను ప్రభుత్వం వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత, పారిశుధ్యం సమస్య, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో 24 లక్షల నుంచి 20 లక్షలకు విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. దీనికి కారణం ఉపాధ్యాయులపై ప్రభుత్వం నెపం నెడుతున్నదని అన్నారు. కానీ అవి వాస్తవం కాదన్నారు. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ-2020)ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఈపీ దేశానికి, రాష్ట్రానికి పనికిరాదన్నారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ, ఒకటి, రెండు తరగతులను అంగన్‌వాడీల్లో చదువు చెప్పాలంటూ ఎన్ఈపీలో కేంద్ర ప్రభుత్వం పొందుపరిచిందని వివరించారు. మూడేండ్లు నిండిన పిల్లలను వారి తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల్లో చేర్పిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల్లేవన్నారు. కేంద్రం నిర్ణయం వల్ల ప్రయివేటు పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరేందుకు దోహదపడుతుందని విమర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలంటూ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరాలని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు. దీంతో విద్యార్థుల ధ్రువపత్రాలను ఇవ్వాలంటూ కాలేజీ యాజమాన్యాలకు చెప్పాల్సి వస్తున్నదని అన్నారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి జోక్యం చేసుకుని ప్రభుత్వం చెప్పాక యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలను ఇవ్వకుండా ఆపే హక్కు లేదన్నారు. నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పేర్లతో సహా వివరాలను పంపిస్తానని సమాధానమిచ్చారు. ధ్రువపత్రాలను ఇవ్వడం లేదు కాబట్టే విద్యార్థులు తమ వద్దకు వస్తున్నారనీ, యాజమాన్యాలకు ఫోన్ చేసి చెప్తున్నామని అన్నారు. ఇవి వాస్తమని చెప్పారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు.

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 50 స్టేషన్ల పునరాభివృద్ధి

• జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్



నవతెలంగాణ-ఓయూ

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 50 స్టేషన్‌ల పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం రైల్వే నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ రైల్వే ఆధునీకరణ వేగంగా ముందుకు సాగుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను తీర్చిదిద్దే పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధాని మోడీ ఆగస్టు 6న అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ పథకం మొదటి దశలో తెలంగాణలో 21 స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌లో 15 స్టేషన్లు, మహారాష్ట్రలో 13 స్టేషన్లు, కర్ణాటకలో 1 స్టేషన్‌కు కలిపి దాదాపు రూ.2.079.29 కోట్లతో రైల్వే మంత్రిత్వ శాఖ రూపొందించిన ఏబీఎస్ఎస్ విధానంలో భాగంగా పనులు జరుగుతాయన్నారు. రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంగా వచ్చే ఆర్థిక సంవత్సరం వరకు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. భారతీయ వైవిధ్యం గొప్పతనాన్ని ప్రదర్శిస్తూ స్టేషన్లలో సౌకర్యాలను మెరుగుపరుస్తామన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో రూపొందించిన ప్రణాళిక ప్రకారం.. అనవసర నిర్మాణాలను తొలగించడం ద్వారా రైల్వే స్టేషన్‌లకు సాఫీగా యాక్సెస్, మెరుగైన లైటింగ్, మెరుగైన సర్క్యులేటింగ్ ప్రాంతం, అప్‌గ్రేడ్ చేసిన పార్కింగ్ స్థలం, దివ్యాంగులకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం ద్వారా పర్యావరణ అనుకూల వంటి సదుపాయాలు, స్టేషన్ డిజైన్‌లాంటివి ఉన్నాయని వివరించారు. ఆధునిక ఆర్కిటెక్చర్, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చెందే ఈ స్టేషన్లు దీర్ఘకాలిక ప్రణాళికపై దృష్టి సారించి నగర-కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు.

పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలి

20 శాతం ఐఆర్ ప్రకటించాలి : తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) కమిటీని వెంటనే నియమించాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. 20 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని కోరింది. తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలగాని సంపత్ కుమారస్వామి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న మూడు డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. 317 జీవో వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. వారికి సాధారణ బదిలీలు చేపట్టాలని కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నామనీ, ఆ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ జి నిర్మల, కోశాధికారి గడ్డం బాలస్వామి, ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎంకె రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐ, ఏఎస్ఐ క్వాలిఫైడ్ అభ్యర్థులను గందరగోళపరుస్తున్న మెసేజ్‌లు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను వారికి వస్తు న్న కొన్ని మెజేజ్‌లు గందరగోళంలో పడేస్తున్నాయి. ఆ మెసేజ్‌లను చది విన అనేక మంది అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నట్టు తెలుస్తున్నది. గత రెండ్రోజులుగా ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు క్వాలిఫై అయిన కొందరు అభ్యర్థులకు టీఎస్ఎల్‌పీఆర్‌బీ తరపున చెప్పబడుతూ కొందకి మెసేజ్‌లు, మరికొందరికి ఈ-మెయిల్స్ వస్తున్నట్టు తెలిసింది. అందులో 'మీరు ఎస్ఐ లేదా ఏఎస్ఐ పోస్టులలో దేనిని కోరుకుంటున్నారో అంగీకారం తెలుపుతూ అధికారిక వెబ్‌సైట్‌లో మీకు కేటాయించిన స్థలంలో వివరాలు తెలపగలరు' అంటూ ఆ మెసేజ్‌లో పేర్కొన్నట్టు సమాచారం. అయితే, ఇప్పటి వరకు ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులలో ఎందరు పోస్టులకు ఎంపికయ్యారో పేర్కొంటూ కటాఫ్ మార్కులతో కూడిన మెరిట్ లిస్టును బోర్డు ప్రకటించలేదు. మరోపక్క, జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ మరికొందరు అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రంలోగా బోర్డు నుంచి పంపబడినట్టుగా చెప్పబడుతున్న ఈ మెసేజ్‌లకు స్పందిస్తూ సదరు అభ్యర్థులు తమ సమ్మతిని తెలియజేయాలని గడువు కూడా విధించినట్టు తెలుస్తున్నది. అయితే, ఈ మెసేజ్ అందుకున్న వారిలో ఇందులో ఎంతవరకు నిజం ఉన్నది అనేది నిర్ధారించుకోవటానికి చాలా మంది అభ్యర్థులు గందరగోళానికి గురవుతుం డగా, ఇలాంటి మెసేజ్ అందుకోని అనేక మంది క్వాలిఫైడ్ అభ్యర్థులు తాము సెలెక్ట్ కాలేదా? అనే ఆందోళనలకు గురవుతున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ మెసేజ్‌లలో నిజమెంత అనేది కనుక్కోవటానికి మీడియా ప్రతినిధులు చేసిన ప్రయత్నాలకు అధికారుల నుంచి ఎలాంటి స్పందనా లభించలేదు.

ఆశాల పారితోషికాన్ని వేతనంగా మార్చండి

• రెండో ఏఎన్ఎమ్‌ల వేతనాలు పెంచండి : గ్యాదరి కిషోర్‌బాబు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు ఇస్తున్న పారితోషికాన్ని వేతనంగా మార్చేలా చూడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్‌బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'రాష్ట్రంలో విద్య ఆరోగ్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వాటి ఫలితాలు' అంశంపై శనివారం అసెంబ్లీలో జరిగిన లఘుచర్చను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్య, ఆరోగ్యరంగాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిని ఆయన వివరించారు. రెండో ఏఎన్ఎమ్‌ల వేతనాన్ని మొదటి ఏఎన్ఎమ్‌ల బేసిక్‌కు సమాంతరంగా పెంచుకొనే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఆపనిచేయాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యరంగాల్ని మరింత బలోపేతం చేయాలని ఇదే అంశంపై మాట్లాడిన ఎంఐఎం శాసన సభాపక్షనేత అక్బరుద్దీన్ చెప్పారు.

ఉర్దూభాషను చిన్నచూపు చూస్తున్నారనీ, ఖాళీలు భర్తీ చేయట్లేదని అన్నారు. బహదూర్‌పురా నియోజకవర్గంలో జూనియర్, డిగ్రీ కాలేజీలు లేవన్నారు. ఏడాదిక్రితం వీటిని ఏర్పాటు చేస్తామని ఇదే అసెంబ్లీలో హామీ ఇచ్చారనీ, ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. పాఠశాలల్లో కరెంటు, మరుగుదొడ్లు, ల్యాబ్‌లు, క్రీడామైదానాలు లేవనీ, వాటిని సమకూర్చాలని కోరారు. ఉస్మానియా, నిజామియా ఆస్పత్రులకు నూతన భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే 50 శాతం మాత్రమే మంజూరీలు చేస్తున్నారనీ, దాన్ని కనీసం 80 శాతానికి పెంచాలని కోరారు.

భోళాశంకర్.. నాకు చాలా ప్రత్యేకమైన సినిమా



తమన్నా

చిరంజీవి నటిస్తున్న మాస్-యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్ ఈనెల 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ తమన్నా మీడియాతో ముచ్చటించారు.

'ఈనెల 10న రజనీకాంత్‌తో చేసిన 'జైలర్', 11న చిరంజీవితో చేసిన ఈ సినిమా.. ఒక రోజు గ్యాప్‌లో రిలీజ్ కావడం చాలా ఆనందంగా ఉంది. రెండు సినిమాలు అన్నీ భాషల్లో థియేట్రికల్ రిలీజ్ అవుతున్నాయి. చిరంజీవి, రజనీకాంత్.. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ స్టార్స్. వారితో కలిసి నటించడంతో నా కల నెరవేరినట్లయింది. 'సైరా'లో చిరంజీవితో డ్యాన్స్ చేసే అవకాశం రాలేదు. కానీ ఈ సినిమాలో ఆయనతో 'మిల్కీ బ్యూటీ..' పాటలో నటించా. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. 'వేదాళం'కు ఈ సినిమా రీమేక్. అయితే మెహర్ రమేష్ చాలా మార్పులు చేశారు. నా పాత్ర కొత్తగా ఉంటుంది. జైలర్ విషయానికి వస్తే.. అందులో స్మాల్ పార్ట్‌లో కనిపిస్తా. క్యారెక్టర్ పరంగా రెండూ డిఫరెంట్ సినిమాలు. ఆడియో పరంగా జైలర్‌లో కావలయ్య పాట చాలా మందికి రీచ్ అయ్యింది. భోళా శంకర్‌లో నాది ఫుల్ లెంత్ రోల్. 'కాళిదాస్' తర్వాత సుశాంత్‌తో మళ్ళీ వర్క్ చేయటం చాలా ఆనందంగా ఉంది. ఇందులో చాలా డిఫరెంట్ రోల్స్‌లో కనిపిస్తాం. ఎలా అంటే, 'కాళిదాస్'లో ప్రేమికులుగా కనిపిస్తే, ఇందులో అక్కా, తమ్ముళ్ళుగా కనిపిస్తాం (నవ్వుతూ). కీర్తి సురేష్‌తో కాంబినేషన్ సీన్స్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. తను ఇంటెన్స్ సీన్స్‌తో పాటు అన్నీ ఎమోషన్స్‌ని సెటిల్డ్ అండ్ బ్యాలెన్స్‌గా చేస్తుంది. ఇందులో అన్నీ ఎలిమెంట్స్ ఉండే కమర్షియల్ సినిమా ఇది. ప్రేక్షకులకు కూడా నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాలోని పాటలన్నీ అద్భుతంగా వచ్చాయి. 'మిల్కీ బ్యూటీ, జామ్ జామ్..' పాటలు నాకు చాలా నచ్చాయి. 'జామ్ జామ్' పాటలో నర్సపల్లి అనే ట్విస్ట్ పెట్టడం పార్టీ సాంగ్‌కి మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మాతలు సినిమాల పట్ల చాలా ప్యాషన్‌తో ఉంటారు. ఈ సంస్థలో గతంలో కూడా పని చేశాను. చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. ఈ సినిమా కోసం ఈ నిర్మాతలు ఎక్కడా రాజీపడలేదు. ప్రస్తుతం తమిళంలో 'అరణం' సినిమా, మలయాళంలో 'బాంద్ర' సినిమా చేశాను. అలాగే హాట్ స్టార్‌లో ఓ వెబ్ సిరీస్ చేస్తున్నా. ఎప్పటికప్పుడు భిన్న పాత్రలతో అలరించాలనేది నా తపన. అందుకే మంచి పాత్రల కోసం ఎదురు చూస్తున్నా' అని చెప్పారు.

ఘనంగా నూతన కార్య వర్గ ప్రమాణ స్వీకారం



2023 - 2025 సంవత్సరాలకు సంబంధించి తెలుగు టెలివిజన్ అండ్ డిజిటల్ మీడియా మ్యూజిషియన్స్ అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ ఎన్నికలలో గెలుపొందిన అధ్యక్షులు యస్.ఎ.ఖుద్దూస్, ప్రధాన కార్యదర్శి డా.జోశ్యభట్ల, కోశాధికారి బి. ఉదయ్ కుమార్‌తోపాటు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఫిలింఛాంబర్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ కుర్మాచలం, నిర్మాతల మండలి కోశాధికారి టి.ప్రసన్నకుమార్, దర్శకులు వై.వి.ఎస్. చౌదరి, టెలివిజన్ వర్కర్స్ ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్ అలాగే టెలివిజన్ వర్కర్స్ ఫెడరేషన్‌లో ఉన్న అన్ని సంఘాల పిఎస్‌టీలు పాల్గొన్నారు.

భిన్న కాన్సెప్ట్‌తో సౌండ్ పార్టీ

ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం. 1గా వి.జె.సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటిస్తున్న నూతన చిత్రం 'సౌండ్ పార్టీ'. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. చిత్రీకరణ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'ఈ చిత్ర టైటిల్, పోస్టర్ ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయి. కాన్సెప్ట్ కూడా ఎంతో ఎంటర్టైనింగ్‌గా ఉండబోతున్నట్లు టైటిల్ చూస్తే అర్థమవుతోంది. ఈ చిత్రం ఘన విజయం సాధించి దర్శక నిర్మాతలకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నా' అని అన్నారు. 'ఇటీవల విడుదల చేసిన టైటిల్‌కు వచ్చిన స్పందనే పోస్టర్‌కు కూడా వస్తోంది. మా యూనిట్ అంతా ఎంతో శ్రమించి అనుకున్న దానికన్నా అద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని నిర్మాత రవి పోలిశెట్టి చెప్పారు.



హీరో వీజే సన్నీ మాట్లాడుతూ, 'మా చిత్ర పోస్టర్‌ని కవిత లాంచ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం' అని చెప్పారు.

దర్శకుడు సంజయ్ శేరి, సమర్పకుడు జయశంకర్ మాట్లాడుతూ, 'మేము ఏ ఉద్దేశ్యంతో టైటిల్ పెట్టామో దానికి రీచ్ అయ్యాము. టైటిల్ విన్న వారంతా కూడా చాలా బావుంది అంటున్నారు. మా నిర్మాతలు ఇచ్చిన సపోర్ట్‌తో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను గ్రాండ్‌గా పిక్చరైజ్ చేశాము' అని తెలిపారు.


పి.వి సింధు ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి నిష్క్రమించింది. తొలి రెండు మ్యాచుల్లో సహచర భారత వర్ధమాన షట్లర్లపై గెలుపొందిన రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్.. క్వార్టర్‌ఫైనల్లో బీవెన్ జాంగ్ చేతిలో పరాజయం పాలైంది. హెచ్.ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్‌లు మెన్స్ సింగిల్స్ సెమీఫైనల్లోకి అడుగుపెట్టారు.

ప్రణయ్ X ప్రియాన్షు

- సెమీస్‌లో ఢీకి రంగం సిద్ధం
- సింధు, శ్రీకాంత్ పరాజయం
- ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్

సిడ్నీ (ఆస్ట్రేలియా)





ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత షట్లర్లు సంచలన ప్రదర్శన నమోదు చేశారు. సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ మరోసారి అత్యుత్తమ ప్రదర్శన చేయగా.. యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ మాజీ వరల్డ్ నం.1కు షాక్ ఇచ్చాడు. వరల్డ్ నం.9 ప్రణయ్ పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో టాప్ సీడ్, వరల్డ్ నం.2 ఆంటోని సినిసుక గింటింగ్‌పై మూడు గేముల మహా పోరులో గెలుపొందాడు. 73 నిమిషాల పాటు సాగిన ఉత్కంఠ పోరులో 16-21, 21-17, 21-14తో హెచ్.ఎస్ ప్రణయ్ అదిరే విజయం నమోదు చేశాడు. మరో మ్యాచ్‌లో ప్రియాన్షు రజావత్ 21-13, 21-8తో కిదాంబి శ్రీకాంత్‌పై గెలుపొందాడు. నేడు జరిగే మెన్స్ సింగిల్స్ సెమీఫైనల్లో హెచ్.ఎస్ ప్రణయ్‌తో ప్రియాన్షు రజావత్ పోటీపడనున్నాడు. ఆల్ ఇండియన్ సెమీఫైనల్ కావటంతో ఆస్ట్రేలియన్ మెన్స్ సింగిల్స్ ఫైనల్లో ఓ భారత షట్లర్ అడుగు పెట్టడం ఖాయమైంది.

సింధు నిష్క్రమణ : బీవెన్ జాంగ్‌తో గత పది మ్యాచుల్లో పి.వి సింధు ఏకంగా ఆరింట విజయాలు సాధించింది. అయినా, శుక్రవారం నాటి క్వార్టర్‌ఫైనల్లో సింధుకు కలిసి రాలేదు. 39 నిమిషాల్లోనే ముగిసిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు 12-21, 17-21తో పరాజయం పాలైంది. రెండు గేముల్లోనూ సింధు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. ఈ ఏడాది 12 బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఈవెంట్లలో సింధు ఏకంగా ఏడింట తొలి రౌండ్లోనే నిష్క్రమించింది. సీజన్లో నాల్గో టోర్నీలో సెమీస్‌కు చేరుకునేందుకు ప్రయత్నించిన సింధుకు బీవెన్ జాంగ్ ఝలక్ ఇచ్చింది. వరుస గేముల్లో గెలుపొంది సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. గాయం నుంచి కోలుకున్న అనంతరం వ్యక్తిగత కోచ్ పార్క్ తే సంగ్ (దక్షిణ కొరియా)తో బంధానికి ముగింపు పలికిన సింధు.. ఇటీవల మొహమ్మద్ హఫీజ్ హషీమ్‌ను నూతన వ్యక్తిగత కోచ్‌గా ఎంచుకుంది. కొత్త కోచ్ శిక్షణ సారథ్యంలో సింధు వరుసగా మూడో టోర్నీలో నిరాశపరిచింది. మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్ మళ్లీ పంజా విసిరాడు. తొలి గేమ్‌ను ఆంటోనికి కోల్పోయినా.. రెండో గేమ్‌లో పుంజుకున్నాడు. 9-9తో ఉత్కంఠగా సాగుతున్న గేమ్‌లో విరామ సమయానికి 11-9తో ముందంజ వేశాడు. 14-9తో దూసుకెళ్లినా.. ఆంటోని 12-15తో అంతరం తగ్గించాడు. రెండో గేమ్‌ను గెల్చుకున్న ప్రణయ్ మ్యాచ్‌ను నిర్ణయాత్మక గేమ్‌కు తీసుకెళ్లాడు. డిసైడర్‌లో ప్రణయ్ 4-0తో దూకుడు చూపించాడు. విరామ సమయానికి 11-7తో ప్రణయ్ ఆధిక్యం నిలుపుకున్నాడు. ద్వితీయార్థంలో 15-8తో దూసుకెళ్లిన ప్రణయ్ అదే జోరులో మూడో గేమ్‌ను, సెమీఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక సహచర భారత షట్లర్, మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్‌పై వర్ధమాన షట్లర్ ప్రియాన్షు రజావత్ అంచనాలకు భిన్నంగా వరుస గేముల్లో గెలుపొందాడు. నేడు ఆల్ ఇండియన్ సెమీస్‌లో ప్రణయ్, ప్రియాన్షు పోటీపడనున్నారు.

కిరాక్ హైదరాబాద్ హ్యాట్రిక్

న్యూఢిల్లీ : కిరాక్ హైదరాబాద్ అదరగొడుతుంది. ప్రొ పంజా లీగ్ (ఆర్మ్ రెజ్లింగ్)లో హ్యాట్రిక్ విజయంతో జోరందుకుంది. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో లూథియాన లయన్స్‌పై కిరాక్ హైదరాబాద్ 18-10తో ఘన విజయం సాధించింది. అండర్ కార్డ్ మ్యాచుల్లో మూడింట గెలుపొందిన కిరాక్ హైదరాబాద్ 3-0తో ఆధిక్యం సొంతం చేసుకోగా.. మెయిన్ కార్డ్‌లోనూ అదే జోరు చూపించింది.



మహిళా ఆర్మ్ రెజ్లర్ కెఎన్ మధుర వరుసగా రెండో మ్యాచ్‌లో డబుల్ ధమాకా అందించింది. అపర్ణపై 10-0తో గెలుపొంది కిరాక్ హైదరాబాద్‌ను రేసులో నిలబెట్టింది. కీలక నిర్ణయాత్మక మ్యాచ్‌లో జగదీశ్ బారు 5-0తో విజయం సాధించాడు. దీంతో కిరాక్ హైదరాబాద్ 18-10తో లూథియాన లయన్స్‌పై గెలుపొందింది.

వర్తమాన క్రికెటర్లకు వేదిక!

ఎంఎస్‌డీసీఏ స్కూల్ ప్రీమియర్ లీగ్‌పై షేక్ రషీద్

నవతెలంగాణ-హైదరాబాద్ : ఎం.ఎస్ ధోని క్రికెట్ అకాడమీ (ఎంఎస్‌డీసీఏ) నిర్వహిస్తున్న స్కూల్ ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) వర్తమాన క్రికెటర్లు సత్తా చాటేందుకు చక్కటి వేదికగా నిలుస్తుందని చెన్నై సూపర్‌కింగ్స్ ఆటగాడు షేక్ రషీద్ అన్నాడు. శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో స్కూల్ ప్రీమియర్ లీగ్ పోస్టర్‌ను షేక్ రషీద్ ఆవిష్కరించాడు. ఎస్‌పీఎల్‌లో ఆడాలనుకునే క్రికెటర్లు ఆగస్టు 17 వరకు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం



ఉంది. ఆగస్టు 20న లీగ్‌లోని ఎనిమిది జట్లకు సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించి ఆటగాళ్లను ఎంపిక చేస్తారు. రిజిస్ట్రేషన్, తదితర వివరాల కోసం 7396386214, 7618703508 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.



వుషు పోటీలకు ఎల్బీ అథ్లెట్లు

నవతెలంగాణ-హైదరాబాద్ : 22వ జాతీయ జూనియర్ వుషు చాంపియన్‌షిప్స్ పోటీలకు ఎల్బీ స్టేడియం వుషు సెంటర్ అథ్లెట్లు తొమ్మిది మంది ఎంపికయ్యారు. రోహిత్ (48 కేజీలు), సయీద్ (48 కేజీలు), సుహాని ఓజా (48 కేజీలు), అఖిల్ (75 కేజీలు), పృథ్వీ (70 కేజీలు), కైఫ్ (70 కేజీలు), సామి (65 కేజీలు), జెన్నీఫర్ (56 కేజీలు), ఫాతిమా (45 కేజీలు) వివిధ వెయిట్ కేటగిరీల్లో పాట్నాలో ఆగస్టు 6 నుంచి 12 వరకు జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎల్బీ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ రవి కుమార్, శాట్స్ వుషు కోచ్ మహ్మద్ ఫైజల్ ఎంపికైన అథ్లెట్లను అభినందించారు.

వరద నివారణ విధానాన్ని తీసుకురావాలి

శాసనసభలో ప్రతిపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్





వాతావరణంలో అనేక మార్పులు రావడంతో అకాల వర్షాల వస్తున్నాయనీ, దీంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని శాసనసభా ప్రతిపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో 'రాష్ట్రంలో ఏర్పడిన అతివృష్టి వల్ల సంభవించిన పరిణామాలు, ప్రభుత్వం తీసుకున్న చర్యలు' అనే అంశంపై లఘుచర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. కృష్ణా డెల్టా పరిధిలో లోటు వర్షపాతం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో అధిక వర్షపాతం నమోదై అపార నష్టాన్ని మిగిల్చిన తీరును వివరించారు. వరదల్లో కొట్టుకుపోయి 42 మంది చనిపోవడం, వేలాది ఇండ్లు దెబ్బతినడం, చాలా మంది రోడ్లపాలు కావడం బాధాకరమన్నారు. వరదలతో పంట, ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు ప్రత్యేకంగా వరద నివారణ విధానాన్ని రాష్ట్రంలో తీసుకురావాలని సూచించారు. హైదరాబాద్‌లోని రిజర్వాయర్లు, చెరువులు కబ్జాకు గురై అవి కుచించుకుపోయాయనీ, దీంతో వాననీళ్లు కాలనీలను ముంచెత్తుతున్నాయని వివరించారు. హైదరాబాద్ నగరంలోని 30 శాతం బిల్డింగ్‌లు డేంజర్ జోన్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీలోకి సీవరేజీ వాటర్ ను వదలటాన్ని తప్పుపట్టారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని కోరారు. వర్షాల సీజన్ ఇంకా అయిపోలేదనీ, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో కూడా భారీ వర్షాలు పడే ప్రమాదమున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

భద్రాచలం రాముణ్ని కాపాడండి

రైతు ఆధారిత బీమా పథకాన్ని తీసుకురండి : కేంద్రానికి సండ్ర వినతి



పంట నష్టం చెల్లింపు, బీమా వర్తింపు కోసం మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్‌ఎస్ సభ్యుడు సండ్ర వెంకట వీరయ్య వాపోయారు. రైతు ఆధారిత బీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని కోరారు. సర్వే నెంబర్ ఆధారంగా బీమా ప్రీమియం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలం వాసులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. భద్రాచలంలో కరకట్ట నిర్మాణ సమస్యను పరిష్కరించాలనీ, పోలవరం బ్యాక్ వాటర్ ఎఫెక్ట్ నుంచి భద్రాచలం రాముణ్ని కాపాడాలని కేంద్రాన్ని కోరారు.

ప్రత్యేక కమిటీ వేయాలి : బీజేపీ సభ్యుడు రఘునందన్‌రావు



వాతావరణ మార్పుల అధ్యయనం కోసం రాష్ట్రంలో ప్రత్యేక కమిటీని వేయాలనీ, అందులో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు ఉండేలా చూడాలని బీజేపీ సభ్యులు రఘునందన్‌రావు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఆ కమిటీ ప్రతి మూడు నెలలకోసారి భేటీ అయి విలువైన సూచనలను రాష్ట్ర ప్రభుత్వానికి చేసేలా చూడాలన్నారు. వరదల్లో 42 కొట్టుకుపోయి చనిపోవడం బాధాకరమన్నారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలొచ్చిన ప్రతిసారీ సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ రిజర్వాయర్ల బ్యాక్ వాటర్ ముంపు ప్రాంతాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అక్కడి రైతుల నుంచి భూములను సేకరించి భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రూ.10 వేల పంట నష్టపరిహారం అందలేదనీ, వారికి ఇప్పించాలని కోరారు. ఛనాఖా-కొరటా నేటికీ పూర్తికాలేదనీ, దీనివల్ల 26 గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. కడెం ప్రాజెక్టుపై పాండ్య కమిటీ సూచనలను అమలు చేయాలని సూచించారు. వరదల్లో ఇండ్లు కూలిపోయిన, దెబ్బతిన్నవారికి 5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని కోరారు. మిషన్ కాకతీయ పథకం కింద చెరువులను బాగు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

చెక్ డ్యామ్‌లతో నీట మునుగుతున్న పంటలు : ఈటల



భూగర్భజలాలు పెంచేందుకు చెక్ డ్యామ్‌లు నిర్మించడం మంచిదే అయినప్పటికీ ఇష్టానుసారంగా 6 ఫీట్లు, 10 ఫీట్లు..ఇలా ఎత్తు పెంచుకుంటూ పోవడం వల్ల రైతులు నష్టపోతున్నారనే విషయాన్ని సభ దృష్టికి బీజేపీ సభ్యులు ఈటల రాజేందర్ తీసుకొచ్చారు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే ఒండుమట్టి చెక్‌డ్యామ్‌ల వద్ద పేరుకుపోవడం వల్ల నీరు పరుచుకుని చుట్టూ, వెనుక ఉన్న పంట చేలల్లో నీళ్లు నిలవడంవల్ల పంటలు దెబ్బతింటున్నాయన్నారు. దీనికి పరిష్కర మార్గాన్ని చూపెట్టాలనీ, లేకపోతే రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. వరదలతో నష్టపోయిన పాడి రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. పూర్తిగా కూలిన ఇండ్లకు, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు ఇచ్చే పరిహారంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

బాధితులు ఎదురు చూస్తున్నారు.. తక్షణమే సహాయం ప్రకటించాలి : సీతక్క



ప్రభుత్వం సాయం చేస్తుందనే ఆశతో వరద బాధితులు ఎదురుచూస్తున్నారనీ, వారికి తక్షణమే సహాయం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ములుగు నియోజకవర్గంలో 15మంది వరదల్లో కొట్టుకుపోయారని వాపోయారు. జంపన్నవాగు చుట్టూ కిలోమీటర్ల మేర ఇసుకమేటలు వేసి, రాళ్లు తేలి పంట పొలాలు దెబ్బతిన్నాయంటూ సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులు ఆ భూములను చదును చేసుకునేందుకు సహాయం చేయాలని కోరారు. చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులు పంటలనే కాకుండా గొర్లు, బర్లను కూడా కోల్పోయి తీవ్ర దు:ఖంలో ఉన్నారన్నారు. వారందర్నీ ఆదుకోవాలన్నారు. గోదావరి నది పరివాహక, జంపన్న వాగు పరివాహక ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక ప్యాకేజీ కింద కొండ ప్రాంతాల్లో ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు.

చెన్నూరు ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి : బాల్క సుమన్



చెన్నూరు ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ ఎస్ సభ్యులు బాల్క సుమన్ వేడుకున్నారు. పెండింగ్‌లో ఉన్న వాగులపై 19, ఆర్ అండ్ బీ పరిధిలో 7 బ్రిడ్జిలను సత్వరమే పూర్తయ్యేలా చూడాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు మునుగుతున్నాయని కొందరు కావాలని అపోహలు సృష్టిస్తున్నారనీ, ఇది పూర్తిగా అవాస్తవమని పలు సంవత్సరాల్లో వచ్చిన వరదలు, పంటలు నీట మునిగిన విషయాన్ని సభలో వివరించారు. బీఆర్‌ఎస్ సభ్యులు రమేశ్‌బాబు, రెడ్యానాయక్, రేఖానాయక్ తమతమ నియోజకవర్గాల్లో జరిగిన నష్టాలను వివరిస్తూ రోడ్లు వేయించాలనీ, వాగులపై బ్రిడ్జీలు కట్టించాలని సభను కోరారు.

రూ.10 కోట్లు డిపాజిట్ చేయండి

- డిండి ఎత్తిపోతల పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం
- కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

డిండి ఎత్తిపోతల పనులకు సంబంధించి ఎన్జీటీ విధించిన జరిమానాలో రూ. పది కోట్లను సంబంధిత సంస్థ ఎదుట డిపాజిట్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. పర్యావరణ అనుమతులు తీసుకోకుండానే ఉండి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు పనులు చేపడుతున్నారంటూ కర్నూలు జిల్లాకు చెందిన చంద్రమౌళీశ్వర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేర్వేరుగా ఎన్‌జీటీలో పిటిషన్లు దాఖలు చేశారు. వాటిని విచారించిన ఎన్‌జీటీ చెన్నై ధర్మాసనం గతేడాది డిసెంబరు 22న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రూ.500 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.92.85 కోట్లు, గతంలో తమ ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందుకు అదనంగా మరో రూ.300 కోట్లు మొత్తంగా తెలంగాణ ప్రభుత్వానికి రూ.585 కోట్ల జరిమానా విధించింది. ఎన్‌జీటీ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. ఈ పిటిషన్లను శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్. వి.ఎన్. భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాదుల వాదనలను విన్నది. డిండి ప్రాజెక్టుకు విధించిన జరిమానాలో రూ. 10 కోట్లను సంబంధిత సంస్థ ఎదుట తెలంగాణ ప్రభుత్వం మూడు వారాల్లో డిపాజిట్ చేయాలని, మిగతా జరిమానా వసూలులో ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంలో ఏవైనా అభ్యంతరాలుంటే నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలలో తాగు నీటి అవసరాలకు సంబంధించి 75 టిఎంసిల మేర పనులు కొనసాగించుకోవచ్చని, ఎన్‌జీటీ విధించిన రూ. 532 కోట్ల జరిమానాపై స్టే ఇస్తూ సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరి 17న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయని ధర్మాసనం స్పష్టం చేసింది. రెండు పిటిషన్లలోనూ తమ వైఖరి వెల్లడిస్తూ కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులపై రిజాయిండర్ల దాఖలుకు ప్రతివాదులకు మూడు వారాల గడువును ఇచ్చిన ధర్మాసనం, పిటిషన్ల తదుపరి విచారణను అక్టోబర్‌కు వాయిదా వేసింది.

మణిపూర్‌లో మళ్లీ ఆయుధాల చోరీ

- బిష్ణుపూర్‌లోని పోలీసుల ఆయుధశాలను లూటీ చేసిన మూక

న్యూఢిల్లీ: మణిపూర్‌లో పరిస్థితులు కుదుటపడటం లేదు. అక్కడ మళ్లీ ఆయుధాల చోరీ చోటు చేసుకునన్నది. ఒక మూక పోలీసు ఆయుధశాలను లూటీ చేసింది. నరసేనలోని రెండో ఇండియన్ రిజర్వ్ బెటాలియన్‌లో ఈ దోపిడీ జరిగింది. హింసాత్మక మణిపూర్ ఘర్షణలకు సంబంధించిన కేసులను ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారిస్తున్నది. బిష్ణుపూర్ జిల్లా మొయిరాంగ్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఉదయం దోపిడీ జరిగింది. "సుమారు 09.45 గంటలకు కొన్ని 40 నుంచి 45 తేలికపాటి వాహనాల ద్వారా పెద్ద సంఖ్యలో వచ్చిన కొందరు, 500 మంది కాలినడకన ప్రధాన గేట్, క్వార్టర్ గార్ యొక్క సెంట్రీని అధిగమించారు"అని ఎఫ్ఐఆర్ పేర్కొన్నది. వివిధ రకాల గన్‌లు, మ్యాగజైన్‌లు వంటి ఆధునిక ఆయుధాలు, మందుగుండు సామాగ్రి వంటివి చోరీకి గురయ్యాయి.

మార్గదర్శి కేసులో హైకోర్టులోనే తుది వాదనలు వినిపించుకోవాలి

- ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ ముగించిన సుప్రీం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మార్గదర్శి చిట్ ఫండ్ కేసు బదిలీపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు ముగించింది. తెలంగాణ హైకోర్టులోనే తుది వాదనలు వినిపించుకోవాలని స్పష్టం చేసింది. మార్గదర్శి సంస్థపై ఏపీ సీఐడీ పోలీసులు నమోదుచేసిన కేసులకు సంబంధించిన అంశాలను విచారించే న్యాయపరిధి తమకు ఉందంటూ తెలంగాణ హైకోర్టు జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ కెవి విశ్వనాథన్ ధర్మాసనం విచారించింది. విచారణ నిర్ణయం ఇప్పటికే జరిగినందున మళ్లీ విచారణ అవసరం లేదని పేర్కొంది. మార్గదర్శి చైర్మన్ రామోజీరావు, ఎండి శైలజా కిరణ్ పై కఠిన చర్యలు వద్దన్న తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోబోమని తెలిపింది. మార్గదర్శి సంస్థ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది మణిందర్ సింగ్, నీరజ్ కిషన్ కౌల్ వాదనలు వినిపించారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

తహసీల్దార్ అనితకు అభినందనలు



నవతెలంగాణ- సంతోష్ నగర్

సైదాబాద్ మండల తహసీల్దార్ పదవీ బాధ్యతలు చేపట్టిన అనిత, డిప్యూటీ తహసీల్దార్ రాజులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్, ఎంఐఎం పార్టీ సైదాబాద్ వార్డ్ సభ్యులు నరసింహ, ఎంఆర్పీస్ హైదరాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సైదులు, భువనేశ్వర్‌లు వారిని మర్యాద పూర్వకంగా కలిసి.. పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఎల్బీనగర్-చార్మినార్

శనివారం । 05 ఆగస్టు । 2023

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-హయత్ నగర్

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో రూ.34లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి.. కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. త్వరగా పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సీత రామ శర్మ బద్దం లక్ష్మణ, విష్ణు మూర్తి, రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్, పారంద సాయి, కదారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతితో చెలిమి చేద్దాం : భావన శ్రీనివాస్



నవతెలంగాణ-వనస్థలిపురం

ప్రకృతితో చెలిమి చేద్దాం అని జాగృతి అభ్యుదయ సంఘం వ్యవస్థాపక చైర్మన్ భావన శ్రీనివాస్ అన్నారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వన మహోత్సవంను డిస్కవరీ ఓక్స్ స్కూల్‌లో వనస్థలిపురానికి చెందిన జాగృతి అభ్యుదయ సంఘం వ్యవస్థాపక చైర్మన్ భావన శ్రీనివాస్ నేతృత్వంలో విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా 6 ఎకరాలలో విస్తరించిన విశాలమైన పాఠశాల కొంత ప్రాంగణంలో 150 మొక్కలు నాటడంతోపాటు విద్యార్థులకు అందజేశారు. అనంతరం భావన శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు అతివృష్టి, అనావృష్టి వికృత పరిస్థితులకు కారణం వాతావరణ సమతుల్యం లోపించడమేనని అన్నారు. పర్యావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. స్త్రీ హస్తిన మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్. ఎర్రం పూర్ణశాంతి గుప్త పర్యావరణ పరిరక్షణలో నాపాత్ర అనే అంశం మీద తాము జరుపుతున్న పోటీల నిర్వహణ నియమాలను తెలియజేశారు. ఈ పోటీలలో విద్యార్థుల తల్లీదండ్రులను కూడా పాల్గొనేలా చేయాలని స్కూల్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సుధీర్, ప్రిన్సిపల్ సారా, సాగరికా బోస్, కిరణ్, సురేష్, రాధిక, అమృత, సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం

- చైర్మెన్ డాక్టర్ పి. రామ్ రెడ్డి



నవతెలంగాణ- చైతన్యపురి

శివానీ మహిళ కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ పి. రామ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెండవ నేషనల్ జావలిండే హనుమకొండలో ఈ నెల 7న జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే అథ్లెటిక్ స్టేట్ లెవెల్ చాంపియన్ షిప్ అండర్ – 16లో ఎం. రేవతి 400 మీటర్స్ లో మొదటి స్థానం సంపాదించి..రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందని వివరించారు. పోటీ ప్రపంచంలో తట్టుకొని విజయం సాధించాలంటే అన్ని రంగాల్లో నిష్ణాతులై ఉండాలన్నారు. రేవతి శివానీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుందని చెప్పారు. అనంతరం కరస్పాండెంట్ వెదురు సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ అనితలు రేవతిని అభినందించారు.

స్టెయిన్‌లెస్ స్టీల్ గ్యాస్ స్టవ్-స్వచ్ఛ్ పర్ఫెక్ట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

వంట చేసిన తర్వాత వంటిల్లు, గ్యాస్ స్టవ్‌ను శుభ్రంగా ఉంచుకోవడంలో సహాయపడటానికి, భారత దేశపు అత్యంత విశ్వసనీయ గృహోపకరణాల బ్రాండ్, టీటీకే ప్రెస్టీజ్ సులువుగా శుభ్రం చేయగల స్టెయిన్‌లెస్ స్టీల్ గ్యాస్ స్టవ్-స్వచ్ఛ్ పర్ఫెక్ట్‌ను ఆవిష్కరించింది. ఈ గ్యాస్ స్టవ్ లిఫ్టబుల్ బర్నర్‌లతో వస్తుంది. ఇది శుభ్రపరచడాన్ని సులభతరం చేస్తుంది. స్వచ్ఛ్ పర్ఫెక్ట్ గ్యాస్ స్టవ్ వినియోగదారులకు ఇంధనాన్ని ఆదా చేయడంలో సహాయపడుతుంది. వారి అత్యంత సమర్థవంతమైన ట్రై-పిన్ బ్రాస్ బర్నర్‌ల ద్వారా ఎల్పీజీ సమర్థవంతమైన వినియోగాన్ని నిర్ధారించడానికి సహాయపడుతుంది. జంబో ఇత్తడి బర్నర్ వంట ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఇంట్లో వంట చేసేవారికి విలువైన సమయాన్ని ఆదా చేస్తుంది. ఇతర ప్రయోజనాల్లో వేళ్లపై సులభంగా ఉండే ఎర్గోనామిక్ నాబ్‌లు, స్థిరంగా ఉండే ధృఢమైన పాన్ సపోర్ట్‌లు ఉన్నాయి. స్వచ్ఛ్ పర్ఫెక్ట్ ఆటో ఇగ్నిషన్‌తో వస్తుంది. ఇది గ్యాస్ స్టవ్‌ను ఆన్ చేయడానికి మాన్యువల్ ప్రయత్నాన్ని తొలగిస్తుంది. స్వచ్ఛ్ పర్ఫెక్ట్ ఐఎస్ఐ ధృవీకరణతో 3 బర్నర్ ఎంపికతో వస్తుంది.

రెడ్‌మీ 12 5జీ ఫోన్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

అత్యంత విశ్వసనీయమైన మల్టీ బ్రాండ్ మొబైల్ రిటైల్ చైన్, అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న కంపెనీ సెల్‌బే, గచ్చిబౌలి షోరూమ్‌లో శుక్రవారం అత్యంత అధునాతన స్మార్ట్‌ఫోన్ రెడ్‌మీ 12 5జీ గ్రాండ్ ఆవిష్కరణను నిర్వహించింది. "రెడ్ మీ" ద్వారా అత్యంత అధునాతన స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణలో నటి కామ్నా జెఠ్మలాని పాల్గొన్నారు. దేశంలో అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ ఎక్స్ ఏఐఓటీ బ్రాండ్ అయిన రెడ్ 12 5జీ లాంచ్ సందర్భంగా సెల్‌బే మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు హ్యాండ్‌సెట్ గురించి వివరాలను అందించారు. 'స్నాప్ డ్రాగన్ 4జెన్ 2 5జీ ప్రాసెసర్‌ను కలిగి ఉన్న భారతదేశపు మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్ రెడ్‌మీ 12 5 జీ అనీ, 5జీ కనెక్టివిటీని సమర్థవంతంగా అన్‌లాక్ చేసే ఫ్లాగ్‌షిప్-స్థాయి 4 ఎన్ఎం ఆర్కిటెక్చర్‌ను కలిగి ఉన్న స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 5జీ ప్రాసెసర్‌ను కలిగి ఉన్న భారతదేశపు మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్' అని సెల్‌బే స్ట్రాటజీ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ సుహాస్ నల్లచెరు తెలిపారు.

వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ మైనర్లు



నవతెలంగాణ- సంతోష్‌నగర్

యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర ఆలయం రోడ్ లైన్ నారాయణ కాలేజీ వద్ద ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఐ బ్రహ్మాచారి పోలీస్ తిరుపతి సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ఏడుగురు మైనర్లను పట్టుకున్నట్లు తెలిపారు. మైనర్ల తల్లీదండ్రులతో పాటు వాహన యజమానులు కౌన్సెలింగ్‌కు రావాలని సూచించారు. నెంబర్ ప్లేట్, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర పత్రాలు లేని పలువురి వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎండీ సలీం కాజా, స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాం కాలనీలో పర్యటన

నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలో స్థానిక మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కపిల్ గౌడ్, కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్‌తో కలిసి శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ కాలనీలోని రోడ్లు, స్కూల్స్ ఎదుట ప్రవహిస్తున్న డ్రైనేజీ మురుగు నీటిని, తదితర సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. 10 రోజుల్లోగా సమస్యలను పరిష్కరించకుంటే.. స్థానికులతో కలిసి ధర్నా, ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీధర్ గౌడ్, బుడమల యాదగిరి, నాయకులు శాంతకుమార్, గొరిగె మల్లేశ్, బీజేవైఎం అధ్యక్షులు దిలీప్ గౌడ్, హరికృష్ణ, సుమీత్, మురళీ, శ్రీకాంత్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రియల్ టెక్స్‌టైల్స్ ప్రారంభం



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్‌లోని గ్రీన్ ఫీల్డ్ కాలనీ రోడ్ నెంబర్-1 లో నూతన రియల్ టెక్స్‌టైల్స్‌ను శుక్రవారం కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

'అసెంబ్లీ ముట్టడికి సిద్ధం కావాలి'



నవతెలంగాణ-హయత్ నగర్

అసెంబ్లీ ముట్టడికి సిద్ధం కావాలని గ్రామ పంచాయతీ కార్మికులకు మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరెంకల నర్సింహ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి..మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగకపోతే..అసెంబ్లీని ముట్టడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఈ. నర్సింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండె శివకుమార్, బూర్గుల ప్రభాకర్, కనకయ్య, కార్మికులు అంజయ్య, నర్సింహ, లలిత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణతోనే వెలుగులు : శివకుమార్



నవతెలంగాణ -సంతోష్ నగర్

వర్గీకరణ ఏ ఒక్కరి గురించో కాదు..అణగారిన జాతులలో వెలుగులు నింపడానికే అడుగుతున్నామని తెలంగాణ రాష్ట్ర మాదిగ మహాసభ అధ్యక్షులు అల్వాల్ శివకుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ నాయకుల మధ్య నలిగిపోతూ నష్టపోతున్న అణగారిన వర్గాల కులాల విద్యార్థులతోనే రాష్ట్రం భవిష్యత్ అని అన్నారు. మా జీవితాలతో చెలగాటం ఆడొద్దని, బాధ్యతగా వర్గీకరణ అమలు చేయాలని కోరారు. లేకుంటే 2024 ఎన్నికల్లో పరాభవం తప్పదని హెచ్చరించారు. వర్గీకరణ విషయంలో మాదిగ, ఉపకులాల విద్యార్థులు, నిరుద్యోగులు తమ ప్రాణాలను త్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

'మా భూమిని మాకు ఇవ్వండి'



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ధావుత్ ఖాన్ గూడలోని సర్వే నెంబర్ 2లో ఉన్న మా భూమిని మాకు ఇవ్వాలని దళితులు కోరారు. ఈ మేరకు శుక్రవారం 6వ రోజు నిరసన దీక్షలో భాగంగా వంటా వార్పు చేశారు. ఈ సందర్భంగా దళితులు..భూమి దగ్గర ఉన్న రోడ్డు మీద కుర్చోని వచ్చే పోయే ప్రజలకు దండం పెడుతూ వేడుకున్నారు. ఇప్పటికైన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి మానవతా హృదయంతో కరుణించి ఈ కాళీ స్థలం మొత్తం మా 300 కుటుంబాలకు ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్రం శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, మహేందర్, కర్రె లక్ష్మీ భాయ్, యాదయ్య, కర్రె లక్ష్మమ్మ, గుడ్ల కలమ్మ, రొడ్డ అంజమ్మ, పుట్టగాళ్ల అండాలు, కర్రె రమేష్, రొడ్డ యాదయ్య, గుడ్ల రాములు, కర్రె ఉమాకాంత్, పుట్టగళ్ల రాజ్ కుమార్, కర్రె సురేష్, రొడ్డ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్ర శేఖర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- చైతన్యపురి

అష్టలక్ష్మి దేవాలయం ఫౌండర్ చైర్మన్, వాసవీ కాలనీ అధ్యక్షుడు, ఆధ్యాత్మిక వేత్త, సేవ తత్పరుడు గౌరిశెట్టి చంద్ర శేఖర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయ కులు, అష్టలక్ష్మి దేవాలయం సభ్యులు చిలుక ఉపేందర్ రెడ్డి..చంద్రశేఖర్‌కు శాలువా కప్పి, దేవత మూర్తుల విగ్రహాలను అందజేశారు. ఈ వేడుకలలో అంజయ్య, గౌరిశెట్టి అరుణ్, మాలే అనిల్ పాల్గొన్నారు.

జక్కిడికి ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-హయత్ నగర్

మన్సూరాబాద్ బీఆర్ఎస్ యువనేత జక్కిడి రఘువీరారెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరన్నగుట్ట రామాలయంలో ప్రత్యేక పూజలు..ఎల్బీనగర్ మాజీ యూత్ అధ్యక్షుడు ఏలుకొండ రామ్ కోటి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కెకె ఎల్ గౌడ, నర్సింహ యాదవ్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం సహారా రోడ్‌లో ఉన్న వృద్ధాశ్రమంలో పాతూరి త్రిలోక్ గౌడ్, శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం..జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.

బండ్లగూడలో తహసీల్దార్ లేడు..



- సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్

నవతెలంగాణ - ధూల్ పేట్/ సంతోష్ నగర్

బండ్లగూడ మండలంలో తహసీల్దార్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ(ఎం) పార్టీ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా డబుల్ బెడ్ రూమ్ సమస్యలపై వినతి పత్రాన్ని ఇచ్చేందుకు వెళ్లారు. కానీ అక్కడ బండ్లగూడ తహసీల్దార్ కుర్చీ ఖాళీగా ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల కిందట వచ్చిన తహసీల్దార్ చంద్రకళ ఆర్డీవో ప్రమోషన్‌లో భాగంగా వెళ్లిపోయారని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఎలాంటి అధికారులను కేటాయించలేని పరిస్థితి నెలకొందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుల గురించి ప్రభుత్వం ఈ నెల 15న పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తుందని..అధికారులు లేకపోవడంతో ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని మండిపడ్డారు. పాత నగరంలోని బండ్లగూడ మండలంలో తహసీల్దార్ లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎలా పంపిణీ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే తహసీల్దార్‌ను అధికారంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు శ్రీను, లక్ష్మి, రుక్సానా బేగం, భాను బేగం, లలిత, శారద, అరుణ, కిరణ్, సూర్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పునరావృతం కావొద్దు : కార్పొరేటర్ లచ్చిరెడ్డి





నవతెలంగాణ-వనస్థలిపురం

సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత సిబ్బందికి సూచించారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ స్వామి వివేకా నంద పార్కు వద్ద చెత్త కుప్పలు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందికరంగా ఉందని, వీధి దీపాలు సరిగ్గా వెలగడం లేదని కాలనీవాసులు.. కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం కార్పొరేటర్ అక్కడికి చేరుకొని చెత్త కుప్పలను సంబంధిత సిబ్బందితో తొలగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీధర్ రావు, స్ట్రీట్ లైట్స్ ఇంచార్జ్ గోపాల్, సూపర్‌వైజర్ జానకిరామ్ పాల్గొన్నారు.

సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తా..

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు శుక్రవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, త్రీఫేస్ కరెంట్ తదితర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రాకేష్, కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జాయింట్ సెక్రటరీ రమేష్, ఈసీ మెంబర్ మనోహర్, హేమలత, గాయత్రి, ప్రసన్న, అంజిరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్



నవతెలంగాణ - మీర్‌పేట్

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంత వరకూ పోరాడుదామని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బి.దత్తు నాయక్ కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9,10 తేదీల్లో నిర్వహించనున్న మహాధర్నాల వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అప్పనంగా అమ్మేస్తున్నారని ఆరోపించారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ఇతర నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి..ప్రజల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి..వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను ప్రభుత్వం తీసుకొచ్చిందని..దీంతో కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగా కార్మికులు.. ఈ లేబర్ కోడ్‌తో బానిసత్వంలోకి నెట్టివేయబడ్డారు అని అన్నారు. అఖిల భారత కార్మిక సంఘాల పిలుపులో భాగంగా క్విట్ ఇండియా డే ఆగస్టు 9,10న శంషాబాద్ లో జరిగే సభకు వేలాదిమంది కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి వెంకటరమణారెడ్డి, ఎం నరేందర్, పిచ్చిరాజు, శుక్రు నాయక్, అంజయ్య మైసయ్య, శంకరయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ముజీబ్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవ స్థాపకులు సేవారత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి ఆవర ణలో సుమారు 600 పేద రోగుల సహాయకులకు అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ప్రతి నెల నాలుగుసార్లు క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో అన్నదానం చేయడం తనకు చాలా సంతోషనిస్తోందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కార సభా వేదిక ఉస్మానియా మెడికల్ కళాశాల ఆడిటోరియంలో హాజరైన సెంట్రల్ యూనియన్ నాయకులకు, హైదరాబాద్ జిల్లా ఉద్యోగులకు, రాష్ట్ర వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులకు, పోలీస్ సిబ్బందికి, మీడి యా మిత్రులకు మరి ప్రత్యేకంగా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శశికళా రెడ్డి, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిరాం, జిల్లా సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, బొల్లిగిద్ద శంకర్, ముఖీం ఖురేషి, ఆస్పత్రి అధ్యక్షులు అరుణ్ జ్యోతి, కార్యదర్శి శివకుమార్, సభ్యులు శేఖర్, నాలుగో తరగతి యూనియన్ నాయకులు ఎం.ఎ.ముజీబ్, జిల్లా ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్, మొహమ్మద్ హబీబ్ చావుష్, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మేడ్చల్‌లో నూతన

మద్యం పాలసీ విధాన ప్రక్రియ ప్రారంభం



నవతెలంగాణ- నాగోల్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 2023-2025 సంవత్సరానికి గాను నూతన మద్యం పాలసీ విధాన ప్రక్రియను ఆ జిల్లా మద్య నిషేధం, ఆబ్కారీ శాఖ అధికారులు శుక్రవారం నాగోలు డివిజన్‌లోని అనంతుల రామ్ రెడ్డి గార్డెన్‌లో ప్రారంభించారు.ఈ సందర్భంగా మేడ్చల్, మల్కాజిగిరి ఎక్సైజ్ యూనిట్ల ఎక్సైజ్ సూపరిటెండెంట్లు కే.విజయ్ కుమార్, డి.అరుణ్ కుమారులు విలేకరులతో మాట్లాడారు. మేడ్చల్ యూనిట్‌కు 114, మల్కాజిగిరి యూనిట్‌కు 88 దుకాణాలకు దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. గతంలో మేడ్చల్ యూనిట్‌కు 3609 దరఖాస్తులు, మల్కాజిగిరికి 2450 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మేడ్చల్ యూనిట్‌లో మేడ్చల్, బాలానగర్, కుత్బుల్లాపూర్ మూడు ఎక్సైజ్ సర్కిల్ ఉన్నాయన్నారు. మేడ్చల్ సర్కిల్‌కు 35 దుకాణాలకు గాను ఎస్సీకి ఒకటి, గౌడ్స్‌కు మూడు, బాలానగర్ సర్కిల్లో 45 దుకాణాలకు గాను.. ఎస్సీకి రెండు, గౌడ్స్‌కు నాలుగు, కుత్బుల్లాపూర్ సర్కిల్లో 44 దుకాణాలకు గాను ఎస్సీకి రెండు, ఎస్టీకి ఒకటి, గౌడ్స్‌కు నాలుగు దుకాణాలను కేటాయించినట్లు వెల్లడించారు.

అదే విధంగా మల్కాజిగిరి యూనిట్లో ఉప్పల్, మల్కాజిగిరి, ఘట్కేసర్ ఎక్సైజ్ సర్కిల్ ఉన్నాయని తెలిపారు. ఉప్పల్ సర్కిల్లో 28 దుకాణాలకు గాను ఒకటి ఎస్సీకి, మూడు గౌడ్స్‌కు, మల్కాజిగిరి సర్కిల్లో 19 దుకాణాలకు గాను రెండు ఎస్సీలకు, నాలుగు గౌడ్స్‌కు, ఘట్కేసర్ సర్కిల్లో 41 దుకాణాలకు గాను ఒకటి ఎస్టీకి, ఎస్సీకి నాలుగు, గౌడ్స్ కు 5 దుకాణాలను కేటాయించినట్లు వివరించారు.

నూతన మద్యం పాలసీ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 4 నుండి 18వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 21న ఉదయం 11 గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా దుకాణదారులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. అన్ని పని దినాలలో నాగోలులోని అనంతుల రామ్ రెడ్డి గార్డెన్స్‌లో ఎటువంటి ఎక్సైజ్ శాఖ కేసులు లేకుండా.. ఆసక్తి ఉన్నవారు రెండు లక్షల రూపాయల చొప్పున ఎక్సైజ్ శాఖ పేరిట డిడి లేక చలాన్‌తో పాటు పాస్ ఫోటో సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, సెల్ఫ్ అటెస్టెడ్ తో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి-మేడ్చల్ ఏఈ ఎస్‌లు ముకుందా రెడ్డి, మాధవయ్య ఉప్పల్ సర్కిల్ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్, ఆయా సర్కిళ్ల సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణలో ఏక కాలంలో రూ.19లక్షల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎల్బీ నగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్‌లోని అన్మగల్ నందు శుక్రవారం రైతులు పాలాభిషేకం చేశారు. తర్వాత ఎమ్మెల్యే నాగలి పట్టి దుక్కిదున్నారు. అనంతరం ట్రాక్టర్ కూడా నడిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు బోడ భిక్షపతి, భాస్కర్ సాగర్, స్కైలాబ్, రాకేశ్, మధు, ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వనస్థలిపురం :

రైతు ఋణమాఫీ ప్రకటించిన సందర్భంగా బీఎన్‌రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వనస్థలిపురం రైతు బజార్ వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ఋణ మాఫీ వలన 29.61లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. సుమారుగా రూ.19 వేల మేరకు మాఫీ అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కొత్తపేట మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణా రెడ్డి, చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'రైతును రాజు చేయడమే సీఎం లక్ష్యం'

చైతన్యపురి :



రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరిపాలన చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగ న్మోహన్ రెడ్డి అన్నారు. ఆర్కేపురంలోని కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ మాటను నిలబెట్టుకున్న నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రైతులు పండించిన పంట కోసం ప్రభుత్వం ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

అన్ని దానాల కన్నా..అన్నదానం గొప్పది : బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్‌పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్‌లోని కైలాస గిరి కమాన్ వద్ద సాక్షి గణపతి అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి, సాక్షి గణపతి అన్నదాన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

గొడుగులను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలకు గొడుగులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, బీవీ.చారి, ఎండీ. ముస్తాక్, నంది కంటి శివ, వినీష్ రెడ్డి, డీజే సాయి, జేసీబీ రాజు, గణేష్, సంధ్య , యాదమ్మ, భాగ్యలక్ష్మి, భాగ్యరేఖ, ధనలక్ష్మి, సబిత తదితరులున్నారు.

'సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలి'



నవతెలంగాణ-కాప్రా

సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్ మేడ్చల్ కలెక్టర్ కార్యాలయ అధికారులకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ నరక కూపాలుగా మారాయన్నారు. సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలు పరిష్కరించడంలో సీఎం పూర్తిగా వైఫల్యం చెందారని తెలిపారు. హాస్టళ్లకు నూతన భవనాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచకపోవడంతో నాణ్యమైన ఆహారాన్ని అందించలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారని తెలిపారు. వారంలో ఒకరోజు మాంసం ఉండాలని మెనూలో ఉన్నా అమలు చేయడం లేదని మండిపడ్డారు. విద్యార్థులు దుప్పట్లు పంపిణీ చేయక పోవడంతో అవస్థలు పడతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కావెంజర్స్ లేక పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల పరిస్థితి ఏ విధంగా ఉందో ముఖ్యమంత్రి మనవడు ఇటీవల ప్రజానీకానికి తెలియజేశారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు రూ.3వేలు పెంచాలని, పక్కా భవనాలు నిర్మించాలన్నారు. కాస్మోటిక్స్ బిల్లులు సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. హాస్టల్స్‌లో సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలన్నారు. లేనిపక్షంలో టీఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరికృష్ణ, శ్రీధరన్, ఆశీష్, లలిత్, నీరజ్, సురేష్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వృద్ధుల కోసం ఈ మొబైల్ మెడికల్ క్యాంపు ఏర్పాటు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో వికలాంగుల, వయోవృద్ధుల కోసం ఈ మొబైల్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇండియన్ రెడ్‌కాస్ సొసైటీ వారి సహకారంతో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ మెడికల్ క్యాంపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్‌లో మొదటిసారిగా ఈ మొబైల్ మెడికల్ వ్యాన్ సేవలు అందిస్తున్నారని తెలిపా రు.ఈ క్యాంపులో 80 మంది వయోవృద్ధులు ఉచితంగా వైద్యసేవలను వినియోగించుకున్నారని తెలిపారు. వారందరికీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్ష కార్యవర్గం ఆదిరెడ్డి, రామచంద్రామూర్తి, రామకృష్ణ, దేవరాజు, గాలయ్య, బాలయ్య, గణేష్, లక్ష్మారెడ్డి, సేనాపతి, పీవీ. రమణ, అంజయ్య, సాయన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు విజయవంతం



నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో ఈసీఐఎ ల్‌లోని క్రాస్‌రోడ్డు వద్ద జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించామ ని జిల్లా అధ్యక్షులు పిట్టల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక సైన్స్ ఆర్గనైజేషన్‌గా ఏర్పడి 33 ఏండ్ల నుంచి విద్యార్థులల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్, సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా బీపీ, షుగర్ రోగులకు ఎనిమిదేండ్లుగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కాప్రా మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, ప్రభాకర్, మల్కాజిగిరి మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, నాయ కులు సోమయాచారి, అండాలు, దుర్గాచారి, బసవ పున్నయ్య, జీన్ని, శివ, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కీసర

మండల పరిధిలోని రాంపల్లిదాయరలో అకాల మరణం చెందిన తూంకుంట నరసింహా కుటుంబానికి ఒకటో వార్డు సభ్యులు కందాడి శ్రీకాంత్‌రెడ్డి రూ. 10వేలు, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కందాడి వెంకటిరెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో రాంపల్లి దాయర మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస రెడ్డి, రెండో వార్డు సభ్యులు ముక్క మహేందర్, విజయ, దూసరి సాయిగౌడ్, గంగి ఆంజనేయులు, చొక్కాపురం రాజు, మామిడి యాదగిరి, గంగి నరసింహ, బిట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డిని వివిధ డివిజన్ల మహిళలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, మహిళల అభివృద్ధిపై చర్చించారు. -నవతెలంగాణ, కాప్రా

ఓటర్ జాబితాపై బీఎల్‌వోలతో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కీసర

నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి బీఎల్‌వోల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం బూత్‌లెవల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోవు అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ బూత్‌ల కు కావాల్సిన సౌకర్యాలు, ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు అవసరమైన సలహాలు ఇవ్వడానికి సమావేశం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ విభాగంలో నాగారం మున్సిపాల్టీని ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ కృషి చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్రకుమార్, కార్యాలయ మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ రాంరెడ్డి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పక్షవాతం బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాల్టీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న తూంకుంట నర్సమ్మ ముత్యాల్‌కు పక్షవాతం వచ్చి అనారోగ్యం బారినపడ్డారు. విషయం తెలుసుకున్న నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ తదితరులున్నారు.

అన్ని హంగులతో గ్రేవ్ యార్డ్‌లను అభివృద్ధి చేస్తాం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మితో కలిసి పంజాగుట్ట శ్మశాన వాటిక పనుల పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

అన్ని హంగులతో గ్రేవ్ యార్డ్‌లను అభివృద్ధి చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పంజాగుట్ట శ్మశాన వాటిక అభివృద్ధి పనులను నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల మనోభావాలకు అద్దం పడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్వ మతాలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రేవ్ యార్డ్‌లను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పంజాగుట్ట శ్మశాన వాటికను రూ.1.90 కోట్ల వ్యయంతో జీహెచ్ఎంసీ అభివృద్ధి చేయగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద పినిక్స్ సంస్థ రూ.3 కోట్లతో అధునాతనంగా మోడ్రన్ గ్రేవ్ యార్డ్‌గా నిర్మించిందన్నారు. మోడ్రన్ గ్రేవ్ యార్డ్‌ను ఆగస్టు 25న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ శ్మశాన వాటికలో తాగునీరు, నిరంతరాయంగా కరెంట్, లాకర్ రూంలు, అంతర్గత రోడ్లు, రెస్ట్ రూం, టాయిలెట్స్, స్నానాల గదులు, క్రిమిటోరియంలు వంటి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు పక్కనే ఉన్న ముస్లిం గ్రేవ్ యార్డ్ అభివృద్ధి పనులను వారం రోజుల్లో ప్రారంభించేందుకు స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఈ.ఎస్.ఐలో కూడా మోడ్రన్ గ్రేవ్ యార్డ్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేవ్ యార్డ్‌ల మెయింటెనెన్స్ కోసం స్థానికంగా నివాసం ఉండే కుటుంబాలకు జీవనోపాధికై వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గ్రేవ్‌యార్డ్‌లో ఉల్లాసవంతంగా వాతావరణం కల్పించేందుకు ప్లాంటేషన్ విస్తృతంగా నాటుతున్నామని తెలిపారు.

గ్రేవ్ యార్డ్‌లో సకల సదుపాయాలతో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తున్నామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవిత, ఖైరతా బాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దొత్రే, డిప్యూ టీ కమిషనర్ ప్రశాంతి, ఎస్.ఈ. రత్నాకర్, ఈఈ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ్ సర్వేక్షన్‌పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-ఘట్కేసర్

స్వచ్ఛ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాల్టీలోని విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్ స్వచ్ఛ్ సర్వేక్షన్ ఓటింగ్ నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మనం తినే ఆహారంలో ప్రోటీన్లు, విటమిన్లకు తోడు ప్లాస్టిక్ కూడా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారని తెలియజేశారు. తాగేనీటిలో, తినే ఆహారంలో, పీల్చేగాలిలో ప్రతీ దానిలో మైక్రోప్లాస్టిక్ అవశేషాలు ఉంటున్నాయని తాజా పరిశోధనల్లో తెలిందన్నారు. ప్లాస్టికం వాడకం తీవ్రమైందని, దాంతోనే రోగాలు వస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. బలహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి చెప్పి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు, ఎంవోర్మెంట్ ఇంజనీర్ రాజేష్, స్వచ్ఛ్ సర్వేక్షన్ ప్రత్యేక అధికారి యోగేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సన్నీ, బిల్ కలెక్టర్లు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన భద్రారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాల్టీ మారుతీనగర్‌లోని పోచమ్మ దేవాలయానికి మల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్డు ఫ్లోరింగ్, కొండాపూర్‌లో నల్లపోచమ్మ ఎర్ర పోచమ్మ దేవాలయాలకు వేస్తున్న పెయింటింగ్ పనులను మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ చామకూర భద్రారెడ్డి, వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి పరిశీలించారు. ఆలయాల అభివృద్ధికి సొంత నిధులను ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్టీ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, రెడ్యానాయక్, కౌన్సిలర్లు బండారి ఆంజనేయులుగౌడ్, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్‌రావు, తదితరులున్నారు.

తెలంగాణ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో తెలంగాణ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ 2023 ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందినప్పుడే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషపడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోసెఫ్, బ్రదర్ అరుణ్ ప్రకాష్, బ్రదర్ ఎం.ఏజార్జ్, ఉప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, తెలంగాణ స్టేట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రెటరీ, టెక్నికల్ కమిటీ చైర్మెన్ నాగేందర్ రెడ్డి, నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, జేసీబీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మాటలు మానుకో మల్లారెడ్డి : మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ- మేడ్చల్

కల్తీ పాలు అమ్మిన మంత్రి మల్లారెడ్డి కల్తీ మాటలు మానుకోవాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచాన్న గారి లక్ష్మారెడ్డి విరుచుకుపడ్డారు. అసెంబ్లీలో కేఎల్ఆర్‌పై మంత్రి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలను శుక్రవారం మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లో ఉన్నప్పుడు మంత్రి మల్లారెడ్డి కల్తీ పాలు అమ్మారని.. ఇప్పుడు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఆయన మాటలు ఎవరూ నమ్మరని చెప్పారు. గత ఎన్నికల్లో ఆయనకు ఎలా ఎమ్మెల్యే టికెట్ వచ్చిందో తన మనస్సాక్షికి తెలుసు అని అన్నారు. ఈసారి చిత్తుగా ఓడగొట్టడానికి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే మల్లారెడ్డిపై పోటీకి తాను సిద్ధమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చాపరాజు, మండల మాజీ అధ్యక్షుడు వరదారెడ్డి, మండల యూత్ మాజీ అధ్యక్షుడు రేగురాజు, ఏ బ్లాక్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సాయిగౌడ్, మాణిక్య రెడ్డి, తొంట సుధాకర్, బలరాంరెడ్డి, నాగార్జునరెడ్డి, నాగని సాయి తదితరులున్నారు.

పాలు అమ్మితే బ్రోకర్ ఎలా అవుతాడు : మార్కెట్ కమిటీ చైర్మెన్



నవతెలంగాణ- మేడ్చల్

మంత్రి మల్లారెడ్డి కష్టపడి పాలు అమ్మితే బ్రోకర్ ఎలా అవుతాడని మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్ ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నందారెడ్డిలు మాట్లాడుతూ..కష్టపడి పాల వ్యాపారం చేసిన మంత్రి మల్లారెడ్డి బ్రోకర్ అవుతాడా లేక మేడ్చల్‌లో ప్లాట్లు అమూకున్నవాడు బ్రోకర్ అవుతాడా? అని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తనకు తాను ప్రశ్నించుకోవాలని సూచించారు. మంత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ సొంత నిధులతో రోడ్లు వేస్తున్నారన్నారు. మీకు ఎన్నికలు వస్తే తప్పా ప్రజలు గుర్తు రారని పేర్కొన్నారు. ఎంపీ రేవంత్‌రెడ్డిని ప్రజలు గుర్తుపట్టడం లేదని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు దయనంద్ యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి,శ్రీ రంగవరం సర్పంచ్ విజయనందా రెడ్డి, కౌన్సిలర్ కొడె మహేష్ తదితరులున్నారు.

9వ డివిజన్‌లో అభివృద్ధి పనులు : కార్పొరేటర్ శారద



నవతెలంగాణ-జవహర్‌నగర్

9వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నయని, అభివృద్ధి ఎరగని కాలనీలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అద్దంలా మెరుస్తున్నాయని కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ సంతోష్ నగర్‌లో రూ.10 లక్షలు వ్యయంతో 190 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు మేయర్ కావ్యతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో ఎక్కడ చూసినా ఉద్యమ స్ఫూర్తితో ప్రగతి పనులు సాగుతున్నాయన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతోనే జవహర్ నగర్‌కు మంచి రోజులు వచ్చాయన్నారు. కార్పొరేషను మోడల్ సిటీ తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కార్పొరేటర్ శారదా మనోధర్‌రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌కు అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నందుకు మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్. కార్పొరేటర్లు డివిజన్ మహిళలు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

తల్లిపాలు ఆరోగ్యానికి మేలు

- మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నాచారం

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యానికి రక్షణ లాంటివని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన తల్లి పాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతం, చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తల్లిపాలు అప్పుడే పుట్టిన బిడ్డకు అమృతం లాంటివని, ముర్రు పట్టించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా పిల్లలు పెరుగుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్, సూపర్‌వైజర్ జయశ్రీ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెల్సన్, జ్యోతిర్మాయి, హేమలత, ధనలక్ష్మీ నిర్మల, సబిత, ఏఎన్ఎం వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

'సొంత నిధులతో అభివృద్ధి'



నవతెలంగాణ-శామీర్‌పేట్

మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని సర్పంచ్ సింగం ఆంజనేయులు అన్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని ఒకటో వార్డులో మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులు రూ.10లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, వార్డు సభ్యులు వై. బాలేష్, బీఆర్ఎస్ నాయకులు నర్సింగ్‌రావు, సత్యనారాయణ, ఎల్లం, కాంగ్రెస్ నాయకులు చిన్నలచ్చు, శ్రీనివాస్, గోపి, యాదగిరి పాల్గొన్నారు.

యూజీడీ పనులను త్వరగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ కబీర్ నగర్‌లో కూలిపోయిన భూగర్భ డ్రయినేజ్‌ను కార్పొరేటర్ మహేందర్ కొడిచేర్ల పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మరమ్మత్తుల పనులు త్వరితగతిన పూర్తి చేసి సమ స్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గత కొన్ని రోజులుగా కబీ ర్ నగర్ బస్తీలో, యుజీడీ పనులు పెండింగ్‌లో ఉన్నందున, అనేక ఇబ్బందు లు ఉండేవని, వెంటనే పనులను పూర్తి చేయడం వలన కాలనీ వాసులకు ఉపశమనం లభిస్తుందన్నారు. దాదాపుగా ఈ పనులు 80 శాతం పూర్తయ్యాయని, మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో యుజీడీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్వామి, సతీష్ చారి, వినోద్, కిషోర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల ఆశయాలు నెరవేరాయి..



- ఎమ్మెల్యే మధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో కార్మికులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బీజేపీ వారు రాష్ట్ర గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని, ఆర్టీసీ కార్మికుల పొట్టకొడుతున్నరని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ పార్టీకి ఆర్టీసీ కార్మికులందరం మద్దతుగా నిలుస్తామని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, కార్పొరేటర్లు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

- ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాసనసభ నియోజకవర్గం పరిధిలో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల షిఫ్టింగ్, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, నూతన ఓటరు నమోదు, ఎన్నికల సందర్భంగా పొలిటికల్ పార్టీలు పాటించాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ముందస్తు ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 1350కు మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో అదనపు ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామనీ, ఓటర్ల సౌలభ్యం కోసం కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను షిఫ్ట్ చేశామని తెలిపారు. ఈ విషయంలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్న భవనాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నందున పోలింగ్ కేంద్రం ప్రాంతం (లోకేషన్) మారే అవకాశాలు ఉంటాయనీ, ఈ విషయంలో రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు మారే వివరాలను సమావేశంలో అధికారులకు, రాజకీయ పార్టీల నాయకులకు కలెక్టర్ తెలియజేశారు. అనంతరం ఆయా రాజకీయ పార్టీల నాయకులు సలహాలు, సూచనలు చేయగా కలెక్టర్ స్పందిస్తూ వాటిని పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు (ఈఆర్వో)లు ప్రతి ఒక్కరూ అన్ని పోలింగ్ కేంద్రాలను స్వయంగా వెళ్ళి పరిశీలించాలని ఆదేశించారు. ఈ విషయంలో అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన నూతన ఓటర్ కార్డు కోసం, నివాస స్థలం మార్పు, నేమ్ కరెక్షన్, ఏజ్ కరెక్షన్‌లకు ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫారమ్ 6,7,8 లకు సంబంధించి బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వో)ల వద్ద నుంచి స్వీకరించిన వాటిని జాగ్రత్తగా అప్లోడ్ చేయాలనీ, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఉండేలా ఓటర్ల జాబితా తయారీకి అన్ని చర్యలను పారదర్శకంగా తీసుకుంటున్నామని, దీనికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తమ సహకారాన్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, మల్కాజిగిరి, కీసర ఆర్డీవోలు శ్యామ్‌ప్రకాశ్, రాజేశ్‌కుమార్, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని రాజీవ్ గృహకల్ప కాలనీ



- సీపీఐ(ఎం) కార్యదర్శి ఎన్.బాలపీరు

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ ఏర్పడి 16 సంవత్సరాలు అయినా అభివృద్ధికి నోచుకోవడం లేదు.. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్న దని సీపీఐ(ఎం) ఆర్‌జీకె కార్యదర్శి ఎస్.బాల పీర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. రాజీవ్ గృహ కల్ప కాలనీలో రోడ్లు, డ్రయినేజీ, మంచి నీటి సమస్య, కరెంటు ట్రాన్సాఫార్ల దగ్గర ఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నా రు. బస్తీ దావఖానలో పూర్తి స్థాయిలో మెరుగైన సౌకర్యం కల్పించాలని రక్త పరీక్షలు చేయాలని, గతంలో మాదిరిగా బ స్సు సౌకర్యం కల్పించాలని, కమ్యూనిటీ హాల్, గ్రంథాల యం ఏర్పాటు చేయాలని, రాజీవ గృహకల్ప ప్రజలకు స్మశా న వాటిక ఏర్పాటు చేయాలని ఎస్.బాలపీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు పి.స్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్వెస్టిచర్ వేడుక నిర్వహించిన టీవీఆర్ స్కూల్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్‌లో అకాడమిక్ సెషన్ 2023-2024 కోసం శుక్రవారం అపురూప కాలనీ నందు స్టూడెంట్స్ "క్రమశిక్షణ మండలి" ఏర్పాటు చాలా వైభవంగా గౌరవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బిఎస్. రామ్మోహన్ రావు (చిల్డ్రన్ వెల్ఫేర్ కమిటీ మేడ్చల్ - మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ తెలంగాణ ప్రభుత్వ లైవ్ బిహేవియరల్ కోచ్) అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు వారి చేతుల మీదుగా "కెప్టెన్సీ బ్యాడ్జెస్" అందజేశారు. ఆయన మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ దృఢ సంకల్పం వంటివి అలవడుతాయన్నారు. నిర్భయంగా నిజాయితీతో అంకితభావంతో ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాల ద్వారా వికాసవంతమైన జీవితానికి పునాదులు వేస్తాయని తెలిపారు. నూతన విద్యా విధానంతో విద్యా బోధన అందిస్తున్న టీవీఆర్ యాజమాన్యానికి, ఈ కార్యక్రమానికి సారథ్యం వహించిన వ్యాయామ అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. వీరి అసిస్టెంట్ "గిరి" పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు పనిచేయాలి



- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజక వర్గం బోయిన్‌పల్లిలోని పీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి నివాసంలో శుక్రవారం హత్ సే హత్ జోడో యాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్, పీసీసీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళ్ రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజక వర్గంలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా హత్ సే హత్ జోడో యాత్ర చేసి, ప్రజా సమస్యలపై ఇంటింటికి తిరిగి తెలుసుకోవాలని నాయకులందరినీ ఆదేశించారు. ఈ మేరకు హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించాలని తెలియచేశారు. కూకట్‌పల్లి నియోజక వర్గంలో అన్ని డివిజన్ కమిటీలు పూర్తయ్యాయని ఇంకా కావాల్సిన కమిటీలను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ యాదవ్, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, కూకట్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మేకల రమేష్, కేపీహెచ్‌బీ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని వీవిఎన్ కాలనిలో రూ. 22 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పనులు వేగవంతగా పూర్తి చేయా లని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ. లౌక్య, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, బాబు, సత్యనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ నగర్ ,గురుమూర్తి నగర్ ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్ ప్రారంభం కానున్న సందర్భంగా శుక్రవారం నిర్మాణ పనులును స్థానిక బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు త్వరగా కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వచ్చే విధంగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. డివిజన్ నాయకులు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చెరువును సుందరీకరించడమే లక్ష్యం



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

చెరువును సుందరికరించడమే తన లక్ష్యమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలబ్ చెరువు సుందరీకరణలో భాగంగా రూ.1.83 కోట్లతో చేపడుతున్న అలుగు (తూము) నిర్మాణం, చెరువులో కలుషిత, వ్యర్థ జలాలు కలవకుండా మళ్లింపు పైప్ లైన్ నిర్మాణ పనులను ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఒకప్పుడు మురికి కూపం లాగా ఉన్న అలీ తలబ్ చెరువుకు మహర్దశ వచ్చిందన్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులు ప్రణాళికతో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు విశ్వం, రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు సురేష్ హరి, కోటేశ్వర రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృత్యుడి కుటుంబానికి అండగా నిలిచిన ఐఏఆర్ఈ యాజమాన్యం

- రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-దుండిగల్



దుండిగల్‌లోని ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల(ఐఏఆర్ఈ)లో కార్మికుడిగా గత 20 సంవత్సరాలు పనిచేసిన పిట్ల.రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న యాజమాన్యం మానవతా దృక్ప థంతో కార్మికుని కుటుంబానికి బాసటగా నిలిచింది. మృతుడి భార్య రాజమణి, కుమార్తెలు హారిక, లక్ష్మిలకు కళాశాల చైర్మెన్ మర్రి.రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీ సత్తిరెడ్డి, ట్రెజరరీ రాజేశ్వరరావు, ప్రిన్సిపల్ ఎల్ వి.నరసింహ ప్రసాద్ చేతుల మీదుగా రూ.4 ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి ఎటువంటి అవసరం వచ్చినా అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ప్రజా సమస్యలపై పాదయాత్ర

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దయార్ గూడలోని ప్రజా సమస్యల పైన, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అన్ని విభాగాల అధికారులతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జూపల్లి బస్తీ వాసులను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. రోడ్లు, డ్రయినేజ్, విద్యుత్ దీపాల వంటి సమస్యలు ఏ మున్నా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏ.ఈ శ్రావణ కుమార్, వాటర్ వర్క్స్ కుమార్, హార్టికల్చర్ విభాగం ప్రియాంక, ఎంటమాలజీ నరేశ్, ఏస్. ఆర్.పి వినయ్ కాంత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ బద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్న నాయకులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ రామారావు నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు 30 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా వేసుకున్నారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం గత 60 ఏండ్లలో, ఎన్నడూ లేని అభివృద్ధి కేవలం ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిందని అన్నారు. అందులో కైతలాపూర్ ఫ్లై ఓవర్, బాలానగర్ ఫ్లైఓవర్, రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి, ఎన్నో పార్కులు, కమ్యూనిటీ హాల్స్ ఇండోర్ స్టేడియంలో, ఇలా చెప్పుకుంటూ పోతే కళ్ళ ముందు జరుగుతున్న అభివృద్ధి చాలా గొప్పగా ఉందనీ తెలిపారు. అభివృద్ధిని చూసి ఆకర్షితులమై సీఎం కేసీఆర్, నాయకత్వంలో ఎమ్మెల్యే దిశా నిర్దేశంలోపని చేసేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు.

బాలనగర్ సర్కిల్(1) ఏసీఎస్ఓగా శుక్రవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీ గంప శ్రీనివాస్ ను కలిసిన బాలానగర్ సర్కిల్ (1) రేషన్ డీలర్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుడు బీసు వెంకటేశం గౌడ్ తోపాటు, డీలర్స్ బృందం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సర్కిల్ (1)రేషన్ డీలర్లు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అముర ఇంద్రసేన గుప్తా, కార్యదర్శి మధుసూదన్ యాదవ్, సభ్యులు గూడ శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ సాజిద్, మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ప్రిన్సిపల్ సునీల్ నేగి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యత అని పల్లవి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీల్ నేగి అన్నారు. శుక్రవారం పాకాల కుంటలోని పల్లవి మోడల్ స్కూల్ యాజమాన్యం మల్కా కొమరయ్య సౌజన్యంతో హరితహార కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని ఖాళీ స్థలంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సునీల్ నేగి మాట్లాడుతూ చెట్లు పెంచడం వలన పర్యావరణ కాలుష్యం కాకుండా మంచి వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. తద్వారా ఆక్సిజన్ పుష్కలంగా లభిస్తుందన్నారు. పరిసరాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళే ఉద్దేశ్యంతో తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వేద్య రావు, సుజన్ జాన్, విగ్నేష్ ,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆరోగ్యమే మహాభాగ్యం అని రంగారెడ్డి డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకట్ రామ్ రెడ్డి నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మార్షల్ ఆర్ట్స్ ఫిట్ నెస్ " సెంటర్ స్థానిక కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్, స్థానిక బస్తీ వాసులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



నాలుగో రోజుకు చేరుకున్న ఎమ్మెల్యే పాదయాత్ర



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న పాదయాత్ర శుక్రవారం నాలుగవ రోజుకు చేరింది. కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీలలో స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ కొనసాగుతున్నారు. పాదయాత్రలో ప్రధానంగా అంజయ్య నగర్, పాములబస్తీ, హరిజన బస్తీ, హస్మత్ పేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలో హస్మత్‌పేట చెరువు వద్ద కల్వర్టు నిర్మించి, అభివృద్ధి చేసినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుతూ మహిళలు మంగళ హారతులతో ఆశీర్వదించారు. అలాగే డ్రయినేజీ పూడిక తీతవల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అక్కడున్న అధికారులకు సూచించారు .అలాగే కొంత మంది మహిళలు డబుల్ బెడ్ రూమ్, పింఛన్‌లకు సంబంధించి వినతి పత్రాలను అందించగా వాటిని స్వీకరించి, సంబంధిత అధికారులకు అందుబాటులో ఉండి సమాచారం అందించాలని తెలిపారు. ఈ పాదయాత్రలో మహిళలు, అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సాదర స్వాగతం పలుకుతూ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యాంలో పేదల ఇండ్ల నిర్మాణం



నవతెలంగాణ-మల్కాజిగిరి

రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో పేదల ఇండ్ల నిర్మాణం పథకానికి ఐదు లక్షల రూపాయల రుణ సహాయం ఉంటుంది అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్‌లో శుక్రవారం నాడు గౌతమ్ నగర్ గేటు నుండి కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం పాదయాత్రలో నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. కాలనీ సమస్యలు తెలుసుకుంటూ రానున్న కాలం ఇందిరమ్మ రాజ్యం వస్తుందని రూ. 500 లకే సిలిండర్, రూ. 4000 వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ రూ. 5 లక్షలకు పెంపు, పేదలకు ఇల్లు నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సహాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మరెన్నో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, జీవన్ రెడ్డి, షేక్, జానయ్య సత్యనారాయణ, యాదగిరి, రాములు, గుత్తి రామచందర్, శ్రీనివాస్ గౌడ్, బి.కె శ్రీనివాస్, ఉమేష్ సింగ్, కేశెట్టి రాములు, మొహమ్మద్ అలీ, రెబ్బ వాసు, ఎమ్మార్ శ్రీనివాస్ యాదవ్, విట్టల్ ముదిరాజ్, నాగేష్ గౌడ్, రాజేష్ గౌడ్, జాన్, ఉదయ్ బాబు, బుచ్చిబాబు, భాస్కర్, మోహన్ యాదవ్, మాధవి, సుధా, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ ప్రారంభించిన కార్పొరేటర్



- కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజలకు తాగునీటి ఎద్దడి నివారించడమే తన లక్ష్యమని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్, శ్రీ వివేకానందనగర్, తులసీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్‌తో పాటు జలమండలి డీజీఎం రవికుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మూర్తిలతో కలిసి తాగునీటి పైపులైన్ పనుల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత తాగునీటి పైపు లైన్ సామర్థ్యం తగ్గడంతో, ప్రెజర్ కారణంగా నీటి ఎద్దడితో స్థానికులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించి, నూతన పైపులైన్ కోసం నిధులు కేటాయించారన్నారు. డివిజన్ అ ధ్యక్షులు లింగాల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, జాహేద్ షరీఫ్ బాబా, జగన్నాథం, టీఆర్ఎస్ రాజు, రామ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కళ్యాన్ నాయక్, రొయ్యల శివ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లోని అరబ్ షాహ్ బాబా దర్గా రిటైనింగ్ వాల్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముస్లిం మత పెద్దలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. పనుల్లో జాప్యం జరగకుండా వేగవతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చూపుతున్న చొరవకు పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనుల దృష్ట్యా స్థానికులు, ముస్లిం పెద్దలు రాష్ట్ర సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సలావుద్దీన్, మహమ్మద్ యూసఫ్, మహమ్మద్ వాహేద్, అఫ్జల్, జాహంగీర్, సిస్వన్, మహమ్మద్ సాజిద్, మస్జీద్ పెద్దలు పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మానస అనే విద్యార్థిని, అనుమానస్పదంగా మృతి చెందింది. కళాశాల యాజమాన్యం విద్యార్థిని తల్లికి కళ్ళు తిరిగి పడిపోయిందంటూ, ఫోన్ చేశారు. కాలేజీకి వెళ్లిన తల్లి అపస్మారక స్థితిలో ఉన్న కూతురిని చూసి వెంటనే స్థానికంగా ఉన్న అనన్య ఆస్పత్రికి తీసుకెళ్లగా, అప్పటికే చనిపోయిందని వైద్యులు నిర్ధారించారు.

ఇటీవల బీజేపీలో చేరిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ శుక్రవారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ఇంటికి వెళ్ళి కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్కాజిగిరిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసి, వచ్చే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించాలన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నేరేడ్‌మెట్



సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలి



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధి లోని పిండి నారాయణ రెడ్డి కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్లి డ్రయినేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని హస్తినాపురం డివిజన్ బి.అర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారికి కాలనీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధి కి ఎనలేని కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిది అని, వారి సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి చెందిందన్నారు. పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే, సంబంధిత జి. హెచ్.ఎం.సి అధికారులతో చర్చించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని సత్యం చారి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కూకట్‌పల్లి శ్రీ చైతన్య కాలేజీలో మానస అనే విద్యార్థి మృతికి కారకులైన కళాశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థి మానసా లాగా ఎందరో విద్యార్థులు కార్పొరేట్ కళాశాల ఒత్తిడిల వల్ల ప్రాణాలు విడిచినట్లు తెలిపారు. శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాల ఒక బ్రాంచిపై గుర్తింపు తీసుకుని వందల బ్రాంచులు పెట్టినా ఇంటర్మీడియట్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేకసార్లు శ్రీ చైతన్య, నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినా పట్టించుకో లేదన్నారు. ఈ రెండు కళాశాలలకు ఇంటర్మీడియట్ బోర్డు కొమ్ము కాస్తుందన్నారు. విద్యార్థుల మృతికి కళాశాల యజమాన్యం ఒక కారణం అయితే ఇంటర్మీడియట్ బోర్డ్ నిర్లక్ష్యం మరో కారణం అన్నారు. కార్పొరేట్ కళాశాలలు ఇచ్చే ముడుపులకు అధికారులు లొంగుతూ వారి అరాచకాలను చూడనట్లుగా వ్యవహరిస్తున్నా రన్నారు. పేద బడుగు బలహీన విద్యార్థులు ఈ కార్పొరేట్ కళాశాలలో చేరితే బాగా చదువుకుంటమేమో అని తల్లిదండ్రులకు ఒత్తిడి చేసి మరి శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాలలో అడ్మిషన్ తీసుకుని ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను విద్యార్థులు తల్లిదండ్రులు నమ్మొద్దన్నారు. ఈ కళాశాలల్లో పైనపటారం లోన లొటారం తప్ప ఎక్కడా కనీసం మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. కనీసం భోజనాలు కూడా సరిగా ఉండవనీ, అలాంటి కళాశాలల్లో రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ఎందుకు ఇంటర్మీడియట్ బోర్డు శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిజంగా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులకు విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ రెండు కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.



తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి అక్కేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



వినోద్‌కుమార్‌ను కలిసిన కుమారస్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమార స్వామి మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కులవృత్తులకు ఆర్థిక చేయూత, కులవత్తుల్లో ఆధునీకరణ, బీసీ సమస్యలపై చర్చించారు.

నగరంలో నేడు..

1. మలుపు బుక్స్, హైదరాబాద్ నిర్వహణలో విద్వేషపు విశ్వగురు పుస్తకావిష్కరణ సభ శనివారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్ తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరగనుంది.
2. సంతోష్ నగర్ ఐ ఎస్ సదన్ సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల సీఐటీయు అల్ ట్రేడ్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశం శనివారం ఉదయం 10:30గంటలకు ఉంటుంది.
3. సౌత్ జిల్లా కమిటీ కార్యాలయం ఏకే భవన్ లో శాంతి అండ్ సాలిడారిటీ ఫోరమ్ వర్క్ షాప్ శనివారం ఉదయం 10:30 గంటలకు ఉంటుందని పార్టీ సీనియర్ నాయకులు పి.నాగేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐపీఎస్ఓ రాష్ట్ర నాయకులు జి.రఘుపాల్ హాజరుకానున్నారని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT:: AT:: HYDERABAD
I.A.NO.1109 OF 2022
IN
O.S.NO.199 OF 2018

BETWEEN:
M/s.IDBI Bank Ltd, Santoshnagar Cross Road, Hyderabad .....Petitioner/Plaintiff
AND
M/s.Murthy Steel and others ....Respondents/Defendants
To:
1. Smt. RAMA W/o. Late Kadavalli Murthy, Aged about 50 years, Occ: House hold, R/o. H.No. 8-2-32, Vaishali Nagar, Cham papet, Saroornagar, Hyderabad - 500058, TS. ....Respondent No.4
2. Mr. K. SIVA KUMAR S/o. Late. Kadavalli Murthy, Aged Major, Occ: Student, R/o. H.No.8-2-32, Vaishali Nagar, Champapet, Saroornagar, Hyderabad - 500058. T.S. .....Respondent No.5

The Petitioner filed the above numbered IA against you for permiting the petitioner to condone the delay of (18) days caused in filing the petition Under Order 22 Rule-4 of CPC and Under Order 22 Rule 9 of CPC and the same stands posted to 17-08-2023 for your appearance in person or through duly appoint Advocate at 10-30 AM and if you fail to so appear, the matter will be decided on merits, in absence.

//BY ORDER OF THE COURT//
V. SURESH BABU
Advocate
Office at : Hyderabad, Mobile No. 9392434289
Counsel for the Petitioner

IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT:: AT:: HYDERABAD
I.A.NO.1110 OF 2022
IN
O.S.NO.199 OF 2018

BETWEEN:
M/s.IDBI Bank Ltd, Santoshnagar Cross Road, Hyderabad ....Petitioner/Plaintiff
AND
M/s.Murthy Steel and others ....Respondents/Defendants
To:
1. Smt. RAMA W/o. Late Kadavalli Murthy, Aged about 50 years, Occ: House hold, R/o. H.No. 8-2-32, Vaishali Nagar, Cham papet, Saroornagar, Hyderabad - 500058, TS. ....Respondent No.4
2. Mr. K. SIVA KUMAR S/o. Late. Kadavalli Murthy, Aged Major, Occ: Student, R/o. H.No.8-2-32, Vaishali Nagar, Champapet, Saroornagar, Hyderabad - 500058. T.S. .....Respondent No.5

The Petitioner filed the above numbered IA against you and petitioner is praying to set aside the abatement of the suit Under Order 22 Rule 9 of CPC and the same stands posted to 17-08-2023 for your appearance in person or through duly appoint Advocate at 10-30 AM and if you fail to so appear, the matter will be decided on merits, in absence.

//BY ORDER OF THE COURT//
V. SURESH BABU
Advocate
Office at : Hyderabad, Mobile No. 9392434289
Counsel for the Petitioner

IN THE COURT OF THE HON'BLE XVIII SENIOR CIVIL JUDGE; CITY CIVIL COURT:: AT:: HYDERABAD
I.A.NO.1111 OF 2022
IN
O.S.NO.199 OF 2018

BETWEEN:
M/s.IDBI Bank Ltd, Santoshnagar Cross Road, Hyderabad ....Petitioner/Plaintiff
AND
M/s.Murthy Steel and others ....Respondents/Defendants
To:
1. Smt. RAMA W/o. Late Kadavalli Murthy, Aged about 50 years, Occ: House hold, R/o. H.No. 8-2-32, Vaishali Nagar, Cham papet, Saroornagar, Hyderabad - 500058, TS. ....Respondent No.4
2. Mr. K. SIVA KUMAR S/o. Late. Kadavalli Murthy, Aged Major, Occ: Student, R/o. H.No.8-2-32, Vaishali Nagar, Champapet, Saroornagar, Hyderabad - 500058. T.S. .....Respondent No.5

The Petitioner filed the above numbered IA against you and petitioner praying this Hon'ble court may be pleased to permit the petitioner/ Plaintiff to bring the LRs of the deceased defendant No.2 i.e. Respon dent No.4&5 herein as defendant No.4 & 5 in the above suit and the same stands posted to 17-08-2023 for your appearance in person or through duly appoint Advocate at 10-30 AM and if you fail to so appear, the matter will be decided on merits, in absence.

//BY ORDER OF THE COURT//
V. SURESH BABU
Advocate
Office at : Hyderabad, Mobile No. 9392434289
Counsel for the Petitioner

PUBLIC NOTICE

NOTICE is hereby given to the General Public that my Client Sri Balakrishna Thigulla, S/o Late Sri.Thigulla Gangaiah, H.No: 5-5/22/41, Telephone Colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri District, Telangana-500092, purchasing the property mentioned in the schedule hereto, from Sri. Bokka Shyam Sunder Reddy S/o. Sri B. Srinivas Reddy holding registered Sale Deed no.5004/2013 dated: 22.11.2013 SRO Ghatkesar Situated at Sushanth Nagar Colony more specifically mentioned in the schedule of property.

All persons claiming an interest in the said property or any part thereof by way of sale, gift, lease, inheritance, exchange, mortgage, charge, lien, trust, possession, easement, attachment or otherwise howsoever are hereby required to make the same known to the undersigned at his office within 7 days from the date hereof, failing which the said sale will be completed, without any reference to such claim and the same, if any, shall be considered as waived.

DESCRIPTION OF SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of House site bearing Plot No.711, admeasuring 200 Sq.Yards or 167 Sq. Meters in Survey Nos.120, 121 & 122, in Layout Plan of "Sushanth Nagar Colony" Situated at Ghatkesar Village & Revenue Village under Ghatkesar GP and Mandal, Medchal-Malkajgiri (earlier Ranga Reddy District), Under S.R.O Ghatkesar, Ranga Reddy East District and bounded by: **North:** Plot No.712, **South:** Plot No.710, **East:** 25 Feet Wide Road, **West:** Plot No.690

Sd/- D.S.PAVAN KUMAR, Advocate
H.No: 1-7-170, Bakaram, Musheerabad, Hyderabad-20, Mobile No. 9000212155
Date: 05.08.2023
Place: Medchal-Malkajgiri District

మహారాజశ్రీ మర్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐఏ 1856 / 2017
ఇన్
ఓఎస్ 331 / 2017

వేగినాటి ఓసూరా రెడ్డి ...పిటీషనరు/వాది
వర్సెస్
జక్కా ప్రకాష్ మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు ,
ఆర్ 2 మునుగనూరి వెంకట సత్య నారాయణ తండ్రి చెన్న క్రిష్ణయ్య రిటైర్డ్ ఉద్యోగి, డోర్ నెం.4-202 హస్తినాపురం నాగార్జున సాగర్ రోడ్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబరు దావాను వాది మీ పైన మరియు మరికొంత మంది మీద దావా దాఖలు చేసి ఉన్నారు ఈ దావా సందు మధ్యంతర ఉత్తర్వులు కోరుచూ పై నెంబరు ఐఏ ను దాఖలు చేసి ఉన్నారు ఈ ఐఏ నందు కోర్టు నుంచి నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకోనకుండ కాలయాపన చేయుచున్నారు కావున కోర్టువారు మీకు పేపరు ప్రకటన ద్వారా దావా సమానులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు కావున మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల వాయిదా 17-08-2023 తేదీన ఉ॥ 10.30 గం॥లకు మీరు స్వయముగా కాని లేదా వకీలు గారి ద్వారా హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనగలరు లేని యెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మాణించ బడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులత్ //
వాయిదా: 17-08-2023
ఇ. శారధ M.A.B.L.
అడ్వకేట్
మర్కాపూర్-53316,
ప్రకాశం జిల్లా

IN THE COURT OF THE HON'BLE XXVII th ADDITIONAL CHIEF JUDGE AT : SECUNDERABAD
A.S.NO. 49 OP 2022

Between:
Khatijabee @ Khatija Begum & others ....Appellant
AND
Dist. Treasury Officer. Pune & another .....Respondents

NOTICE TO RESPONDENT NO.2

To
THE ALL CONCERNED
Sir/Madam

Please take notice that the above named Appellant and her children filed the above case for the Status Declaration, before the Hon'ble XXVII th Additional Chief Judge, C.C.C. At: Secunderabad and that the Hon'ble court was pleased to order notice to you and the case is posted to 21-08-2023 for your appearance, at 10.30 A m in person or by your authorized representative, before the Hon'ble court.

If you fail to attend before the said Hon'ble court on 21-08-2023 by 10.30AM the case will be decided Exparte and the Exparte orders will be passed.

// **BY ORDER OF THE COURT** //
Mrs.CH.Sunitha M.Com., LLM
ADVOCATE
C/o.Cherla Advocates & Associates
10-1-669, Lane No.5, Street No.10,Near Kasturiba College, West Maredpally, Secunderabad-26,Telangana State
Cell: 9603264992

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO.3020.OF 2023

Between:
Katakam Suvarna and others. ....Plaintiffs
AND
(1) The Thasildar,Asifnagar Mandal, Hyderabad District,T.S.
(2) All Concerned .....Defendants

Please take notice that the above named Plaintiffs have filed a suit for Declaration to declare the Plaintiffs as legal heirs of Late Katakam Laxminarayana,and the same is stand posted on 16-08-2023, if anybody having any objection in the above suit, appear at 10:30 A.M.before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law

//**BY ORDER OF THE COURT**//
K.SHASHI REKHA
ADVOCATE
D.No.11-1-889/10,Mahesh Nagar, Seetharambagh, Mallepally Road,Hyderabad-01, Cell: 9346907430-9133074494

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.NO.4015 OF 2023

Between:
State Bank Of Bank India ......Plaintiff
vs
M/s. BHAGYA SREE CNC TECHNO CRAFTS & Others .....Defendent
To,
D2 Mr.M.Raghupathi Naidu, H.No.6-2- 119/2, Road No.5, Shobhana Colony, Balanagar,Rang Reddy Dist, Hyderabad -500042

Whereas the Plaintiff Bank has institued the suit for recovery if money aginst Defendant No.2 for a sum of Rs.3,04,742/- with current and future interest costs and other reliefs, the Hon'ble court posted above case on 14.08.2023 at 10:30 A.M. for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//**BY ORDER OF THE COURT**//
S.INDIRA DEVI
ADVOCATE
H.No.17-1-388/P/18,Poornodaya colony, Saidabad, Hyderabad, T.S. Cell:984972122

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE-CUM-ADDL.. FAMILY COURT RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
G.W.O.P.No. 17 of 2023

BETWEEN:
Arpita Ghosh and another ... Petitioner
AND
All Concerned ...Respondent
To
All Concerned

To take notice that the Petitioners filed the above Guardians and Wards Original Petition seeking permission to sell the petition schedule property which stands in the name of late sudiptaghosh died on 30.10.2022 and legal heir minor daughter of the petitioner i.e. HinayaGhosh, by appointing the petitionervizArpita Ghosh as natural mother and guardian of the minor daughter, the above petition is posted on 14-08-2023. If any person or persons have any objections with regard to Petition Schedule property and claim, they may appear before the Hon'ble Court on 14-08-2023 at 10.30 Am by person or through an Advocate, failing which the matter will be decided on merits.

PETITION SCHEDULE OF PROPERTY

All that the open Flat No.207, 1st Floor in Survey No.85 part and 86 with an undivided share of 26.50 Square yards(out of 1156 Sq. yards) along with build-up area of 750 Sq. feet (including common area)in the building known as Sri Sai Residency situated at NallagandlaVillage, Serilingampally Mandal and Municipality, R.R. District,, TS, bounded by:
North: Open to Sky,
South: Staircase and Open to Sky,
East: Corridor
West: Open to Sky

// **BY COURT OF THE ORDER** //
NEERAJ NAIDU
Advocate
HIG-81,9TH Phase, KPHB Colony, Kukatpally. Hyderabad-72

IN THE COURT OF THE HON'BLE IIIrd SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S.NO 200 OF 2019

BETWEEN:
STATE BANK OF INDIA,
R.A.C.P. Center, Administrative Office, 3 rd Floor, Patny Circle, Secunderabad -500003 ....Plaintiff Bank
AND
M/s. PEDDIKONDA REDDY VEMA REDDY. ....Defendant

NOTICE

To,
M/s.PEDDIKONDA REDDY VEMA REDDY,S/o.P.V.RAMANA REDDY, Age: 58 year, Occ: Business. R/o:H.No.6-3-628, Flat No.402, Manoj Aparments., Anand Nagar Colony, Khairathabad, Hyderabad-502034,

Please take notice that, the plaintiff bank has filed suit against you defendant for recovery of money amounting to **Rs.3,57,241/-** [Rupees Three Lakhs Fifty Seven Thousand Two Hundred and Forty One Only], Vide O.S. No: 200 of 2019 before Honorable III rd Senior Court, Secunderabad, while the summons send are returned un served Hon'ble court has directed the plaintiff bank for Substitute Service by causing Publication in News Paper.

Hence you defendant above hereby informed to take notice in above **O.S 200 of 2019** which is posted for your appearance on **21.08.2023** before the Honorable court III rd Senior Civil Judge, City civil court At Secunderabad **in person or through your Counsel, failing which the matter will be decided by the Honorable Court in your absence setting you Ex-parte in accordance with Law.**

(BY ORDER OF THE COURT)
SD/-
M/S: SATYAVOLU ARUN KUMAR
K. SWAPNALATHA,
G. SIDDAPPA,
ADVOCATE
218, 2'nd Floor, Kubera Towers, Narayanguda, Hyd - 500 029, **(M)** 9618038279, 9246585485,

---

IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No.3727 OF 2023

BETWEEN:
1) Sri. Hunna Sudarshan S/o Late Sri.Hunna Gurupadapps, aged about 58 years, Occ: Private employee, R/o.H.No.1-1-316/F, Bapu Nagar,Chikkadpally, Hyderabad.
2)Smt.Mulla Kavitha W/o.late Nidugundu Chandra Shekar, D/o Late Sri.Hunna Gurupadappa, aged about 53 years, Occ: House wife, R/o.Q.255, Asbestos colony, Jagdhgiri Gutta, Balanagar, Hyderabad.
3)Smt.Lalamgari Anitha W/o Sanjay Kumar Lalamgari. D/o Late Sri.Hunna Gurupadappa, aged about 49 years, Occ: House wife, R/o.H.NO.22-857, Road No.6, Phase-3, Vinayaka Hills, East part, Almasguda, Badangpet. R.R. district
4)Smt.Vijaya Lakshmi W/o B.Baswaraj D/o Late Sri.Hunna Gurupadappa, aged about 45 years, Occ: private emplyee, R/o.H No.7-895/ 402/2,1st floor, Subash Nagar, Last Bus Stop, Near hanuman Temple, Qutubullapur, Medchal-Malkajgiri
5)Smt. Honna Rajeshwari W/o Late Sri.Honna Ravi, aged about 52 years, Occ:Housewife, R/o.H.No.1-1-316/F, Bapu Nagar, chikkadpally, Hyderabad
6)Smt.Honna Vaishnavi D/o Late Sri.Honna Ravi, aged about 21 years, Occ: Student, R/o.H.No.1-1-316F, Bapu Nagar, chikkadpally, Hyderabad.
.....PLAINTIFFS
AND
1) The Mandal Revenue Officer/ Tahisadar Musheerabad, Mandal, Chikkadpally,Hyderabad.
2) All Concerned. ....DEFENDANTS

TO.
ALL THE CONCERNED

Take Notice that the Petitioners herein have filed the above O S for Declaration of legal heir of Honna Sumitra Bai, against the MRO/Tahsildar, Musheerabad, Hyderabad and all the concerned That the above case is posted on 30-08-2023 for your appearance before the Hon'ble court. If any person or persons have any objection for declaring legal heir of petitioners, then they may appear in person or through their counsel on the above referred date at 10:30 A.M.before the Hon'ble X.Junior Civil Judge, City Civil Court, Hyderabad and put forth their objection if any, failing which order will be passed in their absence.

(BY THE ORDER OF THE COURTY)
C.SHIVA LAL
ADVOCATE
H.No.14-11-96, MANGALHAT, Hyderabad 500 006
Cell: 9848076367

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XXVII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 161 of 2023

Between:
Mr. Gandham Padmakar Naidu @ G. Padmakar Naidu @ Padmakar Naidu Gandham ..Petitioner
AND
Mr. Shabavath Vijay Kumar & Others ....Respondents
To,
1. Mr. Ramavath Mangthya S/o Ramavath Keevlu,Aged: Major, Occ: Owner of the Crime Vehicle R/o. H. No.19-1-1062/1, Bahadur pura X Road,Bahadurpura, Hyderabad, Telangana State.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 2) for compensation of Rs.8,00,000/- and the same is posted for your appearance on 22-08-2023. You are advised to appear on 22-08-2022 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic,Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9849531963

BEFORE THE MOTORA XII ADDLCHIEF JUDGE: C.C.C. ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- AT: SECUNDERABAD
O.P. No. 936 of 2022

Between:
Master.Burani Praneeth Kumar @Praneeth@B. Pranay ....Respondents
And
Mr. Sujeet Sah@Sujit Sah & others .... Petitioners
To,
1. Smt. Premavathi Barma W/o. Harinarayan Aged about: Major, Occ: Owner of the Crime Vehicle, R/o. Plot.No. 10, B.No. 15 Auto Nagar, Hayath Nagar, Hayath Nagar (M), R.R.District,-Telangana State.-501 505.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 2) for compensation of Rs.5,00,000/- and the same is posted for your appearance on 08.08.2023. You are advised to appear on 08.08.2023 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9849531963

IN THE COURT OF HON'BLE 1 ST ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
O.S. No. 314 OF 2023

BETWEEN:
1. Thati Savithramma S/o Late Thati Muthyalu, Aged about: 67 years, Occ: Household,
2. Thati Pandu S/o Late Thati Muthyalu,Aged about: 46 years, Occ: Business,
3. Thati Mallesh S/o Late Thati Muthyalu,Aged about: 43 years, Occ: Business,
4. Thati Dhanunjaya S/o Late Thati Muthyalu,Aged about: 41 years, Occ: Pvt. Employee,R/o H.No.9-4, Lalitha Nagar,Konark Theatre Lane,Dilsukhnagar, Hyderabad.
5. E. Rajya Lakshmi W/o Late E. Dhanunjaiah,D/o Late Thati Muthyalu,Aged about: 47 years, Occ: Household,R/o Plot No.40, Huda Sai Nagar,Sushma Theatre Road, Vanasthalipuram,Hyd.
--- Plaintiffs
AND
1. The Tahsildar, Kapra Mandal, Medchal-Malkajgiri District.
2. All concerned --- Defendants
To
All concerned --- Defendant No.2

Please take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs of Late Thati Muthyalu and the same is posted on 22-08-2023, if any person/s having any objection / claims kindly appear either in person or through an Advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

// **By Order of Court**//
Sd/-
T. NARSIMHA REDDY
ADVOCATE
H.No.1-7-99/A, "Arunodaya", Beside 'Sony Centre' Kamalanagar, ECIL Post, Hyderabad - 062
Cell: 9849373312

IN THE COURT OF HON'BLE V ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT:L.B.NAGAR
A.S. No. 4 OF 2015

Between:
Hetero Drugs Limited ... Appellant
AND
C.V. Chandra Mouli & others ... Respondents
To, (R-1) C.V. Chandra Mouli, S/o Siddaiah, Aged 33 years, R/o. H.No. 86-1-254, Balaji Nagar, Near Balaji Bakery, KPHB Colony, Kukatpally, Hyderabad ... Respondent No.1

Please hereby take notice that, the above named Appellant has filed the above Appeal Order XLI, Rule 1 of CPC aggrieved by the decree and judgment passed in OS No. 1899 of 2011 dated 07.11.2014, on the file of Hon'ble II Addl. Senior Civil Judge, Ranga Reddy Dist. The above Appeal is pending on the file of Hon'ble V Addl. District Judge, R.R.Dist at L.B.Nagar and the above appeal has been posted for your appearance on 24-08-2023. Hence, you are make it convenient to appear before the Hon'ble Court, on 24-08-2023 at 10:30 AM. Otherwise the matter will be decided on merits.

\\ **By order of the court** \\
M/s.
G. CHANDRA SHEKAR REDDY
Advocate
Plot No. 66, RTC Colony, Champapet, Hyderabad – 79.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 935 of 2022

Between:
Master.Burani Praneeth Kumar @ Praneeth@ B. Pranay ....Respondents
And
Mr. Sujeet Sah@ Sujit Sah & others .... Petitioners
To,
1. Smt. Premavathi Barma W/o. Harinarayan Barma,Aged about: Major, Occ: Owner of the Crime Vehicle,R/o. Plot No. 10, B.No.15 Auto Nagar, Hayath Nagar, Hayath Nagar (M), R.R.District,-Telangana State.-501 505.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 2) for compensation of Rs.5,00,000/- and the same is posted for your appearance on 08.08.2023. You are advised to appear on 08.08.2023 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic,Dwarakadas Colony, Begumpet, Hyderabad-16...
Cell: 9849531963

IN THE COURT OF PRL.SENIOR CIVIL JUDGE, AT :BIDAR,
E.C.A.No. 16/2017

Guramma and others ...Petitioners/ claimants
//versus//
Digamber and another ...Respondents

Subi-Petition under section 10 of E.C.Act.

PAPER PROCLAIMATION

TO,
R-2 DIGAMBER son of Pandharinath R/o Shivaji chowk, Basavakaliyan dist.Bidar now at Digamber Transportation, Miyyapur, Chowrasta Mehndi patnam road, Hyderabad Telangana ph. 9390093370

in the above case, several notice were sent to you- Respondent no.1 by this honourable court for your appearance and answer the claimant's claim, but you have notreceived and the same were unserved intentionally. So on the petition of the claimant, this court wants to give paper proclaimation in the NOW TELANGANA TELUGU NEWS PAPER, Hyderabad against you directing to appear in person or through any your advocate on 11-09-2023 at about 11.00 A.M. before this court, otherwise you will be placed as exparte and the case will be finalised and you will be held liable and responsible for the costs and consequences arising thereof.

Given under my hand and seal of the court on this the 14th day of July-2023 at Bidar.

PRL SENIOR CIVIL JUDGE
BIDAR
CHIEF MINISTERIAL OFFICER
Pri. Senior Civil Judge CJM Court
BIDAR (Karnatakal)

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
A.S.No. 171 of 2022

Between:
1.Sri.Palle Babu Rao Goud
2.Sri.K.Shankar ....Appellants/Defendants
And
Sri.G.Srinivas Goud Rep.by G.P.A Holder G.Vijaya Mohan Reddy ....Respondent/ Plaintiff
To
The Respondent/Plaintiff) Sri.G.Srinivas Goud, S/o.Sri. G.RajaGoud, Aged51 Years, Occ: Business, R/o.H.No.3-6-758/S-2, Shivalahari Apartments,Himayathnagar, Hyderabad, Rep by his GPA Holder,Sri.G.Vijaya Mohan Reddy, S/o.Sri.G.Srinivas Reddy, Aged 51 years, Occ: Business, R/o.Plot No.117, Samathapuri, Nagole, R.R.District. (vide Registered GPA No.21535/06).
... Respondent/ Plaintiff

NOTICE

Please take notice that the appellant by name Sri.Palle Babu Rao and Sri.Kongati Shanker, have preferred the above said appeal against the respondents, aggrieved by the judgment and decree passed in O.S.No.2343 of 2008, dated:30-11-2017, by the learned II Additional Senior civil Judge, Ranga Reddy District, At: L.B.Nagar; vide A.S.No.171 of 2022 on the file of the Hon?ble I Additional District Judge, Medchal-Malkajgiri District, At: Malkajgiri, and the same is posted on 08-08-2023 at 10-30 A.M, for your appearance either in person or through an advocate. If you fail to appear before the above said Hon'ble Court on that day, the case will be decided on merits in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/
M/s. V.SUNIL KUMAR,
SMT.P.JAYAMMA
SMT.D.SUJATHA
ADVOCATES,
Counsel for the Appellants/ Defendants
Plot No.37, H.No.9-55/8/A. Keshavlal Nagar, Road No.2, Behind NTR Statue, Hanuman Temple lane,Boduppal, Hyd-5000092
Cell No.9848376345

NOTICE TO DEFENDANT No.2/ALL CONCERNED
IN THE COURT OF THE HON'BL X JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD
O.S. No. 3716 OF 2023

Between:
Smt.Chakravarthy Srinivas Radha, & Three others .....Plaintiffs
AND
1. The Tahsildar, Himayath Nagar Mandal,
2.All Concerned ...Defendants
To
ALL CONCERNED

SUMMONS

The general public/All Concerned are hereby informed that the Plaintiffs in the above case have filed the Suit for Declaration to declare them, that they are the only only surviving Legal Heir of the deceased Late Chakravarthy Devarajan Srinivas against All Concerned. The above matter is posted to 30-08-2023. If any persons have got any objection for declaring them as only surviving Legal Heir of the deceased Late Chakravarthy Devarajan Srinivas, he/she/they may appear in the above designated Court at 10.30 a.m. in person or by an advocate duly instructed. Therefore make it convenient to attend the Court on the said date and time before the Hon'ble Court In the event of your failing to appear before the designated Court, matter will be heard and appropriate orders will be passed by the Hon'ble Court in accordance with law.

(BY ORDER OF THE COURT)
M S Thirunathan.
Sri.N.Omprakashe, Ms.Pavani
Smt.Sabitha, Ms.Nandini,
Ms.S.J.B.Jayavalli
Advocates
H.No.1-11-59/B, Chinna Thokatta, New Bowenpally, Secunderabad-11
Cell. No.9885177045
Email.thirunathan.s@gmail.com

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM XXVII ADDICHIE JUDGE C.C.C. AT: SECUNDERABAD
O.P. No.58 of 2023

Between:
Mr.KanteNareshe Naresh K. Naresh .....Petitioners
And
Mr.PanjariPurnaChander& others Respondents
To,
1. RATNADEEP SUPER MARKET PVT LTD., Rep. hy its Sandeep Agarwal, R/o H.No: Sy. No. 93, Shed No.1, Srikanth Reddy Estate, Kompally. Quthubullapur, Medchal-Malkajgiri District, T.S-500 014.
Present Address :-
RATNADEEP SUPER MARKET PVT LTD.,D.No. 18, Vikrampuri Colony, Manovikasnagar, Secunderabad, Hyd, T.S-500 009.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 2) for compensation of Rs.30,00,000/- and the same is posted for your appearance on 23-08-2023.You are advised to appear on 23-08-2022 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic,Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9849531963

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.No. 439 of 2023

Between :
Jakka Aparna Laxmi Kanaka Durga W/o. J.Venkateshwarlu, D/o. late Patthi Vinod Kumar,Aged about 47 years, Occ: Housewife,R/o. H.No. 10-10-170/601, Sri Sai Nagar,Peerzadiguda Village, Uppal Mandal,Medchal Malkajgiri District - 500094. ...Plaintiff
AND
1. Patthi Vedavathi W/o. late Patthi Vinod Kumar,Aged about 69 years, Occ: Housewife,C/o. Vanta Shala, SV Complex, 1-4-180/87,SBO Colony, H.T.Lane, Sainikpuri, Secunderabad - 500094.
2. Chilankuthi Swarna Laxmi W/o. C.Jayanth MohanD/o. late Patthi Vinod Kumar,Aged about 45 years, Occ: Housewife,C/o. Vanta Shala, SV Complex, 1-4-180/87,SBO Colony, H.T.Lane, Sainikpuri,Secunderabad - 500094.
3. Duggala Prasanna Laxmi W/o. D.Narayana Swamy D/o. late Patthi Vinod Kumar,Aged about 42 years, Occ: Housewife,R/o. III Floor, Manoj Mansion, H.No.16-11-20/4/11/68,Plot No.68, Malakpet, Hyderabad
4. The Tahsildar Hayathnagar Mandal, R.R.District.
5. All Concerned ...Defendants
To
All concerned

NOTICE

Whereas the above named plaintiff and Defendant No.1 to 3 as Legal Heirs of Late Patthi Vinod Kumar S/o. late Patthi Siddha Murthy, who died on 09-01-2022 in the above suit and in respect of the suit schedule properties i.e

SCHEDULE 'A'PROPERTY

All that piece and parcel of the House bearing No.127 in Category LIG in Phase I of Vanasthalipuram Residential Complex in Survey No.201 of Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy Districtadmeasuring total 125.00 Sq.Mtrs., equivalent to 150.00 Sq. Yards,is bounded by:North : House No.B.126 LIG
South : House No.B.128 LIG
East : House No.B.112 LIG
West : 6 Mtrs., Wide Road

SCHEDULE 'B'PROPERTY

All that the undivided 1/28th share, out of land admeasuring 1000 Sq.Yards equivalent to 836 Sq.Mtrs., situated at Plot No.20, Survey No.167 of Kukatpally Village, Ranga Reddy District,is bounded by:North : Plot Nos.27 and 28, South : 30' wide road, East : Plot No.19
West : Plot No.21

and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 08.08.2023 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// **By Order of the court** //
(J.V. RAMANA MURTHY)
Advocate
1-5-652/A, Road No.7, New Maruthi Nagar, Kothapet Hyderabad-500035
Mobile No.9642221152

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఎన్.రవికిరణ్‌కు వినతి



నవతెలంగాణ-అడిక్‌మెట్

గాంధీనగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ పావనివినయ్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఎన్ రవి కిరణ్ ను తన కార్యాలయంలో యువ నాయకులు వినయ్ కుమార్‌తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. గాంధీనగర్ అభివృద్ధి పనులు త్వరగా జరుగుతున్నాయి అన్నారు. ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులకు కావలసిన నిధులు మంజూరు చేయాలని కోరారు. త్వరలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అంబర్ పేట డివిజన్ పటేల్‌నగర్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, స్థానిక బస్తీ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ యాదగిరిరెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ,రమేష్, బీఆర్ఎస్ నాయకులు హైమద్, సంతోష్‌చారి పాల్గొన్నారు.

రాష్ట్రం లిక్కర్‌లో ఫస్ట్..లిటరేచర్‌లో లాస్ట్

- **బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వేముల రామకృష్ణ**



నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్ర ప్రభుత్వం హయాంలో మద్యం అమ్మకాల్లో మొదటి స్థానం ఉందని, లిటరేచర్‌లో ఆఖరి స్థానాన్ని పొందిందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వేముల రామకృష్ణ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ టెండర్లపై విద్యానగర్ బీసీభవన్‌లో బీసీ విద్యార్థి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వేముల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం టెండర్లపై ఉన్న ప్రాధాన్యత భావితరాల పౌరులైన విద్యార్థుల భవిష్యత్తుపై లేదన్నారు. దాదాపు 8వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి అంతే స్థాయిలో మద్యం బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మద్యం దుకాణాలు ఐదు రెట్లు పెరిగాయన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మూడు సంవత్సరాల కాలంలో 530 కోట్లు బకాయిలు విడుదల చేయలేదన్నారు. బీసీ గురుకులాలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేదని, ప్రయివేటు యూనివర్సిటీలను ప్రోత్సహిస్తూ రిజర్వేషన్లను తుంగలో తొక్కుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం మానుకోకపోతే తీవ్ర పరిణామం ఎదురుకోక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెంకట్, అరవింద్, బలరాం ,వంశీ ,వినోద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నాభి మిడ్‌టర్మ్ సీపీడీ-2023 జాతీయ సదస్సు ప్రారంభం

- **యువ వైద్యులకు ప్లాస్టిక్ సర్జరీలో రెండు రోజుల అవగాహన సదస్సు**
- **పాల్గొన్న ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.శశికళరెడ్డి**

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నేటి తరం యువ వైద్యులకు ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో అత్యాధునిక సాంకేతిక పద్ధతులలో వైద్య చికిత్సలు, నిర్వహణపై అవగాహన కల్పించే జాతీయ సదస్సులు ఎంతో దోహదం చేస్తాయని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళారెడ్డి అన్నారు. శుక్రవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో నేషనల్ అకాడమిక్ అఫ్ బర్న్స్ ఇండియా(నాబీ), ఉస్మానియా మెడికల్ కళాశాల ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో సంయుక్తాధ్వర్యంలో రెండు రోజుల నాబి మిడ్ టర్మ్ సీపీడీ - 2023 జాతీయ సదస్సును ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్లాస్టిక్ సర్జరీ వ్యవస్థాపకులు డాక్టర్ డీఎల్ఎన్ సదస్సు కో-చైర్మెన్, ఉస్మానియా సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్, సదస్సు ప్రధాన కార్యదర్శి ప్లాస్టిక్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పలుకూరి లక్ష్మి, అధ్యక్షుడు నరస్సు కోశాధి కారి, న్యూరో సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధరాల శ్రీనివాస్, సైంటిఫిక్ చైర్ పర్సన్ డాక్టర్ మణి కుమార్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆమె ఓఎంసీలో 1973 లో ప్లాస్టిక్ సర్జరీ విభాగాన్ని మొట్టమొదటగా ప్రారంభించిన వ్యవస్థాపకులు డాక్టర్ డీఎల్ఎన్ ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతో నేపథ్యం కలిగిన ఉస్మానియా మెడికల్ కళాశాలలో నిష్ణాతులైన వైద్య ఆధ్యాపకులతో ఎంతో మంది విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్లాస్టిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు యువ వైద్య విద్యార్థులకు నేటి తరం సాంకేతికతను అందిపుచ్చుకొని మరింత అవగాహన పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. ఇటువంటి సదస్సులను విద్యార్థులు అంది పుచ్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్, సదస్సు ప్రధాన కార్యదర్శి.ఓ.ఎంస్, ప్లాస్టిక్ సర్జరీ విభాగం తొలి మహిళా హెచ్‌వోడీ డాక్టర్ పలుకూరి లక్ష్మీ తదితరులు మాట్లాడారు. ఈ సదస్సులో దేశంలోని 3 వివిధ రాష్ట్రాల నుండి 32 మంది సీనియర్ ప్రొఫెసర్లు ఫ్యాకల్టీలుగా శిక్షణ ఇవ్వడం జరుగుందని ఆమె వివరించారు. ఈ సదస్సుకు దేశ వ్యాప్తంగా 450 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మేరా భానుమూర్తి, డాక్టర్ క్రిష్టారావు, డాక్టర్ రత్నభూషన్, డాక్టర్ అనురాగ్ చిత్రాం ప్రొఫెసర్ కోతా సమియాన్, ఎమ్స్ వైద్యులు డాక్టర్ లిఖితారెడ్డి, డాక్టర్ రోహిత్ మీ వైద్యులు సానోజిత్, సందీప్, మధురిక, పరీక్షిత్, రిషిత, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి



- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ**
- **ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వినతి**

నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో వారికి50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు 27శాతం నుంచి 56 శాతంకు పెంచాలని, క్రిమి లేయర్‌ను తొలగించాలని, వారి అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని కోరారు.



బీసీ కులగణన కోసం ప్రత్యేక చొరవ చూపాలి

- **రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్**

బీసీ కులగణన కోసం ప్రత్యేక చొరవ చూపాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీబిల్లు, కులగణనకై గళం విప్పాలన్నారు. బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీల డిమాండ్లపై పార్లమెంట్ సమావేశంలో మాట్లాడి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భూపేష్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డ్ స్థలాలను కాపాడాలి

- **కార్పొరేటర్ రవిచారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)**

నవతెలంగాణ-ముషీరాబాద్

బాబు లింగంపల్లిలోని ఆఫీస్ అకామిడేషన్ బిల్డింగ్ హౌసింగ్ బోర్డ్ ఖాళీ స్థలాన్ని బీజేపీ నాయకుల కబ్జా నుండి కాపాడాలని కోరుతూ తెలంగాణ హౌసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు సీపీఐ(ఎం) ముషీరాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి ఎం దశరథ్ మాట్లాడుతూ రాంనగర్ డివిజన్ పరిధిలోని బాబు లింగంపల్లి హౌసింగ్ బోర్డ్‌కు చెందిన ఆఫీస్ అకామిడేషన్ బిల్డింగులు గత మూడు నెలలుగా స్థానిక కార్పొరేటర్ గోశాల పేరుతో పశువులను పెంచుతున్నారని, అదే బిల్డింగులు మూడు నెలలుగా ఫ్లెక్సీలు పెట్టి కబ్జాకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు అధికారులు పట్టించుకోకపోవడం లేదన్నారు. ఇప్పటికైనా హౌసింగ్ బోర్డ్ అధికారులు స్పందించి కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జూన్ కార్యదర్శి వర్గ సభ్యులు అరవపల్లి శ్రీరాములు కె.రమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆయుర్వేద వైద్య విద్యార్థులు నిరసన

- **మద్దతుగా ఎన్ఐఎంఎ అధికారులు**



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎర్రగడ్డలోని బీఆర్‌కే ఆర్ అంబేద్కర్ ఆయుర్వేద వైద్య కళాశాలలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి నందు వైద్య విద్యార్థులు గత ఐదు రోజులుగా స్టైఫండ్ పెంచాలని నిరసన తెలుపుతున్నారు. గత పది సంవత్సరాల నుండి ఆయుర్వేద వైద్య విద్యార్థులకు కేవలం రూ.10,500 మాత్రమే ఇస్తున్నారని, ప్రభుత్వం వచ్చిన తర్వాత స్టైఫండ్ పెంచలేదని, హైకోర్టులో కూడా విద్యార్థులకు అనుకూలంగా ఉపకార వేతనం పెంచాలని తీర్పు వచ్చినప్పటికీ, ప్రభుత్వం ఆ తీర్పును పట్టించుకోవడం లేదన్నారు. గత ఐదు రోజులుగా ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి నందు ఆయుర్వేద పీజీ, హౌజ్ సర్జన్లు శాంతియుతంగా సమ్మెను కొనసాగిస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం మౌన దీక్షను చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ దీక్షకు ఎన్ఐఎంఎ నేషనల్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అసోసియేషన్ జ్యోత్స్న తిరునాగరి, ఎన్ఐఎంఎ తెలంగాణ ప్రెసిడెంట్ అనిల్ పాటిల్, డా.శ్రీధర్ విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయుర్వేద వైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అంగీకరించి, ఉపకార వేతనం పెంచి వైద్య విద్యార్థులను ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతిరోజు ఆయుర్వేద ఆస్పత్రికి వందల సంఖ్యలో రోగులు వస్తున్నారని, రోగులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పరిష్కరించాలని, లేనియెడల విద్యార్థులతో కలిసి భారీ నిరసనలు చేపడతామన్నారు.

సాధారణ ప్రసవాలలో అగ్రస్థానంలో శ్రీరాంనగర్ ప్రభుత్వ దవాఖాన





- **4.3 కేజీతో పుట్టిన బాబుకు సాధారణ ప్రసవం చేసిన వైద్యులు**

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

శ్రీరాంనగర్ ప్రభుత్వ దవాఖానలో సాధారణ ప్రసవాలు చేస్తూ అనేకమంది గర్భిణులకు భరోసా కల్పిస్తూ, వారిని ప్రోత్సహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం, ఎర్రగడ్డ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు వచ్చిన ప్రతి గర్భిణీలకు సాధారణ డెలివరీ చేస్తూ, ఎలాంటి ఆపరేషన్లు చేయకుండా తల్లి, బిడ్డను క్షేమంగా వారి ఇండ్లకు చేరుస్తున్నారు. ఇలా డాక్టర్లు, నర్సులు, సిబ్బంది అందరి ప్రశంసలు పొందు తున్నట్లు తెలిపారు. గత రెండు రోజుల క్రితం శ్రీరాంనగర్ ప్రభుత్వ దవాఖానాలో 4.3 కేజీల బరువుతో బాబు ఎలాంటి ఆపరేషన్ లేకుండా సాధారణ కాన్పు చేసి తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం కేసీఆర్ కిట్టు పంపిణీ చేసి ఇంటికి పంపిచినట్లు తెలిపారు. ఈ ఆస్పత్రిలో ప్రతినెల గర్భినులు ఎక్కువ మంది వస్తున్నారని, సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెడెంట్‌గా డాక్టర్ ఎం.రమారాణి, డాక్టర్ కె.శిల్పారెడ్డి గైనకాలజి విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీరామ్‌నగర్ పరిసర ప్రాంతాలలో ఎక్కువగా మైనార్టీ, పేదలు నివసించే బస్తీలు ఉన్నాయని, ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లలేని వారు ఎక్కువ మంది ప్రభుత్వ ఈ ఆస్పత్రులకు కాన్పుల నిమిత్తం వస్తున్నారని, వారికి అన్ని విధాల సౌకర్యం కల్పిస్తూ, ఎలాంటి ఆపరేషన్ లేకుండా ముందస్తుగానే పరీక్షలు చేస్తూ, కాన్పులు చేస్తున్నామన్నారు. రోగులకు ఎక్కువ సేవలు అందించాలంటే డాక్టర్లను, నర్సులను, శానిటేషన్ సిబ్బందిని, సెక్యూరిటీ సిబ్బందిని పెంచాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తే, గర్భిణీలకు చికిత్సలు చేయడానికి వీలుగా ఉంటుందని వారు కోరుతున్నారు.

చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు మాఫీ చేయాలి



నవతెలంగాణ- ముషీరాబాద్

చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లాల చేనేత సహకార సంఘాల అసోసియేషన్ అధ్యక్షులు కందగట్ల భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలతో పాటు సహకార బ్యాంకుల ఇతర బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను వెంటనే మాఫీ చేయాలని, టెస్కో బకాయిలు వెంటనే చెల్లించి పావలవడ్డీ బకాయిలను వెంటనే ఇవ్వాలని, చేనేత కార్మికులకు వర్క్ షెడ్ల నిర్మాణానికి రూ.6 లక్షల సహకారం అందించాలని డిమాండ్ చేశారు. హెల్త్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలవరకు హెల్త్ కార్డులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాస్ తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు ప్రొఫెసర్ తడక యాదగిరి తదితరులు పాల్గొన్నారు

పేదల అభ్యున్నతికి కృషి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ**
- **చెత్త సేకరించే కార్మికులకు ఉచితంగా రైయిన్ కోర్ట్‌ల పంపిణి**

నవతెలంగాణ-బంజారాహిల్స్

అందరికి విద్య, ఉపాధి, సామజిక న్యాయం కల్పించి పేదల అభ్యున్నతికి కృషి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ తెలిపారు. హైదరాబాద్, సనత్‌నగర్ డివిజన్, దసారం బస్తీలో జరిగిన కార్యక్రమంలో స్థానికంగా ఉండే సుమారు 300 మంది చెత్త సేకరించే కార్మికులకు టీపీసీసీ ప్రధాన కార్య దర్శి డా.కోటనీలిమ ఉచితంగా రైయిన్‌కోర్ట్‌ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఆహార భద్రత, విద్య, ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజా సంక్షేమ విధానాలు, కార్యక్రమాలు ఉత్తమంగా ప్రతిబింబిచాయని ఆమె గుర్తు చేసారు. సమాజం లోని ప్రతి వర్గాల మొత్తం అభివృద్ధిని నిర్ధారించడం కోసం కాంగ్రెస్ అత్యుత్తమ విధానాలను తీసుకొని, కనీస ఆదాయానికి హామీ ఇస్తానని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, పార్టీ అధికారంలోకి వస్తే, పేద కుటుంబాలకు అండగా ఉంటుందని ఆమె వెల్లడించారు. సనత్ నగర్ నియోజక వర్గం లో ఎక్కడ చూసినా శంకుస్థాపనలు శీలా ఫలకాలే కనివి స్తాయి తప్ప, అభివృద్ధి కనిపించదని ఆమె ఎద్దేవా చేసారు. సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం కేటాయింపులు ఎక్కువ గానూ, నిధుల వినియోగం తక్కువ గానూ కనిపిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి డివిజన్‌లో పాదయాత్రలు నిర్వహిస్తున్నామని, పేదల పక్షాన ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ, సమస్యల పరిష్కారానికి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు రాపోలు ఎలిశా విజయ్ కుమార్, నవీన్ రాజ్, లక్ష్మణ్, ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, పాల్గొన్నారు.

అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ :క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీజేపీ నాయకులు డిల్లీలో ఒకమాట, గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నారని మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్ అన్నారు. శుక్రవారం పీకెట్‌లో తన కార్యాలయంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేస్తామని పార్లమెంట్‌లో ప్రకటన చేసింది బీజేపీ నాయకులే అని కాని కంటోన్మెంట్ నామినేటెడ్ బోర్డు సభ్యుడు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కంటోన్మెంట్ విలీనంపై స్పష్టత ఇచ్చిన తరువాతనే కంటోన్మెంట్‌లో అడుగు పెట్టాలని, లేకపోతే ఎక్కడిక్కడనే అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.బీజేపీ నాయుకులు ఇండ్లు కట్టించకుండానే లబ్ధిదారుల ఫోటోని మోడీ ప్రక్కనే వేసు కొన్ని అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని క్రిశాంక్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందించదని, తిరుమలగిరి లేక్ కోసం సూమారు 3 కోట్ల రూపాయలు కేటాయించిదని క్రిశాంక్ అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ బీజేపీ అబద్ధాలకు అడ్డాగా మారిదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా బీజేపీ పద్ధతి మార్చుకొని అబద్ధాలను మానుకొని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని సూచించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తులన్నీ సర్వే చేయాలి



- ఈ నెల 8న హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం ఆన్‌లైన్ దరఖాస్తులతోపాటు కలెక్టరేట్ కార్యాలయంలో నేరుగా చేసుకున్న (ఆఫ్‌లైన్) దరఖాస్తులను సైతం సర్వేచేయాలని సీపీఐ (ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ కోరారు. శుక్రవారం సీపీఐ(ఎం) నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కలెక్టరేట్‌లో నేరుగా చేసుకున్న దరఖాస్తులను సర్వే చేయకుండా ప్రభుత్వం వదిలేసిందన్నారు. పేదలు లక్షల సంఖ్యలో రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నా వాటిని పట్టించుకున్న నాథుడు లేడని ఆందోళన వ్యక్తం చేశారు. దరఖాస్తులన్నీ సర్వే చేయాలని డిమాండ్ చేసూ 8న హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నామని తెలిపారు.ఈ సమావేశంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ముషీరాబాద్‌జోన్‌కార్యదర్శి ఎం.దశరథ్, అంబర్‌పేట్ జోన్ కార్యదర్శి ఎం. మహేందర్, సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి ఎం.అజయ్‌బాబు, సనత్‌నగర్ జోన్ కార్యదర్శి జీ.నరేష్,నాంపల్లిజోన్ నాయకులు ఆర్. వెంకటేష్, జూబ్లీహిల్స్‌జోన్ కార్యదర్శిఅశోక్‌లు పాల్గొన్నారు.

గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి

- **గోరక్ష సంఘాలు డిమాండ్**



నవతెలంగాణ-బంజారాహిల్స్

గోవధ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలనీ గోరక్ష సంఘాలు డిమాండ్ చేయడం చేశాయి. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్ శివ కుమార్ మాట్లాడుతూ గోవధ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గోవులను బలవంతంగా గోవధకూ తరలించడం నేరమని, దీనిని స్థానిక పోలీసులు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధ్యాన్ ఫౌండేషన్ నుండి అక్రమంగా తరలించిన గోవుల మాంసం ముక్కలు చేసి ఉంటారని, పోలీసులు చేసిన చిన్న తప్పిదం వల్ల గోవులు మృత్యువాతపడ్డయని ఈ హత్యలు ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు.ధ్యాన్ ఫౌండేషన్ పూనం కపూర్ మాట్లాడుతూ బలవంతంగా తమ గోషలలో మహిళా అని చూడకుండా నిర్వాహకురాలు మీనాక్షిపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఆమె గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఇటువంటి చర్యల పట్ల సమష్టి చర్యలు నిర్వహించి తమ కార్యచరణ ప్రకటిస్తామని ఆమె తెలిపారు. ప్రాణ మిత్ర ప్రతినిధి జష్‌రాజ్ మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా పనిచేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అఖిల భారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి కమలేష్ గోవధ నిషేధ చట్టాన్ని అమలు వాటిని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేకర్, నితీష్ శేఖర్ పాల్గొన్నారు.

గ్రూప్-2 వాయిదా కోసం ఓయూలో నిరసన



నవతెలంగాణ-ఓయూ

అన్ని నోటిఫికేషన్స్ ఒకేసారి వేయడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంటుందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట విద్యార్థులు గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ అనంతరం గురుకులాల నోటిఫికేషన్, జెల్, గ్రూప్-2, టెట్ ఇలా ఒక పరీక్ష తరువాత ఒక పరీక్ష పెట్టడం వల్ల విద్యార్థులకు ప్రిపేర్ అయ్యే సమయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పరీక్షకు రెండు నెలల వ్యవధి ఉండాలని, గ్రామీణ, నిరుపేద విద్యార్థులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పరీక్షలకు సమయం లేక మానసికంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్లానింగ్ కమిషన్ చైర్మన్ వినోద్ కుమార్‌కు విద్యార్థులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో హెూమ్స్ టు లైఫ్ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సింగపూర్‌కు చెందిన ప్రముఖ ఫర్నీచర్ సంస్థ అయిన హెూమ్స్‌టు లైఫ్ సంస్థ తన తొలి స్టోర్‌ని బంజారా హిల్స్ రోడ్డు నెంబర్ 12లో ప్రారంభించింది. సంస్థ గోబల్ బ్రాండ్ హెడ్ సెలెస్టే పువా మాట్లాడుతూ విలాసవంతమైన గృహాలంకరణ ఉత్పత్తులను నగరవాసులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈ స్టోర్‌ను ప్రారంభిస్తు న్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ప్రముఖ స్థానంలో ఉందని, ఈ కారణంగానే ఇక్కడ ప్రజలకు అందుబాటులోకి రావాలని తాము ఈ స్టోర్‌ని ఏర్పాటు చేశామన్నారు. సోఫాలు, డైనింగ్ సెట్స్, బెడ్ రూం, ఫర్నీచర్ అలంకార ఉత్పత్తులను ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంస్థ ఇండియా కంట్రీ హెడ్ వరుణ్ కాంత్ మాట్లాడుతూ డిజైనర్ ఔత్సాహికులు ఆర్కిటెక్ట్లు గృహ యజమానుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ఈ స్టోర్‌ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరి అభిరుచికి తగిన విధంగా ఇక్కడ ఉత్పత్తులు లభ్యమవుతాయని వారు తెలిపారు.

ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయండి



- **ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి**

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వానికి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపూర్‌కు చెందిన బాధితులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మీడియా ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. తమ పూర్వీకులైన మల్కాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 114 లోని 260.12 గుంటలు, సర్వే నెంబర్లు 115, 123, 137, 141, 267లోగల సుమారు 143.18 గుంటల భూమిని కేటాయించిందని, సదరు భూమిపై వివాదం తలెత్తగా 1998 నుంచి న్యాయస్థానంలో తాము పోరాటం చేస్తున్నామని బాధితులైన సునీల్, మోహన్, జతో, శ్యామ్, మునా వర్ అన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, దేశ ఉన్నత న్యాయస్థానాల సైతం తమకు అనుకూలంగా తీర్పులు వెల్లవరించినా తమకు న్యాయం జరగడం లేదని వాపోయారు. రాష్ట్ర భూ పరిపాలన విభాగం సైతం న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి భూమి కేటాయించాలని ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఉన్నత అధికారుల ఆదేశాలను పాటించకుండా స్థానిక అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కెసిఆర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

తల్లులు ఒత్తిడికి గురికావొద్దు

డాక్టర్ హిప్నో పద్మ కమలాకర్



నవతెలంగాణ-అంబర్‌పేట

పాలిచ్చేతలను మానసిక ఒత్తిడికి గురైతే మనోవ్యాధులు తలెత్తుతాయని ప్రముఖ డాక్టర్ హిప్నో పద్మ కమలాకర్ పేర్కొన్నారు. శుక్రవారం నీలోఫర్ హాస్పిటల్‌లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఫ్యామిలీ రిలేషన్షిప్ కౌన్సిలర్ డాక్టర్ ఇక్నో పద్మ కమలాకర్ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తాయని, వీటిలో ఉండే నాణ్యమైన ప్రోటీన్లు బిడ్డ మెదడు వికాసానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూనాటాలజీ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అలిమేలు, నీలోఫర్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.ఉషారాణి పాల్గొన్నారు.

పరిస్థితులకు లొంగిపోకుండా...

ఐద్వా అదాలత్



బంధానికి విలువ ఇవ్వని మనుషులు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా మానవతా విలువలకు తగ్గిపోతున్నాయి. కొందరైతే వావి వరుసలు మర్చిపోతున్నారు. తమనే నమ్మిన జీవిత భాగస్వాములను మోసం చేస్తూ ఇతరులతో సంబంధాలు పెట్టుకుంటున్నారు. తెలిసి తెలిసి పచ్చని కాపురాల్లో చిచ్చు పెట్టుకుంటున్నారు. భాగస్వాములిద్దరిలో ఏ ఒక్కరు ఇలాంటి పొరపాటు చేసినా అవి బయటపడినప్పుడు ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. దాని పర్యావసానాలు ఎలా ఉంటాయో ఈ వారం ఐద్వా అదాలత్‌లో చూద్దాం...

వాణికి 45 ఏండ్లు ఉంటాయి. ఆమెకు పెండ్లయి 17 ఏండ్లు అవుతుంది. ఇద్దరు పిల్లలున్నారు. తల్లిదండ్రులు లేరు. ఓ అక్క, తమ్ముడు, ముగ్గురు చెల్లుళ్లు ఉన్నారు. వాణి అక్కనే వీరందరికి పెండ్లి చేసింది. భర్త ఆమెను పెండ్లి చేసుకున్న ఏడాదికే వదిలి వెళ్ళిపోయాడు. అప్పటి నుండి చెల్లెళ్లు, తమ్ముడినే తన పిల్లలుగా చూసుకునేది. వాణి కంటే ఆమె 12 ఏండ్లు పెద్దది. కాలేజీలో చదివేటపుడు వాణి అఖిల్‌ను ప్రేమించింది. ఆ విషయం ఇంట్లో వాళ్ళకు తెలిసి 'నీవు చేసే పని సరైనది కాదు, అతను వేరే మతానికి చెందిన వ్యక్తి. మీ ఇద్దరి పెండ్లి జరిగేపని కాదు' అని వాళ్ళ మతానికి చెందిన సునీల్‌తో వివాహం జరిపించారు.

పెండ్లి తర్వాత ఐదేండ్ల వరకు వాణి, సునీల్ బాగానే ఉన్నారు. చిన్న చిన్న గొడవలు వచ్చినా ఇద్దరూ సర్దుకు పోయేవారు. అయితే వారు ఉండే ఇంటికి దగ్గరలోనే వాణి వాళ్ళ పిన్ని కూతురు ఉండేది. భర్త చనిపోవడంతో ఆమె తన పుట్టింటికి వచ్చేసింది. సునీల్‌కు అమెకు మధ్య స్నేహం కుదిరింది. అప్పటి నుండి వాణిని దూరం పెట్టేవాడు. వాణి 'ఎక్కడికి పోతున్నారు' అని అడిగినా తిట్టేవాడు. తాగొచ్చి కొట్టేవాడు. అసలు ఆమెను మాట్లాడనిచ్చేవాడు కాదు. పిల్లల ముందు కూడా ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టేవాడు. పిల్లల ముందు తిట్టుకోవడం, కొట్టుకోవడం మంచిది కాదని వాణి, సునీల్‌తో మాట్లాడటం తగ్గించేసింది. ఆయనకు కావాల్సినవన్నీ చేసి పెట్టేది. అతను ఏమన్నా మౌనంగా భరించేది.

కొంత కాలానికి వాణి ఈ ఒంటరి తనాన్ని భరించలేక పోయింది. చాలా సార్లు అతనిని వదిలేసి ఎటైనా వెళ్ళిపోదామనుకుంది. కానీ తల్లిదండ్రులు లేకపోవడంతో ఎటు పోవాలో అర్థం కాక అలాగే ఉండిపోయింది. అన్నయ్య, వదిన వేరుగా ఉంటున్నారు. వీరు వెళ్ళినా పట్టించుకోరు. మిగిలింది అక్క. ఆమె ఆరోగ్యం ఈ మధ్య అసలు బాగుండటం లేదు. వెళ్ళి ఆమెను ఇబ్బంది పెట్టడం ఎందు కని అన్ని కష్టాలను భరిస్తూ అలాగే ఉంది. ఒక సారి అక్క వాళ్ళ ఇంటికి వెళ్ళి వస్తుంటే తను కాలేజీ రోజుల్లో ప్రేమించిన అఖిల్ కనిపించాడు. ఇద్దరి మధ్య మాటలు కలిశాయి. అతను ఫోన్ నెంబర్ ఇచ్చాడు. అప్పుడప్పుడు అతనికి ఫోన్ చేసి మాట్లాడేది. అతనితో మాట్లాడుతూ తన కష్టాలను మర్చిపోయేది. చాలా సంతోషంగా ఉండేది. ఇలా రెండు నెలలు గడిచాయి. ఈ విషయం వాణి తన స్నేహితురాలికి చెప్తే 'తాత్కాలిక ఆనందం కోసం అతనితో మాట్లాడి కష్టాలను తెచ్చిపెట్టుకుంటున్నావు. అతనితో మాట్లాడటం మానేసి సునీల్‌తో సమయం గడపటానికి ప్రయత్నించు' అని చెప్పింది. అది నిజమే కదా! అని వాణి అతనితో మాట్లాడటం మానేసింది. సునీల్‌తో ఎక్కువ సమయం గడపటానికి ప్రయత్నించేది. కానీ ఏం లాభం.. ఎలాంటి ఉపయోగం లేదు. సునీల్, వాణి వాళ్ళ పిన్ని కూతురు ప్రేమలో ఉన్నాడు.

అలా ఏడాది గడిచిపోయింది. వాణి అక్క ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆమెను ఆస్పత్రిలో చేర్చారు. ఆ సమయంలో వాణి చెల్లెలి భర్తనే అన్నీ చూసుకున్నాడు. అక్క ఆరోగ్యం కాస్త కుదుటపడిందని వాణి సంతోషించింది. కానీ ఆమెకు మరో సమస్య మొదలయింది. చెల్లి భర్త వాణితో అసభ్యంగా ప్రవర్తించేవాడు. 'నీవంటే నాకు చాలా ఇష్టం. మీ చెల్లి నాతో సరిగ్గా ఉండదు. మనిద్దరం కలిసి సరదాగా గడుపుదాం. మనిద్దరిపైనా ఎవరికీ అనుమానం రాదు. నా పెండ్లి అయినప్పటి నుండి నీ గురించే ఆలోచిస్తున్నాను. ఈ విషయం చెప్పడానికి నాకు పదేండ్లు పట్టింది. ఇక ఆగలేక ఇప్పుడు చెబుతున్నాను. నువ్వు ఒప్పుకోకపోతే మీ అక్కను చూడటానికి నేను గానీ, నా భార్యగానీ రాము. అప్పుడు మీ అక్క పరిస్థితి ఏంటో ఆలోచించుకో' అంటూ బెదిరించాడు.

ఈ విషయం భర్తకు చెప్తే అర్థం చేసుకోకపోగా తననే తప్పుపడతాడని భయం. పోనీ చెల్లికి చెబుదామంటే భర్తతో గొడవపడి వదిలేస్తే ఆమెకు ఇద్దరు పిల్లలు. అక్క పరిస్థితి బాగోలేదు. అన్నయ్య పట్టించుకోడు. దాంతో బాధ మొత్తం తన స్నేహితురాలికి చెప్పుకుంది. ఆ స్నేహితురాలే వాణికి ఐద్వా అదాలత్ అడ్రస్ ఇచ్చి పంపించింది.

వాణి చెప్పిన విషయాలన్నీ విని మేము ఆమె చెల్లి భర్తకు ఫోన్ చేసి పిలిపించాం. అతను 'అవును మేడం వాణి అంటే నాకు చాలా ఇష్టం. నేను ఆమెను పెండ్లికి ముందే ప్రేమించాను. వాళ్ళ రెండో అక్క మా అన్నను పెండ్లి చేసుకుంది. అప్పటి నుండి నాకు వాణి అంటే చాలా ఇష్టం. నాది వ్యామోహం కాదు ప్రేమ. నేను ఆమెను పెండ్లి చేసుకోవాలి అనుకున్నాను. కానీ అది జరగలేదు. వాళ్ళ చెల్లిని చేసుకోవాల్సి వచ్చింది. కనీసం ఇలా అయినా ఆమెతో ఉండవచ్చు అనుకున్నాను. నా ప్రేమకు విలువ లేదా?' అన్నాడు.

దానికి మేము 'పెండ్లికి ముందు ప్రేమ వేరు.. పెండ్లి తర్వాత ప్రేమ వేరు. ఒక అమ్మాయిని పెండ్లి చేసుకుని మరో అమ్మాయిని ప్రేమిస్తున్నా అంటే ఎవరూ అంగీకరించరు. వాణి నీకు వదిన. వదిన అంటే తల్లి తర్వాత తల్లి లాంటిది. అలాంటి వదినతో సంబంధం ఎలా ఊహించుకుంటావు. నీవు చాలా పెద్ద తప్పు చేస్తున్నావు. నీ ఆలోచన సరైనది కాదు. నీ ప్రేమ నిజమే అయితే ప్రేమించిన వ్యక్తి సంతోషాన్ని కోరుకోవాలి. ఆమెకు ఇష్టం లేకపోయినా బలవంతం చేయడం ప్రేమ కాదు. పైగా నువ్వు బెదిరిస్తున్నావు. ఇది ఎంత వరకు సరైనదో ఆలోచించుకో. నువ్వు మారకపోతే మేము పోలీసుల వరకు పోవాల్సి వస్తుంది. నీ ఇష్టం. బాగా ఆలోచించుకుని వచ్చే వారం మా దగ్గరకు వచ్చి నీ నిర్ణయం చెప్పు' అన్నాము.

దాంతో అతను ఆలోచనలో పడ్డాడు. మరో మాట మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. తర్వాత వారం వాణి మా దగ్గరకు వచ్చి 'అతనిలో చాలా మార్పు వచ్చింది. మీరు మాట్లాడిన తర్వాత భయపడ్డాడు. నన్ను గతంలో మాదిరిగా ఇబ్బంది పెట్టడం లేదు. మాట్లాడటం కూడా తగ్గించాడు. అవసరం ఉంటేనే మాట్లాడుతున్నాడు' అని చెప్పింది.


తర్వాతి వారం వాణి భర్తను కూడా పిలిపించి 'భార్య పిల్లలను వదిలేసి నీ సుఖం నువ్వు చూసుకుంటున్నావు. వాణి పిన్ని కూతురితోనే సంబంధం పెట్టుకొని నీ కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్నావు. నీ అలవాటు మార్చుకోక పోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. నీపై కేసు పెట్టాల్సి వస్తుంది. అప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాలి. బాగా ఆలోచించుకో. పిల్లలు ఎదుగుతున్నారు. వాళ్ళ దృష్టిలో నువ్వు చెడ్డవాడిగా మిగిలిపోతావు. నిన్నే నమ్ముకున్న నీ భార్యా పిల్లలకు కాస్త సమయం కేటాయించు. స్నేహితులతో తిరగడం కూడా తగ్గించు. పిల్లలు మిమ్మల్ని చూసే అన్నీ నేర్చుకుంటారు. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండాలి' అని చెప్పారు.

'మీరు చెప్పినట్టే నడుచుకుంటాను మేడం. కేసుల్లాంటివి ఏమీ వద్దు. ఇకపై ఎలాంటి పొరపాటూ చేయను. వాణిని, పిల్లల్ని ప్రేమగా చూసుకుంటాను' అని చెప్పాడు. 'మాటల్లో చెప్పడం కాదు. నీ ప్రవర్తనలో అది కనిపించాలి. ప్రతి వారం మా దగ్గరకు వచ్చి మీరు ఎలా ఉంటున్నారో చెప్పాలి. మేము కూడా వాణికి ఎప్పటికప్పుడు ఫోన్ చేస్తుంటాం' అన్నారు.

భర్తలో వచ్చిన మార్పుకు వాణి చాలా సంతోషించింది. భయంతోనైనా భర్త ఇలా మాట్లాడడం ఆమెకు కొంత ఊరటగా అనిపించింది. 'నా చెల్లెలి భర్త నుండి నన్ను కాపాడారు. నా భర్తను కూడా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నడి సముద్రంలో ఉన్న నన్ను ఓ ఒడ్డుకు చేర్చారు. సమస్యల వలలో చిక్కుకున్న నాకు ఓ పరిష్కారం చూపారు' అంటూ వాణి ఆనందంతో కన్నీళ్లు పెట్టుకుంది.

'సరైన సమయంలో వచ్చి నీ సమస్యను నువ్వే పరిష్కరించుకున్నావు. బెదిరింపులకు, పరిస్థితులకు లొంగిపోకుండా నీ కాపురాన్ని, నీ చెల్లెలి కాపురాన్ని నిలబెట్టుకున్నావు. భవిష్యత్‌లో కూడా ఎలాంటి సమస్య వచ్చినా ఇలాగే ధైర్యంగా పరిష్కరించుకో. నీకు మేము తోడుగా ఉంటాము' అని చెప్పి పంపించాము.

'నా చెల్లెలి భర్త నుండి నన్ను కాపాడారు. నా భర్తను కూడా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నడి సముద్రంలో ఉన్న నన్ను ఓ ఒడ్డుకు చేర్చారు. సమస్యల వలలో చిక్కుకున్న నాకు ఓ పరిష్కారం చూపారు'



- వై.వరలక్ష్మి
9948794051

చినుకుల్లో కురులు మెరిసేలా...

వర్షాలకు మన జుట్టు చిట్లిపోయి నిర్జీవంగా తయారవుతుంది. అయితే ప్రకృతి మనకు పుష్కలమైన పోషకాహార పదార్థాలను అందించింది. ఈ పదార్థాలతో మన కురులు పట్టులా మెరిసిపోతాయి. కొబ్బరి, అలోవెరా వంటివి జుట్టు సంరక్షణకు చక్కటి మార్గాలు. వాటిలో ఉండే తేమ మనకు ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తాయి. మారికో లిమిటెడ్ చీఫ్ ఆర్ అండ్ డి ఆఫీసర్ డా. శిల్పా వోరా మన జుట్టును మృదువుగా ఉంచి ప్రకృతి పదార్థాల గురించి వివరిస్తున్నారు. అవేంటో చూద్దాం...

అలోవెరా : ఔషధ, సౌందర్య ప్రయోజనాల కోసం కలబంద శతాబ్దాలుగా ఉపయోగించబడుతోంది. చర్మానికి అది అందించే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలుసు. అయితే జుట్టు ఆరోగ్యానికి ఇది చేసే అద్భుతాల గురించి కొందరికి తెలియదు. అలోవెరాను తలపై అప్లై చేస్తే తల చర్మం చుట్టూ ఒక రక్షిత పొరను ఏర్పరుస్తుంది. పర్యావరణ నష్టం నుండి తేమను కాపాడుతుంది. జుట్టు మొత్తానికి రాస్తే ప్రతి కొనను మృదువుగా చేస్తుంది. దాంతో జుట్టు చిట్లిపోవడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.



కొబ్బరి నూనె : జుట్టు ఆరోగ్యానికి ప్రకృతి మనకు ప్రసాదించిన మరో విలువైన పదార్థం కొబ్బరి నూనె. దీని తో మాడుపై మర్దనా చేస్తే చక్కటి ప్రయో జనాలు చేకూరు తాయి. కొబ్బరి నూనె మాడు లోపలికి చొచ్చు కెళ్లి మూలాలకు లోపలి నుంచి పోషకాలను అందిస్తుంది.

ఇక కలబంద, కొబ్బరి నూనె కలిపి నపుడు అది మరింత బలమైన సంరక్షణిగా మారుతుంది. ఇది జుట్టు చిట్లిపోవడాన్ని తగ్గించడంలో శక్తివంతమైన సంరక్షణ పరిష్కారాన్ని అందిస్తుంది. దీన్ని సొంతంగా తయారు చేసుకోవడం కష్టమైతే అలోవెరాతో తయారు చేసిన కొబ్బరి నూనెను ఎంచుకోవచ్చు. పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ అలోవెరాతో సమృద్ధిగా ఉండే పోషకమైన హెయిర్ ఆయిల్. ఇది జుట్టు చిట్లటాన్ని ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. మృదువైన, పోషకమైన జుట్టును అందిస్తుంది. ఈ హెయిర్ ఆయిల్ చాలా తేలికైనది, జిగటగా ఉండదు. వర్షాకాలంలో జుట్టు సంరక్షణకు ఈ నూనె చక్కటి పరిష్కారం.



- డా. శిల్పా వోరా
చీఫ్ ఆర్ అండ్ డి ఆఫీసర్, మారికో లిమిటెడ్

ఇట్ల చేద్దాం

పచ్చి మిర్చి ఎండి పోయాయని పడేయకుండా.. వాటిలో ఉప్పు, జీలకర్ర, వెల్లుల్లి, కొంచెం పల్లీలు వేసి దంచి, పోపు పెట్టుకుంటే మంచి చట్నీ అవుతుంది.



వజ్రోత్సవ ప్లాంటేషన్ పేరుతో కోటి మొక్కలు నాటుతాం : సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహిస్తామనీ, అందులో భాగంగా భారత వజ్రోత్సవ ప్లాంటేషన్ పేరుతో ఒక కోటి మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం సచివాలయంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలు, వేడుకల ముగింపు ఉత్సవాల నిర్వహణపై ఉన్నతాధికారులతో సీఎస్ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారితో పాటు పీసీసీఎఫ్ డోబ్రియల్, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీదేవి, హ్యాండ్లూమ్స్ శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్, సమాచార శాఖ ప్రత్యేక కార్యదర్శి అశోక్ రెడ్డి, పంచాయతీ రాజ్ కమిషనర్ హనుమంతరావు, ఆయుష్ శాఖ కమిషనర్ హరి చందన, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో సీఎస్ మాట్లాడుతూ.. ముగింపు వేడుకల తేదీలను సీఎం కేసీఆర్ త్వరలో ప్రకటిస్తారని చెప్పారు. మొక్కలు నాటడంతో పాటు ఒక కోటి పదిహేను లక్షల జాతీయ జెండాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని సినిమాహాళ్లలో గాంధీ చలన చిత్రాన్ని ప్రదర్శించనున్నామని తెలిపారు. విద్యాసంస్థల్లో వ్యాసరచన, పెయింటింగ్ తదితర కాంపిటీషన్లను, 5 కె, 2 కె రన్ లను చేపడతామని ప్రకటించారు. దేశ స్వాతంత్ర పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని తెలిపే ఫొటో ప్రదర్శనను హైదరాబాద్‌లో నిర్వహిస్తామని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో వైద్యకళాశాలల మంజూరు తదితర విషయాలపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటుతో సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తేవాలన్న ప్రభుత్వ సంకల్పానికి అభినందనలు తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కేవలం సగం కేంద్రాలే 24 గంటలు పని చేస్తుండగా, మరో సగం ఉదయం నుంచి సాయంత్రం వరకే అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు. అందువల్ల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిరంతరాయంగా సేవలందించేలా మార్చాలనీ, అదే విధంగా ప్రతి కేంద్రంలో ముగ్గురు చొప్పున డాక్టర్లు సేవలందించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించిన సమయంలో అవి బాగా పని చేశాయనీ, ప్రస్తుతం వాటిలో డాక్టర్ల కొరత, ఇతర ఇబ్బందులుంటున్నాయని తెలిపారు. అదే విధంగా పల్లె, బస్తీ దవాఖానాల్లో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. మంత్రి హరీశ్ రావు సమాధానమిస్తూ..... ప్రజలకు వైద్యసేవలను మరింత ఎక్కువగా అందుబాటులో తెచ్చే ఉద్దేశంతోనే పల్లె, బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కన్నా ఎక్కువగా క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్నాయనీ, వీటిలో మొదటి ప్రాధాన్యతగా ఎంబీబీఎస్, వారు అందుబాటులో లేకుంటే ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. ఆ ఇద్దరు కూడా లేని సెంటర్లలో బీ.యస్సీ (నర్సింగ్) అభ్యర్థులతో సేవలందిస్తున్నామని చెప్పారు. వెల్‌నెస్ సెంటర్ల పని తీరు బాగుందనీ, ఒక వేళ ఎక్కడైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు.

పరువునష్టం కేసులో రాహుల్‌కు ఊరట

(మొదటిపేజీ తరువాయి)

తరువాత పెట్టుకున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రాహుల్ గాంధీ నేరస్థుడు కాదనీ, బీజేపీ కార్యకర్తలు గతంలోనూ ఆయనపై అనేక కేసులు వేసినప్పటికీ.. ఏ కేసులోనూ శిక్ష పడలేదని సింఘ్వీ వాదించారు. పార్లమెంట్‌కు హాజరయ్యేందుకు, ఎన్నికల్లో పోటీ చేసేందుకుగానూ.. రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యేందుకు ఇదే చివరి అవకాశమని తెలిపారు. పూర్ణేష్ మోడీ తరపున సీనియర్ న్యాయవాది మహేశ్ జెఠ్మలానీ వాదనలు వినిపిస్తూ మోడీ ఇంటిపేరుతో అందరి పరువు తీయడమే రాహుల్ గాంధీ ఉద్దేశమన్నారు. దీనికి జస్టిస్ గవాయ్ స్పందిస్తూ రోజుకు 10-15 సభల్లో ప్రసంగించిన తరువాత, ఎంతమంది రాజకీయ నాయకులు మాట్లాడిన మాటలు గుర్తుంటాయని ప్రశ్నించారు.

2019లో కర్నాటకలోని కోలార్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో నీరవ్ మోడీ, లలిత్ మోడీ వంటి పరారీలో ఉన్న వ్యక్తులతో ముడిపెట్టి దొంగలందరి ఇంటి పేరు మోడీ ఎలా అవుతుందో అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీనిపై గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. మార్చి 23న సూరత్ కోర్టు జడ్జి హదీరాష్ వర్మ 168 పేజీల సుదీర్ఘ తీర్పులో రాహుల్ గాంధీని దోషిగా పేర్కొంటూ ఆయనకు రెండేండ్లు జైలు శిక్ష విధించారు. రెండేండ్ల జైలు శిక్ష విధించడంతో ఆయన పార్లమెంట్ సభ్యత్వం రద్దయింది. తన నేరారోపణను నిలిపివేయాలని కోరుతూ గాంధీ చేసిన పిటిషన్‌ను సూరత్‌లోని సెషన్స్ కోర్టు ఏప్రిల్ 20న తోసిపుచ్చింది. అయితే సూరత్ కోర్టు తీర్పును రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టులో సవాల్ చేశారు. అక్కడ కూడా ఆయనకు ఉపశమనం లభించలేదు. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు స్టే విధించింది.

ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. : రాహుల్‌గాంధీ

ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. ఎలాంటి పరిణామాలు ఎదురైనా తనను ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. "ఏది జరిగినా నా కర్తవ్యం మాత్రం ఒకేలా ఉంటుంది. దేశ సిద్ధాంతాలు, ప్రజల ప్రయోజనాలను రక్షించడమే నా బాధ్యత" అని రాహుల్ పేర్కొన్నారు. దేశ ఆలోచనను రక్షించడం తన కర్తవ్యమని అన్నారు.

రాహుల్ పార్లమెంటు సభ్యత్వాన్ని పునరుద్ధరించాలి : అధిర్ రంజన్ చౌదరి

రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ లోక్‌సభ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి కోరారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విజ్ఞప్తి చేశారు. వచ్చే వారం అవిశ్వాస తీర్మానంపై గాంధీ మాట్లాడాలని తాము కోరుకుంటున్నామని చౌదరి తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని వెంటనే పునరుద్ధరించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం కోరారు. సుప్రీంకోర్టులో ఉపశమనం లభించడంతో ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. "వస్తున్నా.. ప్రశ్నలు కొనసాగుతాయి" అంటూ రాహుల్ గాంధీ ఫొటోతో ఓ ట్వీట్ చేసింది.

వరద రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు మాట్లాడారు. వరదల కారణంగా 40వేల కుటుంబాలు నష్టపోయాయని, 15లక్షల ఎకరాల పంట నష్టం వాటిల్లిందని తెలిపారు. 50మంది వరకు మరణించినట్టు సమాచారమని తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లాలైన ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో మూడువేల ఇండ్ల వరకు కూలిపోయాయని చెప్పారు. పత్రికల్లో వచ్చిన సమాచారం మేరకు 15లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని, ఎకరాకు రూ.10వేల చొప్పున రూ.15వేల కోట్లు అవుతుందని అంచనా అని వివరించారు.

రైతు రాబంధులు మీరు

దీంతో శ్రీధర్‌బాబుపై మంత్రి కేటీఆర్ ఎదురుదాడికి దిగారు. 'శ్రీధర్‌బాబు సంస్కార్‌వంతుడు...మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది.అయినా అన్ని గాలి మాటలు మాట్లాతుండు. ప్రభుత్వమే పంట నష్టం అంచనా వేయలేదు...కాంగ్రెస్ అంచనా వేసింది. కేసీఆర్ రుణమాఫీ ప్రకటన చేయగానే కాంగ్రెస్ నేతల ఫీజులెగిరిపోయాయి. కాంగ్రెస్ పాలనలో రైతులను రాబంధుల్లాగా పీల్చుకుతిని మాకు సుద్దులు చెబుతారా?24గంటల కరెంట్ వద్దు..3గంటలే చాలంటున్నారు. రైతు బంధు, రైతు బీమా వద్దంటున్నారు. మీరు రైతుల పక్షాన వకాల్తా పుచ్చుకుంటే మేము చూస్తూ ఊరుకోవాలా? రైతుల ఖాతాల్లో రూ.72వేలకోట్లు వేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది' అంటూ ఘాటు విమర్శలు చేశారు. మళ్లీ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 'సభ్యులు మాట్లాడేదాక ఓపిక ఉండాలి. మీరు చెబితే వినే ఓపిక మాకుంది. బలం ఉందని మంత్రి బలప్రయోగం చేస్తే ఊరుకోవాలా? నేను, సీతక్క క్షేత్రస్థాయిలో పరిశీలించి చెబుతున్నా' అని తెలిపారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీధర్‌బాబు తప్పుడు లెక్కలతో సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రశాంత్‌రెడ్డిది ముగియకముందే మంత్రి కేటీఆర్ అందుకున్నారు. 'కాంగ్రెస్‌కు చిన్న, సన్నకారు రైతులపై ప్రేమ లేదు. ఓకాయనేమో వ్యవసాయమే దండగా ఉన్నారు. ఇంకోకాయనేమో 24గంటల ఉచిత కరెంట్ దండగా అన్నారు. రైతులకు క్షమాపణలు చెప్పిన తర్వాతే మాట్లాడాలి' అని డిమాండ్ చేశారు. దీనికి శ్రీధర్‌బాబు సవాల్ చేశారు. కరెంట్‌పై చర్చపెట్టాలని డిమాండ్ చేశారు. మళ్లీ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ 'రైతులకు 3 గంటల చాలని రేవంత్ అనలేదని శ్రీధర్‌బాబు అంటున్నారు. అనుమతిస్తే వీడియో ప్రదర్శిస్తాం. ఉపద్రవం వచ్చింది..నష్టం వాటిల్లింది. దీనికి ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. దిక్కుమాలిన లెక్కలతో ప్రజలను గందరగోళం చేసే ప్రయత్నం మానుకోవాలి' అన్నారు. మంత్రుల దాడిని భట్టి విక్రమార్క ఖండించారు. సభ్యుడు మాట్లాడుతుంటే అడ్డుకోవడమేంటని ప్రశ్నించారు.

అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 2020 వరదల సందర్భంగా ప్రభుత్వం రూ.450కోట్లు కేటాయిస్తే రూ.150కోట్లు మాత్రమే ఖర్చుచేశామని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, ఈసారి రూ.500కోట్లకు ఎంత ఖర్చుచేస్తారో చెప్పాలన్నారు. ప్రభుత్వం నిర్మించిన చెక్‌డ్యామ్‌లు శాస్త్రీయబద్ధంగా లేవని, ఫలితంగా పొలాల్లో మూడు ఫీట్ల వరకు ఇసుకమేటలు పేరుకుపోయాయని, వాటిని తొలగించడానికి ఎకరాకు రూ.50వేల వరకు ఖర్చవుతుందని తెలిపారు. చెక్‌డ్యామ్‌లను ఒకసారి పరిశీలించాలని సూచించారు.

మీ పాలనలో లంచాలు...పైరవీలు

మైక్ అందుకున్న మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 'రైతులకు మేలు జరుగుతుంటే కాంగ్రెస్ జీర్ణించుకోవడంలేదు. టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ 24గంటల ఉచిత కరెంట్ వద్దంటారు. ధరణిని రద్దు చేస్తామంటారు. శ్రీధర్‌బాబు చెక్‌డ్యామ్‌లను వద్దంటున్నారు. శ్రీధర్‌బాబు చెక్‌డ్యామ్‌లను వద్దంటారనినేనెప్పుడూ ఊహించలే. మా పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు. ధరణితో ఆన్‌లైన్‌లో రైతులే నిమిషాల్లో పనులు చేసుకుంటున్నారు. రైతు మరణిస్తే వారం తిరగకముందే రైతు బీమా పేరుతో రూ.5లక్షల వస్తున్నాయి. రైతు బంధు వస్తున్నది. మీ పాలనలో లంచాలు, పైరవీకారులదే రాజ్యం. చెక్‌డ్యామ్‌లు వద్దని ఎలా అంటావు. వెంటనే ఆయన మాటలను ఉపసంహరించుకోవాలి' అని విమర్శించారు.

అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ చెక్‌డ్యామ్‌ల నిర్మాణం హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెక్‌డ్యామ్‌లు కట్టింది కానీ కరకట్టలను నిర్మించలేదన్నారు. భద్రాచలం కట్టకట్ట నిర్మానానికి వెయ్యి కోట్లు ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు తప్ప నిధులివ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వమేమో నిధులిస్తున్నామని చెబుతుందని, రాష్ట్ర ప్రభుత్వమేమో ఇస్తాలేదని చెబుతుందని తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్ కింద రూ.900కోట్లు ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతుందని, ఇస్తే ఈ నిధులను ఎక్కడ ఖర్చుచేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన క్షేత్రస్థాయిలో నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మోరంచపల్లిలో 69చెరువుల తెగిపోయాయని, ఇదంతా మానవ తప్పిదమేనని అన్నారు. ముంపు ప్రాంతాల్లోని బాధితులకు డబుల్‌బెడ్ ఇల్లు, రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కౌంటర్ దాఖలు చేయకుంటే జరిమానా..



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజనపై కౌంటర్ దాఖలు చేయకుంటే జరిమానా విధిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని అత్యున్నత న్యాయస్థానం హెచ్చరించింది. ఉమ్మడి ఆస్తుల విభజనలో జరుగుతున్న జాప్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది మహ్‌ఫూజ్ నజ్కీ వాదనలు వినిపిస్తూ రెండు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజనకు ఇటీవల పదవీ విరమణ చేసిన జస్టిస్ రామసుబ్రమణియన్‌ను మధ్యవర్తిగా నియమించాలని కోరారు. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిఎస్ వైద్యనాథన్, న్యాయవాది పీచర శ్రీహర్ష అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు తమ వైఖరి తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదనీ, కేంద్రం కౌంటర్ దాఖలు చేసిన తరువాత దాని

బాంబే హైకోర్టు జడ్జి రాజీనామా





ముంబై : బాంబే హైకోర్టు జడ్జి రోహిత్ డియో శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. నాగపూర్ బెంచ్‌కు చెందిన జస్టిస్ డియో కోర్టులో న్యాయవాదుల సమక్షంలో తాను తన న్యాయమూర్తి పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే డియో తన పదవికి రాజీనామా చేయడానికి గల కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. తన ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా పనిచేయడం ఇష్టంలేకే ఆయన రాజీనామా చేసినట్టు కోర్టులోని ఓ న్యాయవాది తెలిపారు. కాగా, బాంబే హైకోర్టు జడ్జిగా ఉన్న డియో కీలకమైన తీర్పులను ఇచ్చారు. ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీ.ఎన్. సాయిబాబా మావోయిస్టు లింక్ కేసులో అరెస్టయి.. ఉపా చట్టం కింద అతనికి విధించిన జీవిత ఖైదు శిక్షను డియో గతేడాది రద్దు చేస్తూ తీర్పునిచ్చారు. అయితే ఈ ఉత్తర్వుపై స్టే విధించిన సుప్రీంకోర్టు ఈ కేసును మళ్లీ విచారించాలని నాగపూర్ హైకోర్టును ఆదేశించింది. అలాగే జనవరి మూడు నాటి మహారాష్ట్ర ప్రభుత్వ తీర్మానం (జిఆర్) యొక్క ఆపరేషన్‌పై డియో గతవారం స్టే విధించారు. జస్టిస్ డియో జూన్ 2017లో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2025 డిసెంబర్‌లో ఆయన పదవీకాలం ముగియనుంది. జడ్జిగా నియమితుల య్యే ముందు డియో 2016లో మహారాష్ట్ర ప్రభు త్వానికి అడ్వకేట్ జనరల్‌గా కూడా పనిచేశారు.

ఉప్పల్ అభివృద్ధిలో బేతి ముద్ర

- రూ.25 కోట్లతో స్కై వాక్ నిర్మాణం
- సుందరంగా మినీ శిల్పరామం
- నాచారం బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం
- ప్రయాణికులు సులభ మార్గం.. చర్లపల్లి ఫ్లై ఓవర్ నిర్మాణం
- నిత్యం ప్రజల్లోనే.. అనునిత్యం ప్రజల కోసమే ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి
- నాయకుడు కాదతను ప్రజా సేవకుడు

నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతమైన ఉప్పల్ నేడు అన్ని హంగులతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నది. ఈస్ట్ హైదరాబాద్‌గా పేరుగాంచి రాష్ట్ర అభివృద్ధి ముఖచిత్రంలో చోటు సంపాదించింది. హైటెక్ సిటికి ధీటుగా ఉప్పల్ అభివృద్ధి చెందడంలో స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ముద్ర మరువలేనిది. ఉప్పల్ ఎమ్మెల్యేగా 2018 లో ఎన్నికైన సుభాష్ రెడ్డి నిత్యం ప్రజల్లోనే ఉంటూ అనునిత్యం ప్రజల కోసమే పనిచేయడం ఆయనకు అలవాటు. ఎమ్మెల్యేగా ఉన్నా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సాదాసీద జీవితం గడపడం బేతి సుభాష్ రెడ్డి కి ఉన్న ముఖ్య లక్షణం.



ఉద్యమ నాయకుడిగా ప్రస్థానం...

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భాగంగా కేసీఆర్ నేతృత్వంలోని అప్పటి టీఆర్ఎస్‌లో చేరి ఉప్పల్ ప్రాంతంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో అహర్నిశలు కషి చేశారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం జరిగిన మొదటి ఎన్నికలలో ఓటమి చెందినా నిరాశపడకుండా నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్‌లకు సన్నిహితంగా ఉంటూ ఉప్పల్ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించారు.

ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా..

2018 సాధారణ ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించిన బేతి తనకు విజయాన్ని కట్టిబెట్టిన నియోజకవర్గ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా నాటి నుంచి నేటి వరకు నిరంతరం ఉప్పల్ అభివృద్ధి కోసం తనదైన శైలిలో కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ఉప్పల్ రింగ్ రొడ్డు మార్గంలో నిత్యం ఉండే భారీ ట్రాఫిక్ కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను రూ.25 కోట్లతో స్కై వే నిర్మాణం చేపట్టి నడక మార్గాన్ని సుగమం చేశారు. అదే విధంగా హైటెక్ సిటీకే పరిమితమైన శిల్పారామాన్ని రూ. పది కోట్ల వ్యయంతో ఉప్పల్‌లో అత్యంత సుందరంగా నిర్మించి సందర్శకులు అహ్లాదకరంగా ఉండేందుకు ఏర్పాటు చేశారు.





కల్వర్టుల ఏర్పాటుతో వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అనేక ప్రాంతాలలో వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడేవారు. అయితే నాచారంలో కల్వర్ట్ నిర్మాణం ద్వారా రాకపోకలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత బేతి సుభాష్ రెడ్డిది. అదే విధంగా నియోజకవర్గంలోని మల్లాపూర్, నాచారం, చిలుక నగర్,ఉప్పల్, రామంతాపుర్‌లలో కల్వర్టులు ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

ఎస్ఎన్‌డీపీ నిధులతో రామంతపూర్ పెద్ద చెరువు లోతట్టు ప్రాంతాల ప్రజలకు శాశ్వత పరిష్కారం

వర్షాకాలం వచ్చిందంటే చాలు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన నీటితో రామంతపూర్ పెద్ద చెరువు నిండి హబ్సిగూడ రామంతపూర్ కాలనీలు జలమయంగా మారి చెరువులను తలపించేవి. రామంతపూర్ పెద్ద చెరువు లోతట్టు ప్రాంతాలలోని సుమారు 20 కాలనీల ప్రజలు ప్రాణాలు అరిచేతుల పట్టుకొని నిద్రాహారాలు మానేవారు. దీంతో ఎమ్మెల్యే కషితో రూ. 10 కోట్ల 34 లక్షల ఎస్ఎన్‌డీపీ నిధుల ద్వారా శాశ్వత పరిష్కారం చూపడంతో హబ్సిగూడ రామంతపూర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. వీటికి తోడు గ్రేవ్‌యార్డుల ఏర్పాటు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ, ప్రతీ ఇంటికి మంచి నీటిని అందిస్తూ, కరెంటు సమస్య లేకుండా చేస్తూ పరిశ్రమల అభివద్ధికి కషి చేశారు బేతి సుభాష్ రెడ్డి. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో మధ్యలో వదిలివేసినా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ప్రత్యేక చొరవతో ల్యాండ్ కోసం రూ. 2100 కోట్లు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చేలా చేసి రింగ్ రోడ్డు నుంచి డీఎస్ఎల్ మార్ట్ వరకు ఎలివేటెడ్ కారిడార్‌ను విస్తరించారు.

పాదయాత్రతో ప్రజలకు భరోసానిస్తూ..

ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రజల బాధలను తీరుస్తూ, వారికి భరోసా కల్పిస్తూ, వారికి అండగా ఉంటానంటూ ఉప్పల్ నమస్తే పేరుతో గత 20 రోజులుగా నియోజకవర్గంలో ప్రజా యాత్ర చేస్తున్నారు. ప్రజల సాధక బాధకాలు తెలుసుకొని, ముఖ్యంగా డివిజన్‌లోని పలు కాలనీలలో డ్రయినేజీ, రోడ్ల సమస్యలు, స్ట్రీట్ లైట్ల సమస్యలు ఎమ్మెల్యే దష్టికి ప్రజలు తీసుకురావడంతో వెంటనే అధికారులతో అక్కడే ఉండి సమస్యలు పరిష్కరించారు.





నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు..

పేద బడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థులు చదువుకోవడానికి డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు నేపథ్యంలో ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే సుభాష్ రెడ్డికి దక్కుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐదు మంజూరు కాగా అందులో ఉప్పల్ స్థానం సంపాదించడం ఎంతో గర్వకారణం. వీటికి తోడు ఉప్పల్‌లో మూడు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు.





ప్రజాసేవలో మధుసూదనుడు

- మనసున్న మహా నాయకుడు మధుసూదనుడు
- జీఎంఆర్ ట్రస్ట్ తో నిత్యం ప్రజల్లోనే

నవతెలంగాణ-ఉప్పల్

ప్రజాసేవ లక్ష్యంగా పదవులు కాదు ముఖ్యం. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యం చాలా గొప్పది. అలాంటి సేవా దక్పథంతో కూడిన మనసున్న మహా నాయకులు కొందరు ఉంటారు అందులో నేనున్నానంటూ ప్రజా ప్రజాసేవలో మనసున్న మధుసూదడునిగా గుర్తింపు పొంది. ప్రజాసేవ లక్ష్యంగా ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారికి అండగా ఉంటూ భరోసా కల్పిస్తూ బాధ్యతలు నెరవేరుస్తూ ప్రజలతో మమేకమవుతూ అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో వెలిగిన మహా నాయకుడు గుడి మధుసూదన్ రెడ్డి.

చిల్కానగర్ డివిజన్‌లో తన అమ్మానాన్నల పేరుపై జీఎంఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టారు. నిత్యం ప్రజల్లో ఉంటూ చిల్కానగర్ డివిజన్‌లో ప్రధాన సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో వాటి పరిష్కారానికి కృషి చేశారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా చిల్కానగర్



చిల్కానగర్ డివిజన్‌లో చిల్కానగర్ గుట్టపై 33 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిల్కానగర్ డివిజన్ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకుంటుంది. ఎంతోమంది భక్తులు ఈ ఆంజనేయస్వామి ఆలయానికి వస్తూ ఉన్నారు. చిల్కానగర్ డివిజన్ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరు పొందడంలో గుడి మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉంది. తన సొంత నిధులతో ఆలయం ఏర్పాటు చేసి ఆలయంలో అన్ని రకాల వసతులను ఏర్పాటు చేశారు.

జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకుంఠధామ ఏర్పాటు

చిల్కానగర్ డివిజన్‌లో జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకుంఠ ధామంను ఏర్పాటు చేశారు. పేద ప్రజలు మరణిస్తే వారి అంతిమయాత్రను సైతం నిర్వహించలేని దుస్థితి చూసి చలించిన గుడి మధుసూదన్ రెడ్డి పేద వారి కోసం వైకుంఠధామంను ఏర్పాటు చేశారు.

ప్రజాసేవలో మధుసూదనుడు

చిల్కానగర్ డివిజన్‌లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే చొరవతో అనేక సమస్యలకు పరిష్కారం చూపుతూ ప్రజలకు భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. డివిజన్‌లో అనాధ ఆశ్రమంలోని పిల్లలకు పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ ను అందజేస్తామన్నారు. అఖండ భారత యూత్ ఆర్గనైజేషన్‌తో కలిసి ఫుడ్ సర్వీస్ ఏర్పాటు చేసి శని, ఆదివారాలలో రోడ్లపై ఆహారం లేని వారికి ఆహారం

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్



ఎస్‌బిఐ లాభాలు అదరహో..

- క్యూ1లో రెట్టింపై రూ. 16,884 కోట్లు
- తగ్గిన మొండి బాకీలు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలో ని దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అంచనా లు మించి నికర లాభాలు సాధిం చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ)1లో రెట్టింపు పైగా వృద్ధితో రూ.16,884 కోట్ల లాభాలు ప్రకటించింది. రూ.15వేల కోట్ల లాభాలు నమోదు కావొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేయగా.. అంతకంటే మెరుగైన ఫలితాలు సాధించడం విశేషం. మూడు మాసాల కాలంలోనే ఈ స్థాయిలో నికర లాభాలు ఆర్జించడం ఎస్‌బిఐ చరిత్రలోనే తొలిసారి. 2022-23 ఇదే క్యూ1లో రూ.6,068 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలోనూ రూ.16,694 కోట్ల రికార్డ్ లాభాన్ని ప్రకటించింది. గడిచిన క్యూ1లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్‌ఐఐ) 24.7 శాతం పెరిగి రూ.34,905 కోట్లుగా చోటు చేసుకుంది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.31,195 కోట్ల ఎన్‌ఐఐ నమోదు చేసింది. ఏడాదికేడాదితో పోల్చితే 2023 జూన్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు రూ.1,13,271 కోట్ల నుంచి రూ.91,327 కోట్లకు తగ్గాయి. ఇదే సమయంలో కేటాయింపుల భారమూ రూ.4,392 కోట్ల నుంచి రూ.2,501 కోట్లకు తగ్గాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 3.91 శాతం నుంచి 2.76 శాతానికి పరిమితమయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు మాత్రం 0.67 శాతం నుంచి స్వల్పంగా పెరిగి 0.71 శాతానికి చేరాయి.

గడిచిన త్రైమాసికం ముగింపు నాటికి ఎస్‌బిఐ రుణ పుస్తకం 14 శాతం పెరిగి రూ.33.03 లక్షల కోట్లకు చేరింది. ఏడాది క్రితం ఇదే జూన్ నాటికి రూ.29 లక్షల కోట్ల లోన్ బుక్ నమోదయ్యింది. ఆటో రంగ రుణాలు తొలిసారి రూ.1 లక్ష కోట్ల మార్క్‌ను చేరాయి. వ్యవసాయ, కార్పొరేట్ రుణాలు వరుసగా 14.84 శాతం, 12.38 శాతం చొప్పున పెరిగాయని ఎస్‌బిఐ వెల్లడించింది. మరోవైపు డిపాజిట్లు 12 శాతం వృద్ధితో రూ.40.45 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

ఎంఅండ్‌ఎంకు రూ.3,683 కోట్ల లాభాలు

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్‌ఎం) 2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 56.04 శాతం వృద్ధితో రూ.3,683.87 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.2,360.70 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.28,412 కోట్లుగా ఉన్న కంపెనీ రెవెన్యూ క్రితం త్రైమాసికంలో 17.57 శాతం పెరిగి రూ.33,406.44 కోట్లకు చేరింది.

సహారా డిపాజిటర్లకు సొమ్ము చెల్లింపులు ప్రారంభం



న్యూఢిల్లీ: సహారా గ్రూపున కు చెందిన నాలుగు సంస్థలు ప్రజల నుంచి అక్రమంగా నిధులు సమీకరించిన మొత్తాన్ని ఎట్టకేల కు కేంద్రం తిరిగి చెల్లించడం ప్రా రంభించింది. సహారా కోపరేటివ్ సొసైటీల్లో దాచుకున్న నగదు డిపాజిటర్లకు తిరిగి ఇచ్చే ప్రక్రియను శుక్రవారం కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించారు. తొలి విడతలో 112 మంది డిపాజిట్లకు రూ. 10వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారు. రాబోయే రోజుల్లో డిపాజిటర్లు క్లెయిమ్ చేసిన మొత్తం నగదును పొందుతారని అమిత్ షా తెలిపారు. డిపాజిటర్లు కామన్ సర్వీసు సెంటర్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇటీవలే కేంద్రం సూచించింది. సహారా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా 10 కోట్ల మంది పైగా డిపాజిట్‌దారుల నుంచి దాదాపు రూ.25వేల కోట్లు మేర నిధులు సమీకరించిన విషయం తెలిసిందే.

ఎస్సిలార్ బ్రాండ్ అంబాసిడర్‌గా కోహ్లీ



న్యూఢిల్లీ : ప్రముఖ కళ్లజోళ్ల తయారీ, విక్రయదారు ఎస్సిలర్ ఇండియాకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ బ్రాండ్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. తమ ఉత్పత్తులకు కోహ్లీని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకోవడం ద్వారా ఎస్సిలార్ విలువ మరింత పెరగనుందని ఆ సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది. ఆయనతో క్యాంపెయిన్ వినూత్న బ్రాండ్‌ల యొక్క బలమైన పోర్ట్ ఫోలియోను ప్రదర్శిస్తుందని ఎస్సిలార్ లగ్జొటికా సౌత్ ఆసియా కంట్రీ హెడ్ నరసింహన్ నారాయణన్ అభిప్రాయపడ్డారు.

పిపిఎల్ ఇండియా స్వతంత్ర డైరెక్టర్‌గా సంజయ్ టాండన్



ముంబయి : అంతర్జాతీయ సౌండ్ రికార్డింగ్ లైసెన్స్‌లు కలిగిన ఫోనోగ్రాపిక్ పర్ఫామెన్స్ లిమిటెడ్ (పిపిఎల్) ఇండియా స్వతంత్ర డైరెక్టర్‌గా సంజయ్ టాండన్ నియమితులయ్యారు. ప్రస్తుతం కాపీరైట్ అడ్మినిస్ట్రేషన్ తో పాటు ఇండియన్ సింగర్స్ రైట్స్ అసోసి యేషన్‌కు టాండన్ సిఇఒగా ఉన్నారని ఆ సంస్థ పేర్కొంది. భారత సంగీత ప్రపంచంలో కాపీరైట్ యొక్క కలెక్టివ్ మేనేజ్‌మెంట్ ఉద్యమాన్ని ప్రారంభించిన వ్యక్తి టాండన్‌ను తమ సంస్థలోకి హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని పిపిఎల్ ఇండియా ఛైర్మన్ మందార్ ఠాకూర్ పేర్కొన్నారు.

వెల్‌స్పన్ ఫ్లోరింగ్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డ్



న్యూఢిల్లీ : వెల్ స్పన్ గ్రూప్‌నకు చెందిన వినూత్నమైన ఫ్లోరింగ్ సొల్యూషన్‌లను అందించే వెల్‌స్పన్ ఫ్లోరింగ్‌కు ప్రతిష్టాత్మకమైన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఒడి) గోల్డెన్ పికాక్ అవార్డు లభించిందని ఆ సంస్థ తెలిపింది. బిల్డింగ్ మెటీరియల్స్ రంగంలో ఈ గుర్తింపు దక్కిందని ఆ సంస్థ హెడ్ ఉత్పల్ హల్దార్ తెలిపారు.

వరదలపై కాంగ్రెస్, బీజేపీ బురద రాజకీయాలు

తక్షణ సహాయం కింద రూ.500 కోట్లు విడుదల

- అధికారుల సేవలు మరువలేనివి.. విద్యుత్ అధికారులకు సెల్యూట్
- సహాయక చర్యల్లో కేంద్ర ప్రభుత్వానిది కక్షపూరిత వైఖరి
  శాసనసభలో లఘుచర్చలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి
- సరైన వివరణ ఇవ్వలేదంటూ కాంగ్రెస్ వాకౌట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వరద బాధితులకు తక్షణ సహాయంగా కింద రూ.500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి శాసనసభలో చెప్పారు. చరిత్రలో ఎన్నడూ చూడని రికార్డు స్థాయి వర్షాలు కురిశాయనీ, సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగాన్ని, ఎమ్మెల్యేలను అప్రమత్తం చేసి నష్టాన్ని నిలువరించారని అన్నారు. 'ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో జరిగిన నష్టం-ప్రభుత్వం చేపట్టిన చర్యలు' అనే అంశంపై శుక్రవారం అసెంబ్లీలో లఘుచర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సరైన జవాబు ఇవ్వలేదనే కారణంతో సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్టు కాంగ్రెస్ ఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆ పార్టీ సభ్యులంతా సభ నుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, శ్రీధర్ బాబు, అక్బరుద్దీన్ ఓవైసీ, సండ్ర వెంకటవీరయ్య, రఘునందన్‌రావు, సీతక్క, బాల్కసుమన్, రెడ్యానాయక్, రేఖానాయక్, ఈటల రాజేందర్, రమేశ్‌బాబు, తదితరులు లేవనెత్తిన అంశాలపై ప్రశాంత్‌రెడ్డి సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారు. వర్షాల సమయంలో అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. వరదల్లో ప్రాణాలు తెగించి కరెంటును పునరుద్ధరించిన విద్యుత్ సిబ్బందికి సెల్యూట్ చేశారు. కానీ, కాంగ్రెస్,బీజేపీ సభ్యులు వరదపై బురద రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలు అనేటోళ్లు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతామంటున్నోళ్లు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం విచారకరమన్నారు. జూలై 17 నాటికి రాష్ట్ర వార్షిక సగటు వర్షపాతం కంటే 20 శాతం లోటుండగా.. 28 జూలై నాటికి 66 శాతం అధిక వర్షపాతం నమోదైందని తెలిపారు. 10 జిల్లాల్లో ఏడాది పాటు కురిసే సగటు వర్షపాతంలో సగం కేవలం 8 రోజుల్లోనే నమోదైన తీరును వివరించారు. 20 సెంటీమీటర్ల వర్షం దాటితేనే క్లౌడ్ బ్లాస్ట్ అంటారనీ, అలాంటిది లక్ష్మీదేవిపేటలో 6 గంటల్లో 65 సెంటీమీటర్లు, వాజేడులో 52 సెంటీమీటర్లు, వేల్పూర్‌లో 46 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. ఇంతటి వర్షాలను ఎవ్వరూ ఊహించలేదనీ, అయినా, ప్రభుత్వ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి క్షేత్ర స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారన్నారు. మోరంచపల్లి వరదల్లోంచి 1500 మందిని రక్షించి పునరావాస కేంద్రాలకు తరలించారని తెలిపారు. వరదలకు ప్రభావితమైన 139 గ్రామాల్లో 7,870 ఇండ్ల నుంచి 27,063 మందిని 157 పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలించామని వివరించారు. ఆయా జిల్లాలకు ఏడుగురు స్పెషలాఫీసర్లను నియమించామన్నారు. వరదల అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులను పకడ్బందీగా చేశామన్నారు.

సహాయంలో కేంద్ర ప్రభుత్వ కక్ష్య పూరిత వైఖరి

బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ప్రజలను ఒకలా, ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల ప్రజలను మరోలా చూస్తున్నదని మంత్రి ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. '2016లో తెలంగాణలో కురిసిన వర్షాలకు రూ.3,851 కోట్ల నష్టం వాటిల్లినట్టు కేంద్ర బృందం అంచనా వేసింది. 2020లో సుమారు రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. ఈ రెండేండ్లలో కలిపి రూ.8,851 కోట్ల నష్టం జరిగింది. అయినా, కేంద్రం నయా పైసా ఇవ్వలేదు. 2018-22 మధ్యలో ఇతర రాష్ట్రాలకు విపత్తు సాయం కింద కేంద్ర ప్రభుత్వం 44,219 కోట్లు విడుదల చేసింది' అని విమర్శించారు. సీఎం స్వయంగా విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. '2020 అక్టోబర్‌లో హైదరాబాద్‌లో చరిత్రలోనే అత్యధిక వర్షపాతం నమోదైంది. దీంతో రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లిందని, తక్షణ సాయంగా రూ.1,350 కోట్లు ఇవ్వాలని ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ స్వయంగా లేఖ రాశారు. ఈసారి కూడా కేంద్రం నుంచి కనీస స్పందన రాలేదు. సీఎం కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి వరద సాయం చేయాలని కోరారు. వరద సాయం కోసం ప్రధానికి లేఖ రాశారు. అయినా స్పందించలేదు. ' అదే సమయంలో కర్నాటక అప్పటి సీఎం లేఖ రాస్తే వెంటనే స్పందించి రూ.669 కోట్లు విడుదల చేశారు. గుజరాత్‌లో వరదలు వస్తే ప్రధాని వెళ్లి రూ.500 కోట్లు మంజూరు చేశారు.. 2020లో వచ్చిన వరదలకుగానూ కేంద్రం 16 రాష్ట్రాలకు నిధులు మంజూరు చేసింది. అందులో తెలంగాణ పేరేలేదు. పొరుగు రాష్ట్రం ఏపీకి రూ.351.43 కోట్లు, గుజరాత్‌కు రూ.1,000 కోట్లు, కర్నాటకకు రూ.994.27 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ.600 కోట్లు, ఒడిశాకు రూ. 500 కోట్లు, బీహార్‌కు రూ.1,038 కోట్లు, మహారాష్ట్రకు రూ.355.39 కోట్లు, తమిళనాడుకు రూ.352.85 కోట్లు విడుదల చేసింది' అని వివరించారు. వరద బాధిత కుటుంబాలకు కేంద్రం నిబంధనల ప్రకారం రూ.1800 మాత్రమే ఇవ్వాలని ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సొంతంగా రూ.10 వేల చొప్పున ఇస్తున్నదని తెలిపారు. 2020లో హైదరాబాద్‌లో భారీ వరదలు వచ్చినప్పుడు కేంద్రం స్పందించకపోవడంతో సీఎం తక్షణం రూ.650 కోట్లు విడుదల చేసి నష్టపోయినవారికి 10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారని గుర్తుచేశారు. గతేడాది అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఎకరాకు 10వేల చొప్పున 4.50 లక్షల ఎకరాలకు గను 455 కోట్లు ప్రకటించారన్నారు. ఇప్పటికే రైతులకు 150 కోట్లు పరిహారం అందించామనీ, మిగతాదీ ప్రాసెస్‌లో ఉందని తెలిపారు.

విద్యా, వైద్యం బాగుపడితేనే సమాజం అభివృద్ధి

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



విద్యా వైద్యం సమాజానికి చాలా ముఖ్యమైందనీ, వాటిపై ప్రభుత్వం ఎంత ఎక్కువ దృష్టి పెడితే..సమాజం అంత మెరుగ్గా అభివృద్ధి అవుతుందని కాంగ్రెస్ శాసన సభాపక్ష నాయకుడు భట్టి విక్రమార్క తెలిపారు.అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో భాగంగా విద్య, ఆరోగ్య రంగాలపై శుక్రవారం జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యమకాలంలో ఈ అంశాలను బాగా నొక్కి చెప్పామని గుర్తు చేశారు. కానీ..రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. 2014 నుంచి విద్యకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గుతున్నదని చెప్పారు. దీని ఫలితంగానే ఆ రంగంలో రాష్ట్రం చివరి నుంచి ఆరో స్థానంలో ఉందని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలు మాత్రమే తెలంగాణా కంటే తక్కువ ర్యాంకులో ఉన్నాయన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం పేరుకే ఉందని విమర్శించారు. ఫీజు బకాయిల వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక పోతున్నారని చెప్పారు.వైద్య విద్య ఫీజులు భారీగా పెంచి పేదలకు భారంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యలో లోపాల వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో తగిన సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. 700 పాఠశాలలకు పైగా సొంత భవనాలు లేవని చెప్పారు. సొంత భవనాలు ఎందుకు కట్టటం లేదని ప్రశ్నించారు. 20వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్రం వచ్చినదగ్గర నుంచి ఒక్క సారి కూడా డీఎస్సీ వేయలేదని తెలిపారు.విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్రంలో ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఒక యూనివర్సిటీ అయినా పెట్టారా? అని ప్రశ్నించారు. ఐఐటీలు కూడా తేలేదన్నారు. వాటిల్లో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. ప్రయివేటు యూనివర్సిటీలకు మాత్రం పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు నష్టపోతున్నారని చెప్పారు. ప్రయివేటు యూనివర్సిటీలకు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వీపర్లతో శ్రమదోపిడి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలల దోపిడి అంతా ఇంతా కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు అందించేందుకు సరిపడా సిబ్బంది లేరని చెప్పారు. దీంతో ప్రయివేటు వైద్యం చేయించుకోలేక, చేయించుకున్నా..తగిన ఫీజులు కట్టలేక ఇల్లు గుల్ల చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియాలో కొత్త భవనం నిర్మించేందుకు ఖాళీ స్థలం ఉందని చెప్పారు. హైదరాబాద్ చుట్టూ ఐదు ఆస్పత్రులు కడతామని చెప్పిన ప్రభుత్వం ఒక్కటి కూడా కట్టలేదని ఎద్దేవా చేశారు.

భట్టి లేవనెత్తిన అంశాలపై మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందిస్తూ.. విద్యపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని చెప్పారు. గురుకులాల ఏర్పాటుతో పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. గురుకులాలు సీఎంకు మానస పుత్రికలని చెప్పారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా వారి ఆరోగ్యంపైనా ప్రత్యేక దష్టి పెట్టినట్టు వెల్లడించారు. ఇందులో భాగంగానే ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్నప్పటికీ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం, రాగి జావ అందిస్తున్నట్లు తెలిపారు. 'మనకు పైసలు ముఖ్యం కాదు.. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్ ముఖ్యం' అంటూ సీఎం కేసీఆర్ చెప్పిన మాటల్ని మంత్రి గుర్తు చేశారు.

బడ్జెట్‌లో విద్యకు నిధుల కేటాయింపు తగ్గుతుందనేది వాస్తవం కాదన్నారు. విద్యా శాఖతో పాటు మిగతా సంక్షేమ శాఖలు కూడా విద్యకు నిధులు కేటాయిస్తున్నాయని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకానికి తగినన్ని నిధులు కేటాయించటమే కాక, 9, 10 తరగతులకు కూడా భోజనం పెడుతున్నామని చెప్పారు. ఆ పథకంలో వంట కార్మికులకు కూడా రూ. 3వేల గౌరవ వేతనాన్ని ఇస్తున్నామని చెప్పారు. కేజీబీవీల ద్వారా నాణ్యమైన విద్యను అందించటమే గాక 200కు పైగా పాఠశాలలను అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. సంక్షేమ హాస్టళ్ల డైట్ చార్జీలు పెంచామనీ, తద్వారా నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఉన్నత విద్యలోనూ అధ్యాపకుల సమస్య లేకుండా చూస్తున్నామని చెప్పారు.

వర్షాలతో చస్తుంటే మహారాష్ట్రలో రాజకీయాలు అవసరమా?

- బీజేపీలో గ్రూపులున్నాయని అసత్య ప్రచారం : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వర్షాలతో ప్రజలు చస్తుంటే మహారాష్ట్రలో సీఎం కేసీఆర్ రాజకీయాలు చేయడం అవసరమా? అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. బీజేపీలో గ్రూపులున్నాయని కొందరు పనిగట్టుకుని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. తామంతా కలిసికట్టుగా కిషన్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టాక ఆయన తొలిసారి శుక్రవారం రాత్రి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కార్యకర్తల అభిమానాన్ని చూస్తుంటే ఆనందభాష్పాలొస్తున్నాయన్నారు. తనతో కలిసి వందల కిలోమీటర్లు నడిచిన సంగ్రామ సేనకు రుణపడి ఉంటానని చెప్పారు. తనకు జాతీయ స్థాయిలో పనిచేసే అవకాశమిచ్చిన ప్రధాని మోడీ, అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఎన్నికల యుద్ధ రంగంలో ఉన్నామన్నారు. పార్టీ గ్రాఫ్ తగ్గిందనేది తప్పుడు ప్రచారమన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను పచ్చని పాములా ఒక కుటుంబం దూరి లూటీ చేస్తున్నదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసే మళ్లీ హామీల అమలు పేరుతో కేసీఆర్ ఎన్నికల స్టంట్ చేస్తున్నడన్నారు. రుణమాఫీ, వీఆర్‌ఏ, జేపీసీల క్రమబద్ధీకరణ, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం వంటి హామీలన్నీ ఎన్నికల డ్రామాలే అని విమర్శించారు. సర్కార్ దగ్గర పైసల్లేక ఎన్నికల తాయిలాల కోసం భూములను అమ్ముకునే దుస్థితి వచ్చిందన్నారు. గడువు ముగియకముందే మద్యం టెండర్ల ద్వారా వేల కోట్లు రూపాయలు సంపాదించుకోవడం ఎన్నికల స్టంట్ కోసమేనని ఆరోపించారు. కేసీఆర్ మోసాలను, ద్రోహాన్ని ప్రజల్లో ఎండగడతామన్నారు. మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి, గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీలు చాడ సురేష్ రెడ్డి రవీంద్ర నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రాణి రుద్రమాదేవి, జె.సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ తిప్పిపంపిన బిల్లులకు అసెంబ్లీ మళ్లీ ఆమోదం

ఆమోదించాలని తమిళసైకి విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం గతంలో అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ అనుమతి కోసం పంపిన బిల్లుల్ని ఆమె తిప్పిపంపిన విషయం తెలిసిందే. అవే బిల్లుల్ని శనివారం జరిగిన శాసనసభ సమావేశాల్లో మరోసారి ఆమోదించారు. మున్సిపల్ సవరణ బిల్లు, పంచయతీరాజ్ సవరణ బిల్లు, ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు, వైద్యవిధాన పరిషత్‌లో ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయసు పొడిగింపు బిల్లుల్ని మరోసారి ఆమోదించారు. వీటిపై శాసనసభ చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించిందనీ, వాటిని ఆమోదించాలని కోరుతూ మళ్లీ గవర్నర్‌కు పంపారు.

నైజర్ మరో యుద్ధ క్షేత్రం కానుందా?

నెల్లూరు నరసింహారావు

ప్రపంచ గమనం



పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజర్ లో సైనిక తిరుగుబాటు జరిగి అక్కడి ప్రభుత్వం కూలి పోయింది. పశ్చిమ ఆఫ్రికాలో నైజర్ పరిస్థితినే మిగిలిన దేశాలు కూడా ఎదుర్కొంటున్నాయి. పశ్చిమ ఆఫ్రికాలో ఫ్రెంచ్ వలసవాదం ఇప్పటికీ కొనసాగుతోంది. అక్కడి దేశాల ఆర్థిక, సైనిక సంపత్తిని, రాజకీ యాలను ఫ్రాన్స్ నేటికీ శాసిస్తోంది. సరిగ్గా ఇదే కారణం చేత నైజర్ లో జరిగిన సైనిక తిరుగుబాటును ఆ దేశ ప్రజలు ఆమోదించటమే కాకుండా హర్షిస్తున్నారు.

నేడు మనం నివసిస్తున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో ఆఫ్రికా దేశాలకు రాజకీయ వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. ఈ దేశాలకు పశ్చిమ దేశాల ప్రాబల్యం నుంచి బయటపడ టానికి అవకాశం లభిస్తోంది. నైజర్ భూపరివేష్టిత (లాండ్ లాక్డ్) దేశం. యుద్ధం, దారిద్ర్యంతో సతమతమౌతున్న దేశం. అయితే నైజర్‌లో ఖనిజ సంపద అత్యంత సమృద్ధిగా ఉండటం వల్లే అది మరో యుద్ధ క్షేత్రంగా మారే అవకాశం కనపడుతోంది.

ఏకధ్రువ ప్రపంచానికి అధినేతగా అమెరికా తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న రోజుల్లో సహాయసహకారాల కోసం ఆఫ్రికా దేశాలు పశ్చిమ దేశాలను ఆశ్రయించాయి. 'టెర్రరి జంపై యుద్ధం' జరుగుతున్న కాలంలో ఇస్లామిక్ తిరుగుబాటు దారులు ప్రజల భద్రతకు ముప్పుగా ఏర్పడినప్పుడు పశ్చిమ ఆఫ్రికా దేశాలలో ఫ్రెంచ్, అమెరికా సైన్యాలు తిష్టవేశాయి. పశ్చిమ దేశాలు అలా చేసిన సహాయసహకారాలకు మూల్యంగా నయా ఉదారవాద విధానాలను ఆమోదించటం ఆఫ్రికా దేశాలకు అనివార్యమైంది.

ఆ తరువాత ప్రపంచం చాలా మారిపోయింది. నేటి ప్రపంచంలో ప్రాబల్యం కోసం అమెరికా నాయకత్వంలోని పశ్చిమ దేశాలు ఒకవైపు, చైనా, రష్యాలు మరోవైపు పోటీపడుతున్న నేపథ్యంలో ఆఫ్రికా దేశాలకు ఒక ప్రత్యామ్నాయం అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రత్యామ్నాయంలో ఆఫ్రికా దేశాలకు మరింత రాజకీయ స్వయం ప్రతిపత్తి, పశ్చిమ దేశాల షరతుల నుంచి మరింత వెసులుబాటు అందుబాటులోకి వచ్చాయి. ఉదాహరణకు భద్రతకు పశ్చిమ దేశాల సైన్యాలకు బదులుగా వాగ్నర్ గ్రూపును, అభివృద్ధికి అంతర్జాతీయ ద్రవ్య నిధికి బదులుగా చైనా బెల్ట్ అండ్ రోడ్ కార్యక్రమాన్ని వినియోగించుకోవటం మొదలైంది.

ఈ పరిస్థితుల్లో నైజర్ వంటి అస్థిర దేశాలలో సైన్యం బలంగా వున్నప్పుడు పశ్చిమ దేశాల నుంచి ముప్పు ఏర్పడకుండా(అమెరికా సైనికంగా ప్రత్యక్షంగా జోక్యం చేసుకునే పరిస్థితిలో లేనందున) అధికారాన్ని కైవసం చేసుకునే అవకాశం ఏర్పడింది. దీంతో పశ్చిమ ఆఫ్రికా దేశాల ప్రభుత్వాలలో, సైన్యాలలో ఫ్రెంచ్ వ్యతిరేక ధోరణి బాగా పెరిగింది. ఒకే ఒక సంవత్సరంలో మాలి, బర్కినా ఫాసో దేశాల నుంచి ఫ్రెంచ్ సైన్యాన్ని బహిష్కరించటం జరిగింది. ప్రస్తుతం నైజర్‌లో కూడా జరుగుతున్నది అదే. అయితే నైజర్‌లో ఫ్రాన్స్ మద్దతుతో అంతర్యుద్ధం జరిగే ప్రమాదం పొంచివుంది.

ఒకవేళ నైజర్‌లో జరిగిన సైనిక తిరుగుబాటు విజయవంతమైతే నూతన సైనిక ప్రభుత్వం తన భద్రత కోసం రష్యాతో సంబంధాలు ఏర్పరచుకునే అవకాశం ఉంది. నైజర్‌కు చైనా నుంచి షరతులు లేని ఆర్థిక సహాయం అందే అవకాశం ఉంటుంది. నైజర్ ఒక పేద, లాండ్ లాక్డ్ దేశమైనప్పటికీ నైజర్ కు వ్యూహాత్మక ప్రాధాన్యత ఉంది. నైజర్ లో ఖనిజ సంపద ముఖ్యంగా యురేనియంతోపాటు బొగ్గు, బంగారం, ఇనుము, తగరం, ఫోస్ఫేట్స్, పెట్రోలియం,మోలిబ్డెనం, జిప్సంవంటివి దండిగా ఉన్నాయి.

నైజర్‌లో లభ్యమయ్యే యురేనియం ఫ్రాన్స్‌కు అత్యంత కీలకం. ఫ్రాన్స్‌కు అవసరమైన యురేనియంలో 15శాతం, యూరోపియన్ యూనియన్‌కి అవసరమైన యురేనియంలో 20శాతం నైజర్ నుంచి ఎగుమతి అవుతోంది. ఫ్రాన్స్ అణు రియాక్టర్లు నడవాలంటే నైజర్ యురేనియం అవసరం ఉంటుంది. ఫ్రెంచ్ ఎనర్జీ స్వతంత్రత ఆశ్చర్యకరంగా నైజర్ పై ఆధారపడివుంది. నైజర్‌లో నూతనంగా ఏర్పడిన సైనిక ప్రభుత్వం ఫ్రాన్స్‌కు చేస్తున్న యురేనియం, బంగారం ఎగుమతులను నిలిపివేసే అవకాశం ఉన్నందున ఫ్రాన్స్ సైనికంగా జోక్యం చేసుకునే అవకాశం ఉంది. రష్యా నుంచి చౌకగా అందుతున్న గ్యాస్‌ను ఉక్రెయిన్ మెప్పుకోసం కాలదన్నిన ఫ్రాన్స్‌కు నైజర్ నుంచి ఎదురౌతున్న పరిస్థితి సంకటంగా మారింది.

నైజర్‌లో ఫ్రెంచ్ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఫ్రాన్స్ తక్షణం తగినవిధంగా స్పందిస్తుందని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మక్రాన్ ప్రకటించాడు. అయితే ఎటువంటి బహిర్గత జోక్యాన్నైనా సాయుధంగా ఎదుర్కుంటామని నైజర్ సైనిక పాలకులు స్పష్టం చేశారు. ఫ్రాన్స్ సైనికంగా జోక్యం చేసుకుని మాజీ అధ్యక్షుడిని తిరిగి అధికార పీఠంపైన కూర్చోపెట్టాలని చూస్తోందని నూతన సైనిక ప్రభుత్వం ఆరోపిస్తోంది.

దీనితో నైజర్ మరో యుద్ధ క్షేత్రం అవుతుందని భావిస్తున్నారు. ఆఫ్రికాలో సైనిక తిరుగుబాట్లు సాధారణమే అయినప్పటికీ నూతనంగా ఏర్పడిన భౌగోళిక రాజకీయ వాతావరణంలో ఇది సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి దారితీస్తుందని నిష్ణాతులు విశ్లేషిస్తున్నారు. తనదైన స్వాతంత్ర్యాన్ని, సంపద సృష్టిని ఆకాంక్షించే ఆఫ్రికాపట్ల తరతరాలుగా పశ్చిమ దేశాలు ప్రదర్శిస్తున్న ఆధిపత్య ధోరణి పర్యవసానంగానే ఆఫ్రికా తిరగబడుతోంది. అటువంటి తిరుగుబాటుకు నేడు నైజర్ వేదికైంది.

బాబు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత



పుంగనూరు -టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తలపెట్టిన 'ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధ భేరీ' యాత్రలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసిపి, టిడిపి శ్రేణులు పరస్పరం దాడులకు దిగాయి. రాళ్లదాడులు, వాహనాలను తగలబెట్టడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్లు గ్రామం వద్ద తొలుత ఘర్షణ ప్రారంభమైంది. ఆ గ్రామంలో చంద్రబాబును అడ్డుకోవడానికి వైసిపి కార్యకర్తలు ప్రయత్నిండంతో పాటు కాన్వాయ్‌పై రాళ్ల దాడి చేయడంతో ప్రారంభమైన ఉద్రిక్తత చిత్తూరు జిల్లాకూ వ్యాపించింది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పుంగనూరు వద్ద పోలీసులు లాఠీఛార్జీ చేయడంతో పాటు, భాష్పవాయువు ప్రయోగించారు. ఈ దాడుల్లో ఒక ఎస్‌ఐతో పాటు రెండు పార్టీలకు చెందిన పలువురికి తీవ్ర గాయాలైనాయి. ఈ పరిస్థితికి కారణం మీరంటే మీరని రెండు పార్టీల నాయకులు ఆరోపణలకు దిగారు. శనివారం నాడు చిత్తురు జిల్లా బంద్‌కు వైసిపి పిలుపునిచ్చింది. శుక్రవారం ఉదయం నుండే పుంగనూరులో వైసిపి శ్రేణులు బాబు పర్యటనకు వ్యతిరేకంగా నిరసనలు ప్రారంభించాయి. ఉదయం 11 గంటలకు నల్ల జెండాలతో ప్రదర్శనలు చేయడంతో పాటు, చంద్రబాబు గో బ్యాక్ అంటూ ప్లకార్డులను వైసిపి కార్యకర్తలు ప్రదర్శించారు. మరోవైపు చంద్రబాబుకు పుంగనూరు పట్టణంలోకి అనుమతి లేదని, బైపాస్ రోడ్డుపైన ఆయన చిత్తూరుకు వెళ్లాలని చెబుతూ పోలీసులు బ్యారికేడ్లు అడ్డం పెట్టారు. అప్పటికే అన్నమయ్య జిల్లాలో వైసిపి కార్యకర్తలు చేసిన దాడి విషయం తెలియడంతో టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కృష్ణదేవరాయ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. చంద్రబాబు పర్యటనకు అనుమతి ఇవ్వాలంటూ ఆందోళనకు దిగారు. పుంగనూరులోకి అనుమతి ఇచ్చేది లేదని పోలీసులు తేల్చి చెప్పారు. దీంతో, పోలీసులకు, టిడిపి శ్రేణులకు మధ్య వాగ్వివాదం జరిగింది. టిడిపి శ్రేణులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఈ సమయంలో పోలీసులపై రాళ్లదాడి జరిగింది. కొందరు పోలీస్ వాహనాలకు నిప్పు పెట్టారు.

శాసనసభ సమావేశాలు పొడిగించండి

- ఆర్టీసీ బిల్లు ఆమోదించండి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లును ఆమోదించేవరకు శాసనసభ సమావేశాల్ని పొడిగించాలనీ, లేకుంటే ప్రత్యేక సమావేశాలు అయినా ఏర్పాటు చేయాలని టీఎస్‌ఆర్టీసీ మెజారిటీ కార్మిక సంఘాల జేఏసీ, ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేశాయి. ఈ మేరకు జేఏసీ చైర్మెన్ ఈ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ కే హన్మంతు ముదిరాజ్, ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డి శనివారం వేర్వేరు పత్రికా ప్రకటనలు విడుదల చేశారు. గవర్నర్‌కు ఆలస్యంగా బిల్లును పంపినందున ఆమోదం తెలుపలేదని తెలుస్తున్నదనీ, దీనిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక బృందాన్ని గవర్నర్ వద్దకు పంపాలని కోరారు. ఈలోపు ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులకు సెప్టెంబర్ నెల జీతాలు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఫిక్స్ చేసి చెల్లించాలని కోరారు.